సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

బుధవారం | 1 అక్టోబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 340

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం అశ్వయుజ మాసం మహానవమి మ.2.23 వరకు, ఉత్తరాషాఢ పూర్తి, వర్జ్యం మ.1.19 నుంచి 3.00 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.31 నుంచి 12.20 వరకు

## పూలవనమైన ట్యాంక్‌బండ్

### అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



3 లో

గడచిన పదిరోజులుగా తెలంగాణ వ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబురాలు చివరి అంకానికి చేరుకున్నాయి. ఈ బతుకమ్మ వేడుకల్లో చివరి రోజైన నేడు సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రభుత్వం ట్యాంక్‌బండ్ మీద ఘనంగా నిర్వహిస్తోంది. సద్దుల బతుకమ్మ, పెద్ద బతుకమ్మగా పిలిచే ఈ బతుకమ్మలను పెద్ద పళ్ళెంలో గుమ్మడి ఆకులు, రంగులు అద్దిన గునుగు పూలు, తంగేడు, ఇతర రంగురంగుల పూలతో పేర్చిన మహిళలు వాటిని తలలపై పెట్టుకుని ట్యాంక్‌బండ్‌కు పయనమయ్యారు. బతుకమ్మ వేడుకల కోసం భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. అందులో భాగంగా ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించి ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు.

## గాజాపై ట్రంప్ 21 సూత్రాల ప్రణాళిక

- స్వాగతించిన ప్రధాని మోదీ
- ప్రజలకు మేలు కలిగేలా గాజాను పునరభివృద్ధి కి ప్రతిపాదనలు
- ఇప్పటికే ఈ ప్రతిపాదనను అంగీకరించిన ఇజ్రాయెల్
- హమాస్ అంగీకరిస్తే వెంటనే యుద్ధం ముగుస్తుందన్న ట్రంప్
- నేటికి ఎలాంటి స్పందన వ్యక్తం చేయని హమాస్

గాజా వివాదం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రణాళికను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రజలకే కాకుండా మొత్తం పశ్చిమాసియా ప్రాంతానికే దీర్ఘకాలిక శాంతి, భద్రత, అభివృద్ధిని సాధించడానికి ఉపయోగిపడుతుందని తెలిపారు.



6 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- ఆర్బీఐ పాలసీ భేటీకి ముందు ఇన్వెస్టర్ల అప్రమత్తత
- ఉదయం లాభాలతో మొదలైనా నిలదొక్కు కోలేకపోయిన సూచీలు
- ఐటీసీ, టెక్ మహీంద్రా వంటి హెవీవెయిట్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి

## హెచ్-1బీ వీసాల్లో మార్పులు



6 లో

- 2026 ఫిబ్రవరికి ముందే ఉంటుందన్న అమెరికా మంత్రి
- పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యలు

హెచ్-1బీ వీసాల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

## త్రివిధ దళాల అద్భుత కలయికే ఆపరేషన్ సిందూర్

- మూడింటి మధ్య సమన్వయం ఎంతో కీలకం
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

త్రివిధ దళాలను ఉద్దేశించి మంగళవారం ఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీల మధ్య సమన్వయం ఎంతో కీలకమన్నారు. మారుతున్న యుద్ధరీతులకు అనుగుణంగా అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని సూచించారు.



6 లో

## జీవ ఆయుధాలను ఎదుర్కోవాలి

- ఇందు కు సైన్యం సన్నద్ధంగా ఉండాలి
- మిలిటరీ నర్సింగ్ సర్వీస్'శత వార్షికోత్సవంలో సీడీఎస్ అనిల్ చౌహాన్
- భవిష్యత్తులో జీవ ఆయుధాలతో పెను ముప్పు ఉందని స్పష్టీకరణ

మానవులు సృష్టించిన జీవ ఆయుధాల వల్ల భవిష్యత్తులో సహజంగా లేదా ప్రమాదవశాత్తు ముప్పు పెరగొచ్చని భారతదేశ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్ ) జనరల్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. అణ్వాయుధాల నుంచి వెలువడే రేడియో కాలుష్యంతోనూ గండం పొంచి ఉండొచ్చన్నారు.



6 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## అన్ని ఆసుపత్రులలో అందుబాటులో మందులున్నాయ్

- వ్యాధులు పూర్తి నియంత్రణలోనే ఉన్నాయన్న అధికారులు
- సీజనల్ వ్యాధుల నివారణపై వైద్య శాఖ మంత్రి దామోదర సమీక్ష

సీజనల్ వ్యాధుల నివారణ పై వైద్య శాఖ మంత్రి దామోదర సమీక్ష నిర్వహించారు. మంగళవారం ఈ మేరకు హైదరాబాద్ లోని రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయం లో జరిగిన సమావేశంలో పాల్గొన్న మంత్రి ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల నివారణ పై పవర్ పాయింట్ ప్రదర్శన ను మంత్రి పరిశీలించారు.



2 లో

## భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం

- క్రమంగా పెరుగుతోన్న గోదావరి నీటిమట్టం
- 50 అడుగుల వద్ద ప్రవహిస్తోన్న నీరు
- రెండో ప్రమాద హెచ్చరిక జారీ



7 లో

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

- తెలుగు రాష్ట్రాలకు మూడు రోజుల పాటు వర్ష సూచన
- తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- ప్రాజెక్ట్‌ల్లోకి భారీగా వస్తొన్న వరద
- ధవళేశ్వరం దగ్గర కాస్త తగ్గిన గోదావరి ఉధృతి
- కృష్ణా నదికి కొనసాగుతున్న వరద ప్రవాహం
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ శాఖ

తెలుగు రాష్ట్రాలను ఇప్పట్లో వర్షాలు వదిలేలా లేవు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాంతో వాగులు వంకలు ఉప్పొంగుతున్నాయి.



2 లో

## అంతా ఇంతే!




ఓటుతో పాటు సలహాలిస్తే బాగుంటుందేమో

## ఢిల్లీలో భారీ వర్షం

### ట్రాఫిక్ ఇబ్బందులు..విమాన సర్వీసులపై ప్రభావం



6 లో

దేశ రాజధాని ఢిల్లీలో ఉదయం నోయిడా, ఘజియాబాద్ వంటి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వర్షం కురిసింది. దీంతో నగరంలోని అనేక ప్రాంతాల్లో రోడ్లపై భారీగా నీరు నిలిచి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ, విమానయాన సంస్థలు కీలక ప్రకటనలు జారీ చేశాయి. దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో మంగళవారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఈ వర్షం ఉక్కపోత నుంచి కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, పండుగ సీజన్‌లో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు, విమాన సేవల్లో అంతరాయం వంటి సమస్యలను తెచ్చిపెట్టింది.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం ఖాయం

- హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా
- కేసీఆర్ చేసిన బాకీలను మా ప్రభుత్వం కడుతోంది
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక లో తామే గెలుస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలో మంచి మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తారని జోస్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 85 శాతం తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ అప్పుల పాల్జేశారని ఆరోపించారు. కేసీఆర్ చేసిన బాకీలను తమ ప్రభుత్వం కడుతోందని చెప్పుకొచ్చారు.



2 లో

## అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- సంక్షేమం, అభివృద్ధిలో దూసుకెళ్తున్న ప్రభుత్వం
- అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా రేవంత్ సర్కార్ అడుగులు
- మైనార్టీలకు అభివృద్ధి ఫలాలు అందిస్తాం
- మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పం
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకెళు న్నదని, అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా సీఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కింద హబీబ్ ఫాతిమా నగర్ కమ్యూనిటీ హాల్‌లో "ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి" పథకం కింద మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివేక్ వెంకట్ స్వామి.



2 లో



"మనం అర్హులమని భావించే ప్రేమను మనం అంగీకరిస్తాము."
- స్టీఫెన్ చోబోస్కీ



"పుస్తకాలు లేని గది ఆత్మ లేని శరీరం లాంటిది."
- మార్కస్ తుల్లియస్ సిసిరో



"ఆనందం అనేది సిద్ధంగా తయారు చేయబడినది కాదు. అది మన స్వంత చర్యల నుండి వస్తుంది."
- దలైలామా






# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం ఖాయం

- హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా
- కేసీఆర్ చేసిన బాకీలను మా ప్రభుత్వం కడుతోంది
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక లో తామే గెలుస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలో మంచి మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తారని జోస్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 85 శాతం తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ అప్పుల పాల్జేశారని ఆరోపించారు. కేసీఆర్ చేసిన బాకీలను తమ ప్రభుత్వం కడుతోందని చెప్పుకొచ్చారు. మిగులు తెలంగాణ రాష్ట్రాన్ని బాకీ రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతోందని ఎద్దేవా చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు మహేష్ కుమార్ గౌడ్. బాకీ కార్డు అని బీఆర్ఎస్ నాయకులు అంటుంటే జనాలు నవ్వుతున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం బాకీ పడినట్లా..? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా..? అని నిలదీశారు. తెలంగాణ ప్రజల ఆత్మహత్యలకు కారణం కేసీఆర్ ప్రభుత్వమేనని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు డ్రామాలు చేస్తే ప్రజలు తిరుగబడతారని హెచ్చరించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు కలిసి పదేళ్లు కాపురం చేశారని ఆక్షేపించారు. ఇప్పటికీ బీఆర్ఎస్, బీజేపీ కలిసే ఉన్నాయని విమర్శించారు. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు.. ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో వారే చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. జీవితాంతం బీసీల పేర్లతో ఓట్లు అడిగిన వారు ఇప్పుడు ఎందుకు నోరు తెరవడం లేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు ఎక్కడ ఆగిందో ఈటల రాజేందర్ చెప్పాలని నిలదీశారు. ఈటల రాజేందర్ తాను ముదిరాజ్ బిడ్డనని అంటారని.. ఇప్పుడు బీసీల కోసం ఎందుకు మాట్లాడటం లేదని ఫైర్ అయ్యారు. బీసీల నోటి దగ్గర ముద్ద లాక్కుంటున్నా ఈటల, బండి సంజయ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కలిసి కోర్టులో పిల్స్ వేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆయుధ పూజ, వాహన పూజలు నిర్వహించిన గవర్నర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాజ్ భవన్ లో మంగళవారం ఆయుధ పూజ, వాహన పూజలు నిర్వహించారు. దసరా పండుగ సాంప్రదాయ వేడుకల్లో భాగంగా, గవర్నర్ భద్రతా సిబ్బంది ఆయుధాలకు ఆయుధ పూజ రాజ్ భవన్ అన్ని వాహనాలకు వాహన పూజ నిర్వహించారు. సీనియర్ అధికారులు సిబ్బంది సభ్యులు రాజ్ భవన్ ప్రాంగణంలోని ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆయుధ పూజ , వాహన పూజలలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తో కలిసి పాల్గొన్నారు. గవర్నర్ స్వయంగా అధికారులు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి జరగాలంటే.. అధికార ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- సంక్షేమం, అభివృద్ధిలో దూసుకెళ్తున్న ప్రభుత్వం
- అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా రేవంత్ సర్కార్ అడుగులు
- మైనార్టీలకు అభివృద్ధి ఫలాలు అందిస్తాం
- మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పం
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకెళ్తున్నదని, అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా సీఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కింద హబీబ్ ఫాతిమా నగర్ కమ్యూనిటీ హాల్‌లో "ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి" పథకం కింద మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివేక్ వెంకట్ స్వామి. మొదటి దశలో మైనారిటీ మహిళా శక్తి పథకం కింద అర్హులైన మైనారిటీ మహిళా లబ్ధిదారులకు కార్పొరేషన్ (10,490) కుట్టు యంత్రాలను పంపిణీ చేసింది. రెండవ దశలో రాష్ట్రవ్యాప్తంగా 33,750 కుట్టు యంత్రాల పంపిణీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. హైదరాబాద్ జిల్లాలోని మైనారిటీ మహిళా దరఖాస్తుదారులకు "ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి" పథకం కింద 3,500 కుట్టు యంత్రాల పంపిణీకి కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం ద్వారా కుట్టు మిషన్ లు అందిస్తున్నాం. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందేలా అనేక కార్యక్రమాలు చేస్తున్నాం.. వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. కుట్టు మిషన్ లు జూబ్లీహిల్స్ నియోజకవర్గంకి పరిమితం కాదు. 119 నియోజకవర్గాల్లో మైనార్టీలకు శిక్షణ అందించి కుట్టు మిషన్ లు అందించడం జరుగుతుంది. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై నిర్లక్ష్యం వహించారు.. అభివృధి పట్టించుకోలేదు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధికి పట్టం కట్టి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే అధికార కాంగ్రెస్ పార్టీ నీ ఆశీర్వాదం అందించండి. తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ప్రజా పాలన ప్రభుత్వం లో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం..కొత్తగా పేర్లు నమోదు చేశాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం..500 కి గ్యాస్ అందిస్తున్నాం. ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. ఆర్టీసీ లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ప్రతి



ఒక్క మహిళా మహిళ సంఘం లో సభ్యురాలు కావాలి.. మహిళా సంఘం లో సభ్యులు అయినప్పుడు సున్న వడ్డీ ద్వారా రుణాలు అందించవచ్చు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సోలార్ ప్లాంట్ లు , బస్సులు యజమానులు పెట్రోల్ బంకులు ఎలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం. ప్రభుత్వం సంక్షేమం అభివృధి నీ ముందుకు తీసుకుపోతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బెగ్ ఖాద్రి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్ ,ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం,క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ , వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మేతుల్ల హుస్సేనీ, రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ ఎండి క్రాంతి వెస్లీ, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, అజారుద్దీన్, నవీన్ యాదవ్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు వెంకట స్వామి , ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మకు గిన్నీస్‌రికార్డుతో సీఎం రేవంత్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్ట్మెంట్ ఎండీ క్రాంతిలు మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. అతిపెద్ద బతుకమ్మగా, అతిపెద్ద జానపద నృత్యంగా గిన్నిస్ రికార్డు సృష్టించిన తెలంగాణ బతుకమ్మ గురించి సీఎం రేవంత్ రెడ్డికి వారు వివరించారు. అది కూడా సరూర్‌నగర్ మైదానంలో పర్యాటక శాఖ నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించి చరిత్ర సృష్టించాయన్నారు. 63 అడుగుల ఎత్తైన భారీ బతుకమ్మ ఒకటి కాగా, రెండవది ఒకేసారి 1354 మంది మహిళలు లయబద్ధంగా పాల్గొన్న అతిపెద్ద జానపద నృత్యం మరోటని, ఈ విజయాన్ని ప్రతి ఒక్కరూ ప్రశంసించారని వారు సీఎం రేవంత్ రెడ్డికి గుర్తు చేశారు. ఆడబిడ్డల ఐక్యతకు, తెలంగాణ సంస్కృతికి ప్రపంచ గుర్తింపు లభించిన ఈ ఘట్టం... మహిళా శక్తిని, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా తయారుచేసిన 63 అడుగుల ఎత్తైన బతుకమ్మ ప్రపంచంలోనే అత్యంత భారీ బతుకమ్మగా రికార్డు సృష్టించడం గతంలో ఎప్పుడూ లేదన్నారు. ఈ అద్భుత కళాఖండాన్ని రూపొందించడానికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సుమారు రెండు నెలల పాటు కృషి జరిగిందని, పూలతో, ప్రత్యేక అలంకరణలతో కూడిన ఈ భారీ బతుకమ్మ వేదికకే ప్రధాన ఆకర్షణగా నిలిచిందని వారు సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు.

# అన్ని ఆసుపత్రులలో అందుబాటులో మందులున్నాయ్

- సీజనల్ వ్యాధుల నివారణపై వైద్యశాఖ మంత్రి దామోదర సమీక్ష
- వ్యాధులు పూర్తి నియంత్రణలోనే ఉన్నాయన్న అధికారులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీజనల్ వ్యాధుల నివారణ పై వైద్య శాఖ మంత్రి దామోదర సమీక్ష నిర్వహించారు. మంగళవారం ఈ మేరకు హైదరాబాద్ లోని రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయం లో జరిగిన సమావేశంలో పాల్గొన్న మంత్రి ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల నివారణ పై పవర్ పాయింట్ ప్రదర్శన ను మంత్రి పరిశీలించారు . సీజనల్ వ్యాధులు పూర్తి నియంత్రణ లోనే ఉన్నాయన్న అధికారులు మంత్రికి తెలియజేశారు. గత సంవత్సరం తో పోలిస్తే సీజనల్ వ్యాధుల కేసులు తగ్గుముఖం పట్టాయని డైరెక్టర్ అఫ్ హెల్త్ డా. రవీందర్ కుమార్ ఈ సందర్భంగా మంత్రి దామోదర కు తెలియజేశారు. రాష్ట్రం లో ప్రజారోగ్య శాఖ సీజనల్ వ్యాధుల నిర్మూలనలో ముందస్తు నివారణ చర్యలు చేపట్టడం వల్ల కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టాయని ఆయన మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సీజనల్ వ్యాధుల కట్టడి పై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటించి ప్రజల్లో అవగాహనను కల్పించామని తెలిపారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల కేసులు లేని రాష్ట్రంగా తెలంగాణ ను తీర్చిదిద్దాలని సమీక్షలో ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రం లో అన్ని ఆసుపత్రులలో సీజనల్ రోగాలకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని సమీక్ష లో మంత్రి దామోదర్ రాజనర్సింహ కి ఆరోగ్య అధికారులు వివరించారు. ఈ సమీక్షలో రాష్ట్ర వైద్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డా. క్రిస్టినా జడ్ చోంగ్తూ , ఆరోగ్య శ్రీ ట్రస్ట్ సీఈఓ ఉదయ్ కుమార్ , డీఎంఈ డా . నరేంద్ర కుమార్ , డైరెక్టర్ అఫ్ హెల్త్ డా . రవీందర్ కుమార్, టీవీవీపి కమిషనర్ డా. అజయ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ విమలా థామస్‌లు పాల్గొన్నారు.

# అప్పుడు ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనే గ్రూప్-1 నియామకాలు

- పదేళ్లలో నిరుద్యోగుల కలలు కలలుగానే మిగిలాయి
- నేడు ప్రజా పాలనలో నిజమవుతున్నాయి
- స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖకు వన్నెతేవాలి
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు కన్న కలలు గడచిన పది సంవత్సరాలలో కలలుగానే మిగిలాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం వారి కలలను నిజం చేస్తోందని అన్నారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ -1 నియామకాల్లో ఎంపికై స్టాంప్స్ %ఎ% రిజిస్ట్రేషన్ శాఖలో జిల్లా రిజిస్ట్రార్‌లుగా నియమితులైన పలువురు అభ్యర్థులు మంగళవారం సచివాలయంలో మంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి గారు వారిని అభినందించారు. ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని, ఈ కీలక సమయంలో కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న అభ్యర్థులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో 2011 లో గ్రూప్ -1 కు నోటిఫికేషన్ జారీ చేయగా, 2018 లో భర్తీ ప్రక్రియ పూర్తయిందని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ -1 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు జారీ చేస్తే మీరెంది భర్తీ చేసేది, తెలంగాణ సాధించుకున్నతర్వాత స్వరాష్ట్రంలో మా ఉద్యోగాలను మేమే భర్తీ చేసుకుంటామని నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తని ఆ పార్టీ నాయకులు ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమన్నారు. ఉద్యోగాలు ఇవ్వాలన్నా , పేదలకు అండగా ఉండాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వాలతోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్-1 పోస్టులు భర్తీ చేసి ప్రజాప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలోనూ గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి నియామకాలు జరిపిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో క్రమం తప్పకుండా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ -1 నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసేవారని ఏ ఉద్యోగిని అడిగినా ఫలానా సంవత్సరంలో నియమితులయ్యామని చెప్పేవారు. కానీ దురదృష్టవశాత్తూ గడచిన పదేళ్లలో ఒక్క గ్రూప్-1 ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల భర్తీకి సంబంధించిన టిజిపిఎస్సీని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ఈ దశలో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం టిజిపిఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేసి గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్లు జారీ చేయడమేకాకుండా ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తోందని అన్నారు. ఏడాదిన్నరలోనే దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది చూసి ఓర్వలేని



కొంతమంది ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖను ఒక ఆదాయ వనరుగానే చూసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఎన్నో సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజల సమయాన్ని ఆదా చేసేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చామని కార్పొరేట్‌కు ధీటుగా అత్యంత ఆధునిక వసతులతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకొని అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు ఆకాంక్షలకు అనుగుణంగా నిజాయితీతో నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రభుత్వ పేరు ప్రతిష్ఠలను పెంచాలని ఈ సందర్భంగా కొత్తగానియమితులైన జిల్లా రిజిస్ట్రార్‌లకు మంత్రి సూచించారు.

# యువ క్రికెటర్ తిలక్ వర్మను సన్మానించిన సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డిని యువ క్రికెటర్ తిలక్ వర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్ పై భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మను ఈ సందర్భంగా అభినందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్కరించారు. సీఎం రేవంత్ రెడ్డి కి తిలక్ వర్మ ఈ సందర్భంగా క్రికెట్ బ్యాట్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కాగా హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మకు తెలంగాణలోనూ ఘన స్వాగతం లభించిన విషయం తెలిసిందే.

ముఖ్యంగా ఆసియా కప్ ఫైనల్లో అద్భుత ప్రతిభ కనబరిచి టీమిండియాకు విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన హైదరాబాదీ క్రికెటర్ తిలక్ వర్మ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘన స్వాగతం తెలిపింది. ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఈ రోజు శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ క్రీడాశాఖ తరపున తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి గారు, ఎండి సోనీ బాలాదేవి గారు తిలక్ వర్మను సత్కరించారు. పాకిస్తాన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి, తెలంగాణకే కాకుండా దేశానికి కీర్తి తెచ్చిన తిలక్ వర్మను శివసేనారెడ్డి గారు అభినందించారు. క్లిష్ట పరిస్థితుల్లో జట్టును గెలిపించిన తిలక్ వర్మ ప్రదర్శన యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారని శివసేనారెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ, పోలీస్ శాఖ, ప్రోటోకాల్ విభాగం అధికారులు హాజరయ్యారు.

## మూసీ పరివాహకంలో ఆదిత్య వింటేజ్ బంగ్లా నిర్మాణం

- పూర్తిగా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మిస్తున్నారు
- రేవంత్‌తో పాటు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు లేఖ
- మీడియాతో ఎంపీ రఘునందన్ రావు



హైదరాబాద: గండిపేట మండలం నార్సింగి దగ్గర శ్రీ ఆదిత్య వింటేజ్ ప్రాజెక్టు వైపు అందరి దృష్టి పడింది. ఇప్పుడది అక్రమమా? సక్రమమా? ఏదో ఒకటి తేల్చాలనే డిమాండ్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నది. తాజాగా ఈ అంశంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి పేరుతో మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదల ఇళ్లు కూలుస్తోంది. నార్సింగిలో అక్రమ నిర్మాణాలు భారీగా పెరిగిపోయాయి. ఆదిత్య వింటేజ్ బంగ్లాను పూర్తిగా మూసీ పరివాహకంలో నిర్మిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆదిత్య వింటేజ్ బంగ్లా నిర్మాణం నిలివేస్తామని చెప్పారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి పీసీపీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీసుకెళ్లాలి. సర్వీస్ రోడ్డు ఆక్రమించి కట్టే భవనానికి హెచ్ఎండీఏ ఎలా అనుమతి ఇచ్చింది. ఇది పూర్తిగా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మిస్తున్నారు. ఆదిత్య వింటేజ్ బంగ్లా నిర్మాణాలపై సీఎం రేవంత్‌తో పాటు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు లేఖ రాస్తున్నాను.. ప్రభుత్వం స్పందించకపోతే కోర్టుకు పోతా.. కోర్టులో ఆదిత్య వింటేజ్ బంగ్లాపై ఏ గద్ద వాలిందో.. ఎన్ని సూట్ కేసులు ఎత్తుకెళ్లిందో అక్కడే తేల్చుతా" అని రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.

## హెూం శాఖ ప్రత్యేక సీఎస్గా సీవీ ఆనంద్ బాధ్యతల స్వీకరణ

శుభాకాంక్షలు తెలిపిన పలువురు అధికారులు



హైదరాబాద్: తెలంగాణ హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావును మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సీవీ ఆనంద్?కు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం పలువురు ఐపీఎస్, ఐఏఎస్?లను బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఈ బదిలీల్లో భాగంగా హైదరాబాద్ సిటీ సీపీగా విధులు నిర్వహించిన సీవీ ఆనంద్?ను హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేయగా ఇప్పటి వరకు ఈ బాధ్యతలు నిర్వహించిన రవి గుప్తాకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్?గా బాధ్యతలు అప్పగించింది.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న కేటీఆర్ దంపతులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్‌లోని ప్రసిద్ధ పెద్దమ్మతల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు (కేటీఆర్) దంపతులు మంగళవారం ఆలయాన్ని సందర్శించారు. మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన కేటీఆర్ దంపతులు, పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం, ఆలయ అర్చకులు కేటీఆర్ దంపతులను ఆశీర్వదించి, వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

# డీజీపీ జితేందర్‌కు సాదర వీడ్కోలు

నూతన డిజిపిగా నేడు బి. శివధర్ రెడ్డి బాధ్యతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ ఐపిఎస్ రిటైర్మెంట్ సందర్భంగా మంగళవారం నాడు సాయంత్రం నాలుగున్నర గంటలకు సాదరంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పలువురు ఐపిఎస్ అధికారులు పుల్లింగ్ ఔట్ సెర్మనీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా నూతన డిజిపిగా బి. శివధర్ రెడ్డి ఐపిఎస్ నేడు బుధవారం ఉదయం 9.44 గంటలకు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ క్రమంలో డిజిపి కార్యాలయం ఇందుకు సన్నద్ధమవుతోంది. కాగా ఛార్జ్ తీసుకునే ముందు సెల్యూట్ కార్యక్రమం కూడా ఉంటుందని లకిడికాపూల్‌లోని డిజిపి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# జర్మనీలో భర్త ఆచూకీ కోసం సీఎం ప్రజావాణిలో మహిళ అర్జీ

- తక్షణం స్పందించిన సీఎం ప్రజావాణి ఇంచార్జి చిన్నారెడ్డి
- జర్మనీ, కెనడా ఇండియన్ ఎంబసీలకు లేఖ రాసిన రాష్ట్ర ప్రభుత్వం
- ఆడపడుచుకు అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కెనడాలో నివాసం ఉంటున్న తనకు చెప్పా పెట్టకుండా జర్మనీకి వెళ్లిపోయిన భర్త ముజమిన్ గులాబ్ నాయక్ వాడి ఆచూకీ కనుగొని న్యాయం చేయాలని కోరుతూ హైదరాబాద్ లోని ఓల్డ్ మలక్ పేట్ కు చెందిన షబానా నస్రిన్ అహ్మద్ సీఎం ప్రజావాణిలో అర్జీ దాఖలు చేశారు. ఈ అంశంపై తక్షణం స్పందించి స్పందించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, సీఎం ప్రజావాణి ఇన్చార్జ్ డాక్టర్ జి. చిన్నారెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రికి లేఖ రాసి నస్రీన్ కు న్యాయం చేయాలని కోరారు. శేషాద్రి ఆదేశాల మేరకు రాష్ట్ర సచివాలయ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ఎన్నారై విభాగం అధికారులు జర్మనీ, కెనడా ఇండియన్ ఎంబసీలకు, కేంద్ర ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖలకు లేఖ రాశారు. ఈ విషయంలో సమగ్ర దర్యాప్తు చేయాలని ఎన్నారై మహిళా విభాగం అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ను కోరుతూ కూడా జీఏడి ఎన్నారై విభాగం అధికారులు లేఖ రాశారు. ఈ మేరకు సీఎం ప్రజావాణి ఇంచార్జ్ జి చిన్నారెడ్డికి జీఏడి ఎన్నారై విభాగం జాయింట్ సెక్రెటరీ శివలింగయ్య తిరుగు సమాధానం ఇస్తూ లేఖ రాశారు. ఈ వ్యవహారం అంతా చకచకా నాలుగు రోజుల్లో జరిగిపోయాయి. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ముజామిల్ తో ఆరెళ్ల క్రితం పెళ్లి జరిగిందని, కెనడా నుంచి ఇండియాకు రావాలంటే తన నాలుగేళ్ల బిడ్డకు ఇండియన్ పాసుపోర్టు సహా పలు డాక్యుమెంట్స్ పై తండ్రి సంతకాలు అవసరం అని, భర్త ఆచూకీ కోసం షబానా నస్రిన్ ఇచ్చిన పవర్ ఆఫ్ ఆటార్నీ ద్వారా తల్లి సెప్టెంబర్ 19న సీఎం ప్రజావాణిలో అర్జీ ఇచ్చారు. చిన్నారెడ్డి తక్షణ స్పందనతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. తెలంగాణ ఆడబిడ్డకు రాష్ట్ర



ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆమెకు పూర్తి భరోసాను కల్పిస్తూ నస్రీన్‌కు న్యాయం చేసేందుకు యావత్ ప్రభుత్వం యంత్రాంగం కృషి చేస్తోంది.



"భవిష్యత్తును అంచనా వేయడానికి ఉత్తమ మార్గం దానిని కనిపెట్టడమే."
- అలాన్ కే



"మనసు పారాచూట్ లాంటిది. అది తెరిచి ఉండకపోతే అది పనిచేయదు."
- ఫ్రాంక్ జప్పా



"మంచి లేదా చెడు అనేవి ఏవీ లేవు, కానీ ఆలోచించడం వల్ల అది అలా జరుగుతుంది."
- విలియం షేక్స్పియర్

# పూలవనమైన ట్యాంక్‌బండ్



అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



హైదరాబాద్: గడచిన పదిరోజులుగా తెలంగాణ వ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబురాలు చివరి అంకానికి చేరుకున్నాయి. ఈ బతుకమ్మ వేడుకల్లో చివరి రోజైన నేడు సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రభుత్వం ట్యాంక్‌బండ్ మీద ఘనంగా నిర్వహిస్తోంది. సద్దుల బతుకమ్మ, పెద్ద బతుకమ్మగా పిలిచే ఈ బతుకమ్మలను పెద్ద పళ్ళెంలో గుమ్మడి ఆకులు, రంగులు అద్దిన గునుగు పూలు, తంగేడు, ఇతర రంగురంగుల పూలతో పేర్చిన మహిళలు వాటిని తలలపై పెట్టుకుని ట్యాంక్‌బండ్‌కు పయనమయ్యారు. బతుకమ్మ వేడుకల కోసం భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. అందులో భాగంగా ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలు, సెక్రటేరియట్ పై 3డీ మ్యాప్ లేజర్ షోను నిర్వహించారు. ట్యాంక్బండ్ తీరాన మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ ఎండీ ఏ) ఆధ్వర్యంలో కార్నివాల్ పేరుతో నిర్వహించిన ఉత్సవాలు కనువిందు చేశాయి.

ట్యాంక్బండ్ పరిసరాలను వివిధ రకాల బతుకమ్మ డిజైన్లతో అందంగా ముస్తాబు చేశారు. సంప్రదాయ నృత్యాలు, జానపదాలు, నాటికలు ఆకట్టుకున్నాయి. హుస్సేన్ సాగర్‌లో రంగురంగుల కాంతులతో తేలియాడిన బతుకమ్మ స్పెషల్ అట్రాక్షన్గా నిలిచింది. వివిధ రకాల తెలంగాణ వంటకాలతో ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేశారు. మరోవైపు నగర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో బతుకమ్మ జోష్ కొనసాగింది.

ఈ బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్



బతుకమ్మలను అందంగా అలంకరించి ట్యాంక్‌బండ్ కు చేరుకున్నారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. వందలాది మంది మహిళలు అక్కడకు చేరుకుని బతుకమ్మ సంబురాల్లో పాలుపంచుకుంటున్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో 500 మంది కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరిస్తున్నారు. అమర జ్యోతి స్థూపం నుంచి ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ వరకు 700 బతుకమ్మలతో ర్యాలీ గా బయలు దేరిన మహిళలు ట్యాంక్‌బండ్ మీద బతుకమ్మలను ఉంచి ఆడుతున్నారు.

ఈ వేడుకల కోసం ట్యాంక్ బండ్ ను ప్రభుత్వం అత్యంత సుందరంగా ముస్తాబు చేసింది. సద్దుల బతుకమ్మ కోసం అధికారులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. వేలాది మహిళలు అక్కడకు చేరుకుని బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకొంటున్నారు. ఈ వేడుకలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు.ట్యాంక్ బండ్‌పై గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్ నిర్వహించడంతో పాటు, హుస్సేన్ సాగర్‌లో తేలియాడే ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద, హైదరాబాద్ కలెక్టర్ హరి చందన, సాంస్కృతిక సారథి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. "కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్సులు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్సుల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం" అని పేర్కొన్నారు.

## ఇప్పటి వరకు పార్టీ ఏర్పాటుపై నిర్ణయం తీసుకోలేదు

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కొత్త పార్టీ ఏర్పాటుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.

ప్రజలు కోరుకుంటే తప్పకుండా పార్టీ పెడతానని కవిత స్పష్టం చేశారు. ప్రస్తుతం జాగృతి బలోపేతం కోసం పని చేస్తున్నానని, ఈ క్రమంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లండన్‌లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని తిరిగి హైదరాబాద్‌కు వచ్చానని కవిత తెలిపారు. తనకు పార్టీలో ఎదురైన అనుభవాలను జాగృతి కార్యకర్తలతో పంచుకుంటున్నానని కవిత వెల్లడించారు. మంగళవారం ఉదయం శంషాబాద్ ఏర్పోట్ కు చేరుకున్న అనంతరం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో కవిత మాట్లాడారు.

# కాంగ్రెస్ 'బాకీ కార్డు'

### విడుదల చేసిన మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట : రాష్ట్రంలో ఏ పల్లెకు వెళ్లినా గుంతల రోడ్లే దర్శనమిస్తున్నాయని.. రోడ్లు వేయకుండా ఫ్యూచర్‌సిటీకి ఆరులేన్ల రహదారికి శంకుస్థాపన చేయటం విడ్డూరంగా ఉందని మాజీమంత్రి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత హరీశ్‌రావు మండిపడ్డారు. ఆరుగ్యారంటీలకు టాటా చెప్పిన రేవంత్‌రెడ్డి విలువైన భూములను విక్రయిస్తూ లంకె బిందెల వేట సాగిస్తున్నారని విమర్శించారు. మార్పు.. మార్పు అంటూ రాష్ట్ర ప్రజలను ఏమార్చారని మండిపడ్డారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేసిన అనంతరం ఆయన ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలవుతున్నా ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. మాటిమాటికీ మహిళలను కోటీశ్వరులను చేస్తానంటూ మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో మోసపోని వర్గమంటూ లేదని విమర్శించారు. తెలంగాణలో ఆరుగ్యారంటీలు అమలు చేస్తున్నామంటూ బిహార్ ప్రజలను కూడా రాహుల్‌గాంధీ మోసం చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతీరైతుకు రూ.75 వేలు, ప్రతీ మహిళకు రూ.44 వేలు కాంగ్రెస్ బాకీ పడిందన్నారు. అధికారంలోకి వచ్చి




22 నెలలువుతున్నా ఒక్క హామీని నెరవేర్చలేదని, అదే విషయాన్ని కాంగ్రెస్ బాకీ కార్డు రూపంలో ఎండగడతామన్నారు. రానున్న రోజుల్లో ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పార్టీకి ఉరితాడు కాబోతుందన్నారు. ఇందుకోసం భారాస నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని, పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా ప్రతీఇంటికీ ఈ కార్డును అందజేసి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను వివరించాలన్నారు. కార్డుపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లడగటానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. ఒక్కొక్కరికీ ఎంత బాకీ పడ్డారో ఇచ్చాకే కాంగ్రెస్ నాయకులు ఓట్లడగాలన్నారు.

THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES NOR IT IS A PROSPECTUS ANNOUNCEMENT. THIS ANNOUNCEMENT IS NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION, DIRECTLY OR INDIRECTLY, OUTSIDE INDIA.

INITIAL PUBLIC OFFERING OF EQUITY SHARES OF THE COMPANY ON THE MAIN BOARD OF THE BSE LIMITED ("**BSE**") AND NATIONAL STOCK EXCHANGE OF INDIA LIMITED ("**NSE**", AND TOGETHER WITH BSE, THE "**STOCK EXCHANGES**") IN COMPLIANCE WITH CHAPTER II OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED ("**SEBI ICDR REGULATIONS**")

**PUBLIC ANNOUNCEMENT**

(Please scan this QR code to view the DRHP)

VIRUPAKSHA™

## VIRUPAKSHA ORGANICS LIMITED

Our Company was incorporated as *'DRK Chemicals Private Limited'* at Hyderabad, Telangana as a private limited company under the Companies Act, 1956, pursuant to a certificate of incorporation dated November 3, 1997, issued by the Registrar of Companies, Andhra Pradesh at Hyderabad. Subsequently, pursuant to a resolution passed by our shareholders in the extraordinary general meeting held on April 17, 2004, the name of our Company was changed from *'DRK Chemicals Private Limited'* to *'Virupaksha Organics Private Limited'*, to reflect the main objects and real brand image of our Company. Consequently, a fresh certificate of incorporation dated June 22, 2004 was issued by the Registrar of Companies, Andhra Pradesh at Hyderabad to our Company. Thereafter, our Company was converted from a private limited company to a public limited company, pursuant to a resolution passed in the extraordinary general meeting of our shareholders held on January 5, 2012 and the name of our Company was changed to *'Virupaksha Organics Limited'*, and a fresh certificate of incorporation dated January 30, 2012 was issued to our Company by the Registrar of Companies, Andhra Pradesh at Hyderabad. For further details on the changes in the name and registered office of our Company, see *"History and Certain Corporate Matters"* on page 243 of the Draft Red Herring Prospectus dated September 29, 2025 ("**DRHP**")

**Registered and Corporate Office:** Plot No. B1 & B2, IDA Gandhinagar, Kukatpally, Medchal, Malkajgiri District Hyderabad - 500 037, Telangana, India
**Contact Person:** Vikas Kurada, Company Secretary and Compliance Officer; **Telephone:** +91 40 2307 5816; **Email:** cs@virupaksha.com
**Website:** https://virupaksha.com; **Corporate Identity Number:** U24110TG1997PLC028281

**THE PROMOTERS OF OUR COMPANY: CHANDRA MOULISWAR REDDY GANGAVARAM, BALASUBBA REDDY MAMILLA, CHANDRASEKHAR REDDY GANGAVARAM, VEDAVATHI GANGAVARAM, KONDAPALLI SANDEEP REDDY, KOTLA SURAJ REDDY, MAMILLA NAGARJUN REDDY, GANGAVARAM SRI LAKSHMI AND G SRI VIDYA**

**INITIAL PUBLIC OFFERING OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹10 EACH ("EQUITY SHARES") OF VIRUPAKSHA ORGANICS LIMITED ("COMPANY") FOR CASH AT A PRICE OF ₹[●] PER EQUITY SHARE (INCLUDING A SHARE PREMIUM OF ₹[●] PER EQUITY SHARE) ("ISSUE PRICE") AGGREGATING UP TO ₹7,400.00 MILLION ("ISSUE").**

**IN ACCORDANCE WITH AND SUBJECT TO REGULATION 33 OF THE SEBI ICDR REGULATIONS, THE ISSUE MAY INCLUDE A RESERVATION OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹10 EACH, AGGREGATING UP TO ₹[●] (CONSTITUTING UP TO [●]% OF THE POST-ISSUE PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY) FOR SUBSCRIPTION BY ELIGIBLE EMPLOYEES (THE "EMPLOYEE RESERVATION PORTION"). THE ISSUE LESS THE EMPLOYEE RESERVATION PORTION IS HEREINAFTER REFERRED TO AS THE "NET ISSUE". THE ISSUE AND THE NET ISSUE SHALL CONSTITUTE [●]% AND [●]%, RESPECTIVELY, OF THE POST-ISSUE PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY. OUR COMPANY, IN CONSULTATION WITH THE BOOK RUNNING LEAD MANAGERS, MAY OFFER A DISCOUNT OF UP TO [●]% (EQUIVALENT TO ₹[●] PER EQUITY SHARE) TO THE ISSUE PRICE TO ELIGIBLE EMPLOYEES BIDDING UNDER THE EMPLOYEE RESERVATION PORTION ("EMPLOYEE DISCOUNT").**

**OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS, MAY CONSIDER A FURTHER ISSUE OF EQUITY SHARES AS MAY BE PERMITTED UNDER APPLICABLE LAW, AT ITS DISCRETION, AGGREGATING UPTO ₹1,480.00 MILLION (THE "PRE-IPO PLACEMENT"), PRIOR TO THE FILING OF THE RED HERRING PROSPECTUS. THE PRE-IPO PLACEMENT, IF UNDERTAKEN, WILL BE AT A PRICE TO BE DECIDED BY OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS. IF THE PRE-IPO PLACEMENT IS COMPLETED, THE AMOUNT RAISED PURSUANT TO THE PRE-IPO PLACEMENT WILL BE REDUCED FROM THE FRESH ISSUE, SUBJECT TO COMPLIANCE WITH RULE 19(2)(B) OF THE SECURITIES CONTRACTS (REGULATION) RULES, 1957, AS AMENDED. THE PRE-IPO PLACEMENT, IF UNDERTAKEN, SHALL NOT EXCEED 20% OF THE SIZE OF THE FRESH ISSUE. PRIOR TO THE COMPLETION OF THE ISSUE, OUR COMPANY SHALL APPROPRIATELY INTIMATE THE SUBSCRIBERS TO THE PRE-IPO PLACEMENT, PRIOR TO ALLOTMENT PURSUANT TO THE PRE-IPO PLACEMENT, THAT THERE IS NO GUARANTEE THAT OUR COMPANY MAY PROCEED WITH THE ISSUE, OR THAT THE ISSUE MAY BE SUCCESSFUL AND WILL RESULT IN THE LISTING OF THE EQUITY SHARES ON THE STOCK EXCHANGES. FURTHER, RELEVANT DISCLOSURES IN RELATION TO SUCH INTIMATION TO THE SUBSCRIBERS TO THE PRE-IPO PLACEMENT (IF UNDERTAKEN) SHALL BE APPROPRIATELY MADE IN THE RELEVANT SECTIONS OF THE RED HERRING PROSPECTUS AND PROSPECTUS, AND DETAILS OF THE PRE-IPO PLACEMENT, IF ANY, SHALL BE REPORTED TO THE STOCK EXCHANGES WITHIN 24 HOURS OF SUCH TRANSACTIONS.**

**THE FACE VALUE OF THE EQUITY SHARE IS ₹10 EACH. THE ISUE PRICE IS [●] TIMES THE FACE VALUE OF THE EQUITY SHARES. THE PRICE BAND, THE MINIMUM BID LOT AND THE EMPLOYEE DISCOUNT, IF ANY, WILL BE DECIDED BY OUR COMPANY, IN CONSULTATION WITH THE BOOK RUNNING LEAD MANAGERS AND WILL BE ADVERTISED IN ALL EDITIONS OF [●] (A WIDELY CIRCULATED ENGLISH NATIONAL DAILY NEWSPAPER), ALL EDITIONS OF [●] (A WIDELY CIRCULATED HINDI NATIONAL DAILY NEWSPAPER) AND [●] EDITIONS OF [●] (A WIDELY CIRCULATED TELUGU DAILY NEWSPAPER, TELUGU BEING THE REGIONAL LANGUAGE OF TELANGANA WHERE OUR REGISTERED OFFICE IS LOCATED), AT LEAST TWO WORKING DAYS PRIOR TO THE BID / ISSUE OPENING DATE AND SHALL BE MADE AVAILABLE TO BSE LIMITED AND NATIONAL STOCK EXCHANGE OF INDIA LIMITED FOR UPLOADING ON THEIR RESPECTIVE WEBSITES IN ACCORDANCE WITH THE SEBI ICDR REGULATIONS.**

In case of any revision in the Price Band, the Bid / Issue Period will be extended by at least three additional Working Days after such revision in the Price Band, subject to the Bid / Issue Period not exceeding 10 Working Days. In cases of force majeure, banking strike or similar unforeseen circumstances, our Company may, in consultation with the BRLMs, for reasons to be recorded in writing, extend the Bid / Issue Period for a minimum of one Working Day, subject to the Bid / Issue Period not exceeding 10 Working Days. Any revision in the Price Band and the revised Bid / Issue Period, if applicable, shall be widely disseminated by notification to the Stock Exchanges, by issuing a public notice and also by indicating the change on the respective websites of the BRLMs and at the terminals of the Syndicate Members and by intimation to Self-Certified Syndicate Banks ("**SCSBs**"), Designated Intermediaries and the Sponsor Bank(s), as applicable.

This Issue is being made through the Book Building Process, in terms of Rule 19(2)(b) of the Securities Contracts (Regulation) Rules, 1957, as amended (the "**SCRR**") read with Regulation 31 of the SEBI ICDR Regulations and in compliance with Regulation 6(1) of the SEBI ICDR Regulations wherein in terms of Regulation 32(1) of the SEBI ICDR Regulations, not more than 50% of the Net Issue shall be available for allocation on a proportionate basis to Qualified Institutional Buyers ("**QIBs**" and such portion, the "**QIB Portion**"), provided that our Company, in consultation with the BRLMs, may allocate up to 60% of the QIB Portion to Anchor Investors on a discretionary basis in accordance with the SEBI ICDR Regulations ("**Anchor Investor Portion**"). One-third of the Anchor Investor Portion shall be reserved for the domestic Mutual Funds, subject to valid Bids being received from the domestic Mutual Funds at or above the price at which allocation is made to Anchor Investors ("**Anchor Investor Allocation Price**") in accordance with the SEBI ICDR Regulations. In the event of under-subscription or non-allocation in the Anchor Investor Portion, the balance Equity Shares shall be added to the QIB Portion (other than the Anchor Investor Portion) (the "**Net QIB Portion**"). Further, 5% of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to Mutual Funds only and the remainder of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to all QIB Bidders, including Mutual Funds, subject to valid Bids being received at or above the Issue Price. However, if the aggregate demand from the Mutual Funds is less than 5% of the Net QIB Portion, the balance Equity Shares available for allocation will be added to the remaining Net QIB Portion for proportionate allocation to QIBs. Further, not less than 15% of the Net Issue shall be available for allocation to Non-Institutional Bidders (out of which one-third of the portion available to Non-Institutional Bidders shall be reserved for Bidders with an application size of more than ₹0.20 million and up to ₹1.00 million, and two-third shall be reserved for Bidders with application size of more than ₹1.00 million, provided that the unsubscribed portion in either of the aforementioned sub-categories may be allocated to Bidders in the other sub-category) and not less than 35% of the Net Issue shall be available for allocation to Retail Individual Bidders in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received from them at or above the Issue Price. Further, Equity Shares will be allocated on a proportionate basis to Eligible Employees applying under the Employee Reservation Portion, subject to valid Bids received from them at or above the Issue Price. All Bidders, other than Anchor Investors, are required to participate in the Issue by mandatorily utilising the Application Supported by Blocked Amount ("**ASBA**") process by providing details of their respective ASBA Account (as defined hereinafter) and UPI ID in case of UPI Bidders (as defined hereinafter), as applicable, pursuant to which their corresponding Bid Amounts will be blocked by the SCSBs or by the Sponsor Bank(s) under the UPI Mechanism, as the case may be, to the extent of respective Bid Amounts. Anchor Investors are not permitted to participate in the Issue through the ASBA process. For further details, see *"Issue Procedure"* on page 421 of the DRHP.

This public announcement is being made in compliance with the provisions of Regulation 26(2) of the SEBI ICDR Regulations to inform the public that our Company is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to undertake an initial public offering of its Equity Shares pursuant to the Issue and has filed the DRHP with the SEBI and with the Stock Exchanges on September 30, 2025. Pursuant to Regulation 26(1) of the SEBI ICDR Regulations, the DRHP filed with SEBI and Stock Exchanges shall be made available to the public for comments, if any, for period of at least 21 days, from the date of publication of this public announcement, by hosting it on the website of SEBI at www.sebi.gov.in, websites of the Stock Exchanges i.e., BSE at www.bseindia.com and NSE at www.nseindia.com, where the equity shares are proposed to be listed, respectively, on the website of the Company at https://virupaksha.com and the website of the BRLMs, i.e., Axis Capital Limited and SBI Capital Markets Limited at www. www.axiscapital.co.in and www.sbicaps.com, respectively. Our Company hereby invites the public to provide comments on the DRHP filed with SEBI and the Stock Exchanges with respect to disclosures made therein. The members of Public are requested to send a copy of the comments to SEBI, to the Company Secretary and Compliance Officer of our Company and/or the BRLMs and/or the Registrar to the Issue at their respective addresses mentioned below. All comments must be received by our Company and/or the BRLMs and/or the Registrar to the Issue and/or the Company Secretary and Compliance Officer of our Company on or before 5:00 p.m. on the 21st day from the date of publication aforesaid of this public announcement in accordance with Regulation 26(2) of SEBI ICDR Regulations.

Investments in equity and equity-related securities involve a degree of risk and investors should not invest any funds in the Issue unless they can afford to take the risk of losing their entire investment. Investors are advised to read the risk factors carefully before taking an investment decision in the Issue. For taking an investment decision, investors must rely on their own examination of our Company and the Issue, including the risks involved. The Equity Shares have not been recommended or approved by the Securities and Exchange Board of India ("**SEBI**"), nor does SEBI guarantee the accuracy or adequacy of the contents of the Draft Red Herring Prospectus. Specific attention of the investors is invited to *"Risk Factors"* on page 37 of the DRHP.

Any decision to invest in the Equity Shares described in the DRHP may only be made after the Red Herring Prospectus ("**RHP**") and must be made solely on the basis of such RHP that shall be filed with the RoC as there may be material changes in the RHP from the DRHP.

The Equity Shares, when offered, through the RHP, are proposed to be listed on to be listed on the main board of the BSE and NSE. For details of the main objects of the Company as contained in its Memorandum of Association, see *"History and Certain Corporate Matters"* on page 243 of the DRHP. The liability of the members of the Company is limited. For details of the share capital and capital structure of the Company and the names of the signatories to the Memorandum of Association and the number of shares subscribed by them of the Company see *"Capital Structure"* on page 90 of the DRHP.

| BOOK RUNNING LEAD MANAGERS | | REGISTRAR TO THE ISSUE |
|---|---|---|
| AXIS CAPITAL | SBICAPS Complete Investment Banking Solutions | KFINTECH EXPERIENCE TRANSFORMATION |
| **Axis Capital Limited**<br>1st Floor, Axis House<br>Pandurang Budhkar Marg, Worli<br>Mumbai - 400 025, Maharashtra, India<br>**Telephone:** + 91 22 4325 2183<br>**E-mail:** virupaksha.ipo@axiscap.in<br>**Investor Grievance E-mail:** complaints@axiscap.in<br>**Website:** www. www.axiscapital.co.in<br>**Contact Person:** Mayuri Arya / Pratik Pednekar<br>**SEBI Registration No.:** INM000012029 | **SBI Capital Markets Limited**<br>1501, 15th Floor, A & B Wing<br>Parinee Crescenzo Building<br>G Block, Bandra Kurla Complex, Bandra (East)<br>Mumbai - 400 051, Maharashtra, India<br>**Telephone:** + 91 22 4006 9807<br>**Email:** virupaksha.ipo@sbicaps.com<br>**Website:** www.sbicaps.com<br>**Investor grievance email:** investor.relations@sbicaps.com<br>**Contact Person:** Kristina Dias<br>**SEBI Registration No:** INM000003531 | **KFin Technologies Limited**<br>Selenium, Tower B, Plot No. 31 and 32, Gachibowli,<br>Financial District, Nanakramguda, Serilingampally,<br>Hyderabad - 500 032, Telangana, India<br>**Telephone:** +91 40 6716 2222 / 18003094001<br>**Email:** virupaksha.ipo@kfintech.com<br>**Investor grievance email:** einward.ris@kfintech.com<br>**Website:** www.kfintech.com<br>**Contact Person:** M. Murali Krishna<br>**SEBI Registration No:** INR000000221 |

All capitalized terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the DRHP.

For **VIRUPAKSHA ORGANICS LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
**Vikas Kurada**
Company Secretary and Compliance Officer

Place: Hyderabad, Telangana
Date: September 30, 2025

**VIRUPAKSHA ORGANICS LIMITED** is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to undertake an initial public offering of its Equity Shares and has filed the DRHP with SEBI and the Stock Exchanges on September 30, 2025. The DRHP shall be available on the website of SEBI at www.sebi.gov.in, and is available on the websites of the Stock Exchanges i.e. BSE and NSE at www.bseindia.com and www.nseindia.com, respectively, on the website of the Company at https://virupaksha.com and the website of the BRLMs, i.e., Axis Capital Limited and SBI Capital Markets Limited at www. www.axiscapital.co.in and www.sbicaps.com, respectively. Any potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, see *"Risk Factors"* on page 37 of the DRHP. Potential investors should not rely on the DRHP filed with SEBI and the Stock Exchanges, and should instead rely on their own examination of our Company and the Issue, including the risks involved, for making any investment decision.

The Equity Shares have not been and will not be, registered under the U.S. Securities Act of 1933, as amended (the "U.S. Securities Act") or any state securities laws in the United States, and unless so registered, and may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and applicable state securities laws. Accordingly, the Equity Shares are being offered and sold only outside the United States in "offshore transactions" as defined in and in reliance on, Regulation S under the U.S. Securities Act and the applicable laws of the jurisdictions where such offers and sales are made.

Adfactors 431/25

సూర్య
హైదరాబాద్
బుధవారం
1 అక్టోబర్ 2025



## మైత్రి దౌత్యం!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ఆత్మకథకు ముందుమాట రాయడం అనేది ఆధునిక అంతర్జాతీయ దౌత్య చరిత్రలో ఒక అరుదైన, అత్యంత ఆత్మీయమైన ఘట్టం. ఈ ప్రత్యేకమైన చర్య కేవలం ఇద్దరు దేశాధినేతల మధ్య గల స్నేహాన్ని మాత్రమే ప్రతిబింబించదు, బదులుగా భారతదేశం యొక్క సరికొత్త విదేశాంగ విధానంలో 'వ్యక్తిగత దౌత్యం' పోషిస్తున్న కీలక పాత్రను, ప్రపంచ వేదికపై మహిళా నాయకత్వానికి భారతదేశం ఇస్తున్న గౌరవాన్ని మరియు పెరుగుతున్న భారత్-ఇటలీ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సూచిస్తుంది. అంతర్జాతీయ సమావేశాలలో ఇద్దరు నాయకులు పంచుకునే చిరునవ్వులు, ప్రత్యేకమైన సెల్ఫీలు సోషల్ మీడియాలో 'మెలోడీ' (మెలోని + మోదీ) అనే వ్యక్తిత్వానికి ప్రాచుర్యం పొందాయి. ఈ ఆత్మకథకు మోదీ ముందుమాట రాయ్యా,మెలోని జీవిత ప్రయాణాన్ని, ఆమె సంకల్పాన్ని మరియు కష్టాలను అధిగమించిన ధైర్యాన్ని 'కాలాతీత సత్యాలు'గా అభివర్ణించారు. ముఖ్యంగా, ఆయన ఈ పుస్తకాన్ని మెలోని 'హార్ట్ మన్ కీ బాత్'గా పేర్కొనడం, భారత్లో మోదీ నిర్వహిస్తున్న రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'తో పోల్చడం, వారిద్దరి మధ్య ఉన్న భావ సారూప్యతను మరియు వ్యక్తిగత నమ్మకాన్ని బలోపేతం చేస్తుంది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారతదేశ విదేశాంగ విధానం కేవలం అధికారిక చర్చలు మరియు ఒప్పందాలకు పరిమితం కాకుండా, ప్రపంచ నాయకులతో ఆత్మీయ బంధాలు మరియు వ్యక్తిగత అనుబంధాలను ఏర్పరచుకోవడంపై దృష్టి పెట్టింది. ఈ శైలిని 'మైత్రి దౌత్యం'గా అభివర్ణించవచ్చు. ఆయన తన విదేశీ పర్యటనలలో నాయకులను ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడం, వారి సంస్కృతులను గౌరవించడం, ప్రత్యేక బహుమతులు అందించడం మరియు అనధికారిక సంభాషణలకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి సంప్రదాయేతర పద్ధతులను అనుసరిస్తారు. ఈ విధానం వల్ల కఠినమైన దౌత్యపరమైన అంశాలను కూడా సులభతరం అవుతాయని, నాయకుల మధ్య తక్షణ విశ్వాసం ఏర్పడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వ్యక్తిగత దౌత్యం ద్వారానే ప్రపంచ వేదికపై భారతదేశం యొక్క ప్రభావం, శక్తి మరియు నమ్మకం పెరుగుతున్నాయని చెప్పవచ్చు.

మోదీ అంతర్జాతీయ దౌత్య వలయంలో మెలోని ఒక్కరే కాదు.బీ అనేక మంది ముఖ్యమైన ప్రపంచ నాయకులతో ఆయనకు దృఢమైన అనుబంధాలు ఉన్నాయి. అమెరికా అధ్యక్షులు బరాక్ ఒబామాతో 'చాయ్ పే చర్చ' నిర్వహించడం నుండి, డొనాల్డ్ ట్రంప్తో 'హౌడీ మోదీ' మరియు 'నమస్తే ట్రంప్' వంటి భారీ కార్యక్రమాలను నిర్వహించడం వరకు, మరియు ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్తో క్వాడ్ కూటమిని బలోపేతం చేయడం వరకు, మోదీ అమెరికాతో సంబంధాలను వ్యక్తిగత స్నేహం ద్వారా వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లగలిగారు. ఈ సంబంధాలు రక్షణ, సాంకేతికత మరియు ఆర్థిక రంగాలలో భారతదేశానికి భారీ కీలక ప్రయోజనాలను చేకూర్చాయి. అలాగే, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో మోదీకి ఉన్న బంధం భారతదేశపు చారిత్రక మైత్రికి నిదర్శనం. ఉక్రెయిన్ యుద్ధం వంటి క్లిష్ట పరిస్థితులలో కూడా పుతిన్తో మోదీ సంభాషణలు కొనసాగించగలిగారు. రక్షణ మరియు ఇంధన రంగాలలో భారతదేశపు ప్రయోజనాలను కాపాడుకోవడంలో ఈ వ్యక్తిగత బంధం అత్యంత కీలకంగా వ్యవహరించింది.

ఫ్రాన్స్తో భాగస్వామ్యం విషయానికి వస్తే, జపాన్ మాజీ ప్రధాని షింజో అబేతో మోదీకి ఉన్న స్నేహం ఇరు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక మరియు ప్రపంచ భాగస్వామ్యానికి దారితీసింది, ముఖ్యంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతిని నెలకొల్పడంలో ఈ స్నేహం ప్రభావం చూపింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్తో మోదీకి ఉన్న సాన్నిహిత్యం దౌత్యపరంగా చాలా వ్యూహాత్మకమైంది. రఫేల్ జెట్ల కొనుగోలు, అణుశక్తి సహకారం మరియు మాక్రాన్ మోదీని బాస్టిల్ డే పరేడ్కు గౌరవ అతిథిగా ఆహ్వానించడం వంటివి వారి బలమైన అనుబంధాన్ని తెలియజేస్తాయి. అలాగే, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూతో మైత్రి ద్వారా మోదీ ఇజ్రాయెల్ను సందర్శించిన తొలి భారత ప్రధానిగా నిలిచి, సాంకేతికత మరియు రక్షణ రంగాలలో సహకారాన్ని పెంచారు. ఈ ప్రత్యేకమైన వ్యక్తిగత బంధాలే క్లిష్టమైన అంతర్జాతీయ అంశాలపై ఏకాభిప్రాయం సాధించడానికి మరియు భారతదేశం యొక్క దృఢమైన స్థానాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి మోదీకి తోడ్పడుతున్నాయి.

గల్ఫ్ దేశాలైన యూఏఈ, సౌదీ అరేబియా మరియు ఖతార్ నాయకులతో మోదీ ఏర్పరచుకున్న ఆత్మీయ బంధాలు, ఇంధన భద్రత మరియు భారతీయ కార్మికుల సంక్షేమానికి కీలకమయ్యాయి, ముఖ్యంగా యూఏఈలో ఆలయ నిర్మాణం ద్వారా సాంస్కృతిక దౌత్యానికి కొత్త మార్గాన్ని చూపారు. అదే విధంగా, పొరుగు దేశాలైన బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో సుదీర్ఘ స్నేహం మరియు ఆర్థిక సంక్షోభంలో ఉన్న శ్రీలంకకు భారతదేశం అందించిన తక్షణ సహాయం, మోదీ యొక్క 'పొరుగు దేశాలకు తొలి ప్రాధాన్యత' విధానంలో వ్యక్తిగత దౌత్యం ఎంత కీలకమో నిరూపించాయి. ఇటలీ ప్రధాని మెలోనికి ఆత్మకథకు ముందుమాట రాయడం అనేది, మోదీ అనుసరిస్తున్న ఈ 'మైత్రి దౌత్యం' విజయానికి, మరియు భారతదేశం యొక్క అంతర్జాతీయ సంబంధాలలో ఏర్పడిన కొత్త శకానికి ఒక బలమైన, ఆత్మీయమైన సాక్ష్యంగా మిగిలిపోతుంది.

ఈ 'మైత్రి దౌత్యం' విజయవంతం కావడానికి ప్రధాన కారణం, నరేంద్ర మోదీకి గల అంతర్గత మరియు బాహ్య ప్రపంచ నాయకత్వ లక్షణాలు. ఆయన ఒకవైపు భారత్లో ప్రజాబలం ఉన్న బలమైన జాతీయవాద నాయకుడిగా గుర్తింపు పొందగా, మరోవైపు ప్రపంచ వేదికపై ఉదారవాద, ప్రజాస్వామ్య వ్యవస్థల మధ్య భారతదేశపు ప్రత్యేక స్థానాన్ని కాపాడుకోగలిగారు. వ్యక్తిగత సంబంధాలు ఎంత బలంగా ఉన్నప్పటికీ, ఏ దేశానికి కూడా పూర్తిగా తలొగ్గకుండా, బహుళ ధ్రువ ప్రపంచంలో భారతదేశపు స్వతంత్ర విదేశాంగ విధానాన్ని నిలబెట్టడం మోదీ దౌత్యానికి ఉన్న ముఖ్య లక్షణం. ఈ స్వయంప్రతిపత్తి కారణంగానే, అమెరికా-రష్యా వంటి భిన్న కూటములలోని నాయకులు సైతం ఆయనతో గౌరవప్రదమైన బంధాన్ని కొనసాగించడానికి సిద్ధపడ్డారు.

మోదీ దౌత్యం యొక్క లోతైన ప్రభావాన్ని పరిశీలిస్తే, కేవలం శక్తివంతమైన దేశాలతోనే కాకుండా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా మరియు పసిఫిక్ దీవుల వంటి ప్రాంతీయ కూటములలోని చిన్న దేశాల నాయకులతో కూడా ఆయన బలమైన సంబంధాలను నిర్మించారు. భారతదేశం అధ్యక్షత వహించిన జీ20 సదస్సులో ఆఫ్రికన్ యూనియన్కు శాశ్వత సభ్యుడిగా చేర్చడంలో మోదీ పోషించిన కీలక పాత్ర, ఆయన 'గ్లోబల్ సౌత్' దేశాల పట్ల ఎంత నిబద్ధతతో ఉన్నారో తెలియజేస్తుంది. ఆఫ్రికాలోని వివిధ దేశాధినేతలతో ఆయన కనబరిచే ఆత్మీయత, పరస్పర అభివృద్ధి లక్ష్యాలపై వారిద్దరి మధ్య ఉన్న ఏకాభిప్రాయం, ఈ ప్రాంతంలో చైనా ప్రభావానికి ప్రత్యామ్నాయంగా భారతదేశం ఒక విశ్వసనీయ భాగస్వామిగా నిలబెట్టింది. ఈ చిన్న దేశాల నాయకులు మోదీని తమ గొంతుకగా చూడటం, ప్రపంచ వేదికపై భారతదేశానికి విస్తృతమైన దౌత్య మద్దతు లభించడానికి దోహదపడుతోంది.

సాంస్కృతిక వారసత్వం, సాఫ్ట్ పవర్ వినియోగంలో మోదీ దౌత్యం ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రపంచ నాయకులతో చర్చలు లేదా సమావేశాలు జరిగినప్పుడు, ఆయన తరచుగా భారతదేశపు యోగా, ఆయుర్వేదం, వేదాలు, ఆధ్యాత్మిక విలువలు గురించి ప్రస్తావించడం ద్వారా, అధికారికతకు మించిన ఒక మానసిక, సాంస్కృతిక అనుబంధాన్ని పెంచుతారు. ఉదాహరణకు, ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విస్తృతంగా జరిపించడం ద్వారా, ఆయన సాంస్కృతిక బంధాలను దౌత్య సాధనంగా మార్చారు. ఇటువంటి చర్యలు నాయకుల మధ్య కేవలం రాజకీయ బంధాన్ని కాకుండా, మానవీయ విలువలతో కూడిన వ్యక్తిగత గౌరవాన్ని ఏర్పరుస్తాయి. ఈ లోతైన పరస్పర అవగాహన, అంతర్జాతీయ వేదికలపై భారతదేశం యొక్క ప్రతిపాదనలకు మరియు నిర్ణయాలకు గట్టి మద్దతు లభించేలా చేస్తుంది.

భారత ప్రధాని నరేంద్ర మోదీ అనుసరిస్తున్న 'మైత్రి దౌత్యం' యొక్క పతాక సన్నివేశంగా ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ఆత్మకథకు ముందుమాట రాయడం నిలుస్తుంది. ఇది కేవలం దౌత్య సంప్రదాయం కాకుండా, ప్రపంచ నాయకుల మధ్య ఏర్పడిన లోతైన వ్యక్తిగత విశ్వాసానికి, అంతర్జాతీయ సంబంధాలలో భారతదేశపు 'నారీ శక్తి' గౌరవానికి మరియు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి నిదర్శనం. అమెరికా, రష్యా, ఫ్రాన్స్ వంటి పెద్ద దేశాల నుండి, ఆఫ్రికా మరియు పసిఫిక్ దీవుల వంటి ప్రాంతీయ కూటములలోని చిన్న దేశాల వరకు, మోదీ తన 'వ్యక్తిత్వ ఆధారిత దౌత్యం' ద్వారా దేశాధినేతల మధ్య అధికారిక అడ్డంకులను తొలగించి, ఆత్మీయతను నెలకొల్పగలిగారు. ఈ అసాధారణమైన శైలి, భారతదేశపు జాతీయ ప్రయోజనాలను దృఢంగా సమర్థిస్తూనే, బహుళ ధ్రువ ప్రపంచంలో వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కాపాడుకోవడానికి దోహదపడింది. ఈ మైత్రి దౌత్యం ద్వారా, మోదీ భారతదేశాన్ని ఒక విశ్వసనీయమైన, శక్తివంతమైన మరియు మానవీయ విలువలతో కూడిన గ్లోబల్ లీడర్గా నిలబెట్టడంలో విజయం సాధించారు. ఫలితంగా, భారతదేశపు అంతర్జాతీయ ప్రభావం గణనీయంగా పెరిగి, భవిష్యత్తులో ప్రపంచ నిర్ణయాలలో భారత్కు మరింత ముఖ్యమైన స్థానం లభించబోతోంది.

# గిఫ్ట్ సిటీ... భారతదేశ ఆర్థిక భవిష్యత్తు!

- గుజరాత్ లోని గాంధీనగర్-అహ్మదాబాద్ మధ్య నిర్మితం
- అత్యాధునిక మౌలిక వసతులతో రూపుదిద్దుకుంటున్ననగరం
- ప్రపంచ ఆర్థిక పటంలో మన స్థానం మరింత పటిష్టం
- అంతర్జాతీయ ఆర్థిక కేంద్రాలకు పోటీగా ఎదగాలనే లక్ష్యం
- అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రం' గా ప్రపంచ గుర్తింపు

తేజస్విని
హైదరాబాద్

ప్రపంచ ఆర్థిక పటంలో భారతదేశం తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకునే దిశగా వేసిన అతి పెద్ద అడుగు గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్-సిటీ. గుజరాత్లోని గాంధీనగర్-అహ్మదాబాద్ మధ్య నిర్మితమవుతున్న ఈ అత్యాధునిక నగరం (స్మార్ట్ సిటీ), 'భారతదేశ మొట్టమొదటి అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రం' (ఐఎఫ్ఎస్సీ)గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. సింగపూర్, దుబాయ్, లండన్ వంటి అంతర్జాతీయ ఆర్థిక కేంద్రాలకు పోటీగా ఎదగాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ నగరం, దేశీయ ఆర్థిక వ్యవస్థకు ఒక ముఖ్యమైన మలుపు.

**గిఫ్ట్ సిటీ అంటే ఏమిటి? :** గిఫ్ట్ సిటీ అనేది ప్రధానంగా ఆర్థిక మరియు సాంకేతిక సేవలను అందించేందుకు ఉద్దేశించిన ఒక ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ఈజెడ్). అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రం (ఐఎఫ్ఎస్సీ): గిఫ్ట్ సిటీలో కీలకమైన విభాగం ఐఎఫ్ఎస్సీ. ఈ ప్రాంతం భారత్లోని ఇతర ప్రాంతాల కంటే భిన్నమైన, సరళమైన నియంత్రణ మరియు పన్ను విధానాలను కలిగి ఉంటుంది. ఇది 'విదేశీ అధికార పరిధి' (దీనిని విదేశీ మారక ద్రవ్య నియంత్రణ చట్టాల పరంగా భారతదేశం వెలుపల ఉన్న ప్రాంతంగా పరిగణిస్తారు) హోదాను కలిగి ఉంది. లావాదేవీల ద్రవ్యం: ఇక్కడ భారతీయ రూపాయి కాకుండా విదేశీ ద్రవ్యాలలో (ప్రధానంగా అమెరికన్ డాలర్) ఆర్థిక లావాదేవీలు జరుగుతాయి.ఇది వాణిజ్య, ఆర్థిక, నివాస మరియు సామాజిక మౌలిక వసతులను ఒకే చోట అనుసంధానించే విధంగా రూపొందించబడింది.దీనివల్ల నివాసితులుపని ప్రదేశానికి కాలినడకన వెళ్ళే వీలు కలుగుతుంది.

**ప్రాముఖ్యత:** గిఫ్ట్ సిటీ (గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్-సిటీ) భారతదేశ ఆర్థిక ఆశయాలకు ఒక చిహ్నం. గుజరాత్లోని గాంధీనగర్-అహ్మదాబాద్ మధ్య అత్యాధునిక మౌలిక వసతులతో రూపుదిద్దుకుంటున్న ఈ చురుకైన నగరం (స్మార్ట్ సిటీ), దేశంలోని మొట్టమొదటి అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రాన్ని (ఐఎఫ్ఎస్సీ) కలిగి ఉంది. ప్రపంచ ఆర్థిక పటంలో భారతదేశం తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి, అలాగే దేశీయ ఆర్థిక కార్యకలాపాలను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణం గా మార్చడానికి ఈ కేంద్రం ఒక వ్యూహాత్మక వేదికగా పనిచేస్తోంది. ఈ ప్రాజెక్టు యొక్క ప్రధాన లక్ష్యం, విదేశీ ఆర్థిక కేంద్రాలపై ఆధారపడటాన్ని తగ్గించి, ఆ కార్యకలాపాలను భారతదేశంలోనే నిర్వహించేలా చూడటం.గిఫ్ట్ సిటీ భారతదేశ ఆర్థిక ప్రగతికి అనేక విధాలుగా కీలకం.

**1)విదేశీ పెట్టుబడుల ఆకర్షణ :** గిఫ్ట్ సిటీ ప్రధాన లక్ష్యాలలో ఒకటి, భారతదేశ ఆర్థిక వ్యవస్థలోకి అంతర్జాతీయ పెట్టుబడులు సులువుగా ప్రవహించేందుకు ఒక సురక్షితమైన మరియు ఆకర్షణీయమైన వేదికను ఏర్పాటు చేయడం.విదేశీ ఆర్థిక సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఒక స్థిరమైన, పారదర్శకమైన, ప్రపంచ ప్రమాణాలకు అనుగుణమైన వాతావరణాన్ని కోరుకుంటాయి. గిఫ్ట్ సిటీలో, అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రం (ఐఎఫ్ఎస్సీ) ద్వారా ఒకే వేదిక కింద అన్ని ఆర్థిక నియంత్రణలను (బ్యాంకింగ్, భీమా, మూలధన మార్కెట్లు) నిర్వహించడం వల్ల, సంస్థలకు నియంత్రణ పరమైన స్పష్టత లభిస్తుంది. హెచ్ ఎస్ బి సి, జేపీ మోర్గాన్ వంటి అంతర్జాతీయ దిగ్గజ బ్యాంకులు, ప్రపంచ భీమా మరియు పునఃభీమా సంస్థలు, అలాగే అంతర్జాతీయ పెట్టుబడి నిధుల నిర్వహణ సంస్థ లు ఇక్కడ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడం, ఈ కేంద్రంపై అంతర్జాతీయ సమాజానికి ఉన్న విశ్వసనీయతను తెలియజేస్తుంది. ఈ విధంగా, విదేశీ ద్రవ్య మార్కెట్తో అనుసంధానంకావడానికి భదేశం ఒక బలమైన పునాదిని నిర్మిస్తోంది.

**2. విదేశాలకు తరలిపోకుండా నిరోధించడం (ఆన్షోరింగ్) :** భారతీయ కంపెనీలు తమ అంతర్జాతీయ అవసరాల కోసం విదేశీ ఆర్థిక కేంద్రాలపై ఆధారపడటం వలన దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగే నష్టాన్ని నివారించడమే ఈ అంశం యొక్క ప్రధాన ఉద్దేశం.పెద్ద భారతీయ కార్పొరేట్ సంస్థలు లేదా ధనవంతులైన వ్యక్తులు అంతర్జాతీయ రుణాలు తీసుకోవాలన్నా, విదేశీ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టాలన్నా లేదా సంక్లిష్టమైన వ్యుత్పన్నాల (డెరివేటివ్స్) వ్యాపారం చేయాలన్నా ఇంతకు ముందు సింగపూర్, దుబాయ్, మారిషస్ వంటి ఆర్థిక కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. ఈ కారణంగా, లావాదేవీల వల్ల వచ్చే లాభాలు మరియు విదేశీ మారక ద్రవ్యం ఆయాదేశాలకు తరలిపోయేవి. గిఫ్ట్ సిటీలో ఐఎఫ్ఎస్సీని ఏర్పాటు చేయడం ద్వారా, అదే విధమైన అంతర్జాతీయ నాణ్యత గల సేవలు, తక్కువ ఖర్చుతో మరియు సులువైన నియంత్రణలతో భారతదేశంలోనే లభిస్తున్నాయి. ఉదాహరణకు, విమానాలు మరియు ఓడలను అద్దెకు ఇచ్చే వ్యాపారాలు కూడా ఇప్పుడు గిఫ్ట్ సిటీలో జరుగుతున్నాయి. దీనివల్ల, దేశం యొక్క విదేశీ మారక నిల్వలు పటిష్టం అవుతాయి మరియు ఆర్థిక కార్యకలాపాలు దేశీయ ఆర్థిక వ్యవస్థకు దోహదపడతాయి. ఈ ప్రక్రియనే "ఆఫ్-షోరింగ్"కు బదులుగా "ఆన్-షోరింగ్" అంటారు.

**3. పన్ను-నియంత్రణ ప్రయోజనాలు** గిఫ్ట్ సిటీని అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా చేయడానికి భారతప్రభుత్వం ప్రత్యేకంగా అనేక ఆర్థికమరియు నియంత్రణ ప్రయోజనాలను కల్పించింది.ఈ ప్రయోజనాలు సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించడానికి ప్రోత్సాహకాలను ఇస్తాయి:

**1)ఆదాయపు పన్ను మినహాయింపు:** ఐఎఫ్ఎస్సీ యూనిట్లు తమ లాభాలపై పది సంవత్సరాల వరకు నూటికి నూరు శాతం ఆదాయపు పన్ను మినహాయింపును పొందడం అతిపెద్ద ప్రయోజనం. ఇది వారి లాభదాయకతను పెంచుతుంది.

**2)ప్రత్యేక పన్నుల నుంచి మినహాయింపు:** స్టాక్ మార్కెట్లలో



చేసే లావాదేవీలపై విధించే సెక్యూరిటీల లావాదేవీల పన్ను (ఎస్టీటీ) మరియు వస్తువుల లావాదేవీల పన్ను (సీటీటీ) వంటి వాటి నుంచి మినహాయింపు ఉండటం వల్ల వర్తక ఖర్చులు తగ్గుతాయి.

**3)జీఎస్టీ మినహాయింపు:** ఐఎఫ్ఎస్సీ యూనిట్లకు లభించే సేవలు మరియు ఐఎఫ్ఎస్సీలో జరిగే విదేశీ ద్రవ్య లావాదేవీలపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) ఉండదు. ఇది అంతర్జాతీయ వ్యాపారానికి చాలా అనుకూలమైన వాతావరణం.

**4)సులభమైన అనుమతులు:** వివిధ ప్రభుత్వ విభాగాలు, నియంత్రణ సంస్థల నుండి వేర్వేరుగా అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేకుండా, ఒకే కేంద్రం (సింగిల్ విండో) ద్వారా అన్ని అనుమతులు లభించే విధానం వల్ల వ్యాపారం ప్రారంభించడం మరియు నిర్వహించడం సులభతరం అవుతుంది. ఈ సరళీకృత నియంత్రణ వ్యవస్థ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (వ్యాపారం చేయడంలో సులువు) ను మెరుగుపరుస్తుంది.

**గిఫ్ట్ సిటీ ప్రభావం :** గుజరాత్లోని గిఫ్ట్ సిటీ కేవలం ఒక మౌలిక వసతుల కేంద్రం కాదుబీ ఇది భారతదేశ ఆర్థిక వృద్ధి మరియు సాంకేతిక నైపుణ్యం కోసం ఏర్పాటు చేయబడిన ఒక అత్యాధునిక వేదిక. అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రాన్ని (ఐఎఫ్ఎస్సీ) తనలో ఇముడ్చుకున్న ఈ నగరం, దేశీయ ఆర్థిక వ్యవస్థపై బహుముఖ ప్రభావాన్ని చూపుతోంది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, ఇది దేశీయ వృద్ధికి, ఉద్యోగాల కల్పనకు మరియు కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకోవడానికి ఒక కీలకమైన చోదక శక్తిగా పనిచేస్తోంది.

**1. ఉద్యోగ, నైపుణ్యాల కల్పన :** గిఫ్ట్ సిటీ దేశీయంగా ఉపాధి అవకాశాల విస్తరణకు మరియు మానవ వనరుల అభివృద్ధికి బలమైన పునాది వేస్తోంది. ఇది బ్యాంకింగ్, భీమా, మూలధన మార్కెట్లు, ఫండ్ నిర్వహణ మరియు ఐటి/ఐటి ఈఎస్ వంటి వివిధ రంగాలలో వేలాది మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు కల్పిస్తోంది. దీనికి తోడు, ఈ నగరం చుట్టూ అభివృద్ధి చెందుతున్న నివాస వసతులు, సేవా రంగాలు మరియు అనుబంధ వ్యాపారాల ద్వారా పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించడం వలన, దేశీయ ఉద్యోగులకు ప్రపంచ స్థాయి పని పద్ధతులు, అధునాతన ఆర్థిక సాంకేతికత మరియు విదేశీ కరెన్సీ లావాదేవీల వంటి ప్రత్యేక నైపుణ్యాలను నేర్చుకునే అవకాశం లభిస్తుంది. ఈ విధంగా, గిఫ్ట్ సిటీ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిపుణులైన శ్రామిక శక్తిని తయారు చేస్తోంది.

**2. ఫిన్టెక్ ,సాంకేతిక కేంద్రం :** గిఫ్ట్ సిటీ భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మగా మారబోతున్న ఫిన్టెక్ (ఆర్థిక సాంకేతికత) రంగానికి ఒక శక్తివంతమైన కేంద్రంగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న డిజిటల్ ఆర్థిక విప్లవాన్ని అందిపుచ్చుకోవడానికి, గిఫ్ట్ సిటీ ఒక ప్రత్యేకమైన సాంకేతిక అనుకూల వాతావరణాన్ని సృష్టించింది. అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రాల అథారిటీ (ఐఎఫ్ఎస్సీఏ) ఇక్కడ ఫిన్టెక్ కొత్త వ్యాపారాలు (స్టార్టప్లు) తమ వినూత్న ఉత్పత్తులను మరియు సేవలను వాస్తవ మార్కెట్ వాతావరణంలో, నియంత్రణల పరిధిలో, సురక్షితంగా పరీక్షించుకోవడానికి వీలుగా "సండ్బాక్సను" (సాంకేతిక ప్రయోగశాలలను) ఏర్పాటు చేసింది. ఈ సౌకర్యం బ్లాక్చెయిన్ మరియు కృత్రిమ మేధస్సు (ఏఐ) వంటి అత్యాధునిక సాంకేతికతలను ఆర్థిక సేవల్లో వినియోగించడానికి ప్రోత్సాహాన్ని ఇస్తుంది, తద్వారా భారతీయ ఫిన్టెక్ సంస్థలు కేవలం దేశీయంగానే కాకుండా, అంతర్జాతీయంగానూ తమ సేవలను విస్తరించడానికి మార్గం సుగమమవుతుంది.

**3. అంతర్జాతీయ గుర్తింపు :** గిఫ్ట్ సిటీ భారతదేశ ఆర్థిక శక్తిని ప్రపంచ వేదికపై బలంగా ప్రదర్శిస్తూ, అంతర్జాతీయ ఆర్థిక రంగంలో దేశానికి ఒక ప్రత్యేక గుర్తింపు తెస్తోంది. ఇక్కడ ఇప్పటికే ముప్పైకి పైగా ప్రముఖ అంతర్జాతీయ బ్యాంకులు మరియు భీమా సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. ముఖ్యంగా, భారతదేశంలోని అతిపెద్ద స్టాక్ మార్పిడి కేంద్రాలైన ఎన్ఎస్ఈ మరియు బీఎస్ఈ యొక్క అంతర్జాతీయ విభాగాలు ఇక్కడ ఉన్నాయి, ఇవి విదేశీ ద్రవ్యాలలో రోజుకు కోట్ల డాలర్ల విలువైన లావాదేవీలను సులభతరం చేస్తున్నాయి. దీనికి తోడు, ప్రపంచ వాణిజ్యంలో అత్యంత కీలకమైన అంతర్జాతీయ బులియన్ ఎక్స్ఛేంజ్ను ఇక్కడే స్థాపించడం జరిగింది, ఇది బంగారం మరియు వెండి వంటి బంగారు నిల్వల ధరలను నిర్ణయించడంలో భారతదేశం యొక్క ప్రభావాన్ని పెంచుతుంది. ఈ మొత్తం పరిణామం దేశ ఆర్థిక నిర్వహణకు అంతర్జాతీయ స్థాయిలో విశ్వసనీయ తను మరియు ప్రామాణికతను తెచ్చిపెడుతుంది.

**4. వినూత్న ఆర్థిక సేవలు :** సాంప్రదాయ సేవలకు మించి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అవసరమైన అనేక అధునాతన సేవలను అందించడంలో గిఫ్ట్ సిటీ ముందుంది. భారతదేశంలో అపారమైన అవకాశాలున్న విమానాలు మరియు నౌకల లీజింగ్ (అద్దెకు ఇచ్చే) వ్యాపారాన్ని గిఫ్ట్ సిటీలో ప్రారంభించడం ఒక ముఖ్యమైన ఘట్టం. గతంలో, ఈ లావాదేవీలన్నీ విదేశీ అధికార పరిధిలోనే జరిగేవి. ఇప్పుడు, దేశీయ సంస్థలు తమ విమానాలు, నౌకలను ఇక్కడ రిజిస్టర్ చేసి లీజింగ్ను ప్రారంభించవచ్చు. అలాగే, అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన ట్రేడ్ ఫైనాన్స్ (వాణిజ్య రుణాలు) మరియు అంతర్జాతీయ మార్కెట్లలో ప్రమాదాలను తగ్గించుకోవడానికి అవసరమైన ద్రవ్య ఉత్పన్నాల వర్తకం వంటి అధునాతన సేవలను ఇక్కడ సులభంగా అందించడం జరుగుతుంది. ఈ వినూత్న సేవలు భారతీయ కంపెనీలకు అంతర్జాతీయ మార్కెట్లలో మరింత పోటీతత్వాన్ని సాధించడానికి మరియు సురక్షితంగా వ్యాపారం నిర్వహించడానికి సహాయపడతాయి.

గిఫ్ట్ సిటీ అనేది కేవలం ఒక భవన నిర్మాణ ప్రాజెక్టుగా చూడకుండా, నూతన భారతదేశ ఆర్థిక దార్శనికతకు ప్రతీకగా పరిగణించాలి. ఇది ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగాలనే భారతదేశ ఆశయానికి ఒక వ్యూహాత్మక స్థావరం. సరళమైన నియంత్రణలు, అత్యాధునిక మౌలిక వసతులు మరియు గణనీయమైన పన్ను రాయితీలతో, ఈ నగరం రాబోయే దశాబ్దాలలో భారత ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించనుంది. గిఫ్ట్ సిటీ విజయవంతం కావడం వల్ల విదేశీ పెట్టుబడులు పెరగడం, ఉద్యోగ అవకాశాలు వృద్ధి చెందడం, ఫిన్టెక్ ఇన్నోవేషన్ పెరగడం మరియు విదేశీ మారక ద్రవ్యం దేశంలోనే నిలవడం వంటి బహుముఖ ప్రయోజనాలు లభిస్తాయి. ఇది ముంబై యొక్క సాంప్రదాయ ఆర్థిక శక్తికి సమాంతరంగా మరియు అనుబంధంగా అభివృద్ధి చెందుతూ, యావత్ భారతదేశ ఆర్థిక ప్రగతికి, ప్రపంచంతో దేశ ఆర్థిక అనుసంధానానికి ఒక శక్తివంతమైన వేదికగా మారుతోంది.

# ఓవైపు హెచ్ -1బీ వీసా రగడ-మరోవైపు బతుకమ్మ వేడుకలు

- అమెరికాలో విభిన్న పరిస్థితులు నెలకొన్నాయి
- సొంత దేశానికి ప్రయోజనాలంటూ ట్రంప్ పొంతన లేని నిర్ణయాలు
- ఆర్థికంగా అప్పుల భారం పెరిగే అవకాశాలున్నా వెనుదిరగని అమెరికా అధినేత
- వ్యవస్థలతో తెచ్చిన మార్పులు ఏమేరకు ప్రయోజనం చేకూరుస్తుందో చెప్పలేని తీరు
- ఆర్థిక సామ్రాజ్యవాదాన్ని విస్తరించుకోవడానికి అహంకార పూరిత అడుగులు

మేరుగు రాజయ్య
-9441440791.

ఆర్థిక సామ్రాజ్యవాదాన్ని విస్తరించుకోవడానికి అహంకార పూరిత అడుగులు ప్రభుత్వం నుండిప్రైవేటు రంగానికి మార్చే ఆర్థిక నియంత్రణ నమూనాకు ,"నయా ఉదారవాదానికి/నియోలిబరిజానికి ఆద్యులు మార్గరేట్ థాచర్, రోనాల్డ్ రీగన్ లు. అమెరికా, బ్రిటన్ దేశాలు ప్రపంచీకరణ, సరళీకరణ పెట్టుబడిదారీ వ్యవస్థలతో తెచ్చిన మార్పులు ఆయా దేశాల్లోని మెజారిటీ ప్రజలకు ప్రయోజనం కలిగించలేదు.నాడు ప్రపంచీకరణ దేశాలు తమ ఉత్పత్తులను పెంచు కోవడానికి, మార్కెట్ గుత్తాధిపత్యంతో ఆర్థిక సామ్రాజ్యవాదాన్ని విస్తరించుకోవడానికి నైపుణ్యం కలిగిన వలస ఉద్యోగులను రారమ్మని పిలిచిన గ్లోబలైజేషనే నేడు వీసా రుసుం పెంచుకోవడం ద్వారా మరింత ఆదాయాన్ని పెంచుకోవాలని యోచిస్తున్నారు.అలాగే దేశీయ నిరుద్యోగఅసంతృప్తిని చల్లార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగమే అమెరికా ఇండియన్స్/తెలుగు అమెరికన్స్,యితర దేశాల నుండి వచ్చే వలసలపైన హెచ్ 1బీ వీసా రుసుం పెంచడానికి, నివాస కాలపరిమిత ఆంక్షలను కఠినతరం చేయడానికి ప్రణాళిక చేస్తున్నారు.

అమెరికా అంటేనే విభిన్న దేశాల, సాంస్కృతుల జనావాసాలతో,సాంకేతికతలతో వర్ధిల్లుతున్న దేశం.జెనోవా ఇటలీ దేశానికి చెందిన అన్వేషకుడు,నావికుడు "క్రిస్టోఫర్ కొలంబస్"కాథలిక్ చక్రవర్తుల(స్పెయిన్ రాజులు)పురమాయింపుతో, ఆసియా కు పశ్చిమ మార్గాన్ని కనుగొనడానికి మూడు నౌకలలో 1492 ఆగస్ట్ 3న స్పెయి న్ నుండి అట్లాంటా సముద్రం మీదుగా బయలు దేరారు.రెండు నెలల ప్రయాణ అనంతరం అక్టోబర్ 12 న అమెరికాకు చేరుకున్నారు.అప్పటికే అక్కడ ఆదిమ గిరిజన తెగలు ఉన్నారు.వీరి పూర్వీకులు కొన్ని వేల సంవత్సరాల క్రితం ఆసియా నుండి అమెరికాకు వచ్చి చేరారని(బహుశా అలాస్కా ఆసియాతో కలిపి ఒకే భూ భాగంగా ఉండేదని మానవ శాస్త్ర పరిశోధనలలో తేలింది.)చరిత్ర చెపుతోంది.ఉత్తరఅమెరికన్లలోనిఆదిమవాసులు చెరోకీ,మాయా/యూకాటెక్, ఆజ్టెక్, నవాజో, స్యూ తెగల పేర్లే భాషలకు వర్తించాయంటారు. ప్రస్తుత అంచనాల ప్రకారం వీరు అమెరికా, కెనడాలో కలిపి దాదాపు 30 లక్షల మంది ఉంటారనే అంచనా ఉంది. అయితే కొలంబస్ చేరుకున్న అమెరికాను భారత దేశంగా, ఇక్కడి ఆదివాసీలను భారతీయులుగా భావించి పశ్చిమ ఇండియా అని,రెడ్ ఇండియన్స్" ,ఎర్ర భారతీయులని చెప్పాడు.కొలంబస్ అన్వేషణ ఫలితంగా యూరోపియన్లు అమెరికాలో అడుగుపెట్టారు. బ్రిటిష్ వారు,స్పెయిన్ వారు,ఫ్రెంచ్ వారు కలిసి 15వ, శతాబ్దం నుండి 19వ, శతాబ్దం లోపల అమెరికా భూభాగామంతా వ్యాపించారు.అప్పటికే ఉన్న రెడ్ ఇండియన్స్ /ఆదిమ తెగల మీద ఆధిపత్యం సాధించారు.1607 లో మొదటి శాశ్వత జేమ్స్ టౌన్ స్థాపించబడింది.దాదాపు 167 సంవత్సరాలు బ్రిటిష్ /యునైటెడ్ కింగ్ డమ్ వలస పాలనను సాగించింది. చివరకు వలసపాలన అవలంబించిన నియంతృత్వమే మెడకు చుట్టు కుంది .ప్రజలను నుండి అధిక పన్నుల వసూలుకు తలపడింది.బోస్టన్ లో సైనిక చర్యతో ఊచకోతకు పాల్పడింది.దానితో వలసపాలనకు వ్యతిరేకంగా లెక్సింగ్టన్, కాన్కార్డ్ యుద్ధాలు జరిగాయి.1775 ఏప్రిల్ 19న వలసవాద మిలీషియాలు బ్రిటిష్ దళాలతో ఘర్షణకు దిగాయి.సరటోగా యుద్ధంలో నిర్ణయాత్మక విజయం వరించింది.అమెరికా పెట్రియాట్ దళాలు కాంటినెంటల్ ఆర్మీగా వ్యవస్థీకృతమై జార్జ్ వాషింగ్టన్ నేతృత్వంలో బ్రిటిష్ సైన్యాన్ని ఓడించాయి.ఈ యుద్ధాలు ఉత్తర అమెరికా, కరేబియన్, అంట్లాటిక్ మహా సముద్రంలో జరిగింది.అలాగే ఆంగ్లో ఫ్రెంచ్, ఆంగ్లో స్పానిష్ తో జరిగిన యుద్ధాలతో బ్రిటన్ కోలుకోలేని దెబ్బతింది. దానితో థామస్ జెఫర్సన్ రూపొందించిన అమెరికా స్వాతంత్ర్యాన్ని కాంటినెంటల్



కాంగ్రెస్ అధికారికంగా 1776 జూలై 4న అధికారికంగా ఆమోదించబడిం ది. అమెరికా 13 రాష్ట్రాల నుండి బ్రిటిష్ దళాలను ఉపసంహరించుకునే ఒప్పందంపై 1782 నవంబర్ 30న బ్రిటన్, ఫ్రాన్స్ లు సంతకాలు చేశాయి.అప్పుడు ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి వెర్జెన్నెస్ శాంతి చర్చలకు కృషి చేశాడు.దానితో మరల 1783 జన వరి 20 న ఫ్రాన్స్ గ్రేట్ బ్రిటన్ తో శాంతి ఒప్పందాలపై సంతకాలు చేసింది. చివరగా పారిస్ లో కింగ్ జార్జ్ -3 మరియు గ్రేట్ బ్రిటన్ యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా 1783 సెప్టెంబర్ 3న ఒప్పంద సంతకాలు చేశారు.దీనికి పారిస్ ఒప్పందంగా పేరు స్థిరమైంది.ఉత్తర అమెరికా 13 రాష్ట్రాల భౌగోళిక సార్వభౌమ సంయుక్త రాష్ట్రాల అమెరికాగా విశ్వవ్యాప్తమైంది.ఇప్పుడు 50 రాష్ట్రాల యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాగా వర్ధిల్లుతుంది. ప్రపంచంలో దాదాపు ప్రతి దేశం నుండి వలసలు వచ్చి అమెరికాలో జీవిస్తు న్నారు. 1840 నుండి 1889 వరకు దాదాపు 90 శాతం వలసదారులు యూరప్ నుండి వచ్చారు. వీరిలో దాదాపు 70 శాతం మంది జర్మనీ,బ్రిటన్, ఐర్లాండ్ నుండి వచ్చారు. 18 90 నుండి 1919 వరకు 90 శాతం మంది యూరప్ నుండి వచ్చా రు.

వీరి లో ఇటలీ, ఆస్ట్రియా, హంగేరి,రష్యా, పోలాండ్ వారు ఉన్నారు.1965 నుండి లాటిన్ అమెరికా, మెక్సికో,ఆసియా చైనా,భారత్,పిలిప్పీన్స్ మొదలైన దేశాల నుండి వలస వచ్చారు.2023 నాటి లెక్కల ప్రకారం అమెరికాలోని విదేశీ జనాభాలో అనధికార వలసదారులు 27 శాతం,14.0 మిలియన్ల మంది, చట్టబద్ధమైన వలసదారులు 37.8 మిలియన్లు 73 శాతం మంది, తాత్కాలిక చట్టబద్ధమైన నివాసి తులు 2.1 మిలియన్ లు,4 శాతం మంది. అమెరికాలో జన్మించిన విదేశీయుల జనాభా 51.8 మిలియన్ల మంది ఉన్నారు.2025 జూన్ నాటికి వలసదారులు దాదాపు 51.9 మిలియన్ల మంది నివసిస్తున్నారని "ప్యూ రీసె ర్చ్ సెంటర్ నివేదిక పేర్కొంది."నాసా"(నేషనల్ ఏరో నాటిక్స్ అండ్ స్పేస్ అడ్మిని స్ట్రేషన్) వర్క్ ఫోర్స్ గణాంకాల్లో ఆసియా అమెరికన్స్, పసిఫిక్ ద్వీప వాసులు 7 నుండి 8 శాతం మంది నాసాలో పని చేస్తున్నారు.అందులో భారతీయులు సగం మంది ఉంటారని అంచనా ఉంది. కల్పనా చావ్లా ఉంది. "అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ పిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్" (ఏపిఐ) నివేదిక ప్రకారం వన్ మిలి యన్ అమెరికా వైద్యులలో 5 శాతం మంది ఇండియన్ అమెరికన్స్ ఉన్నారు. వర్క్ ఫోర్స్ 2019 నివేదిక ప్రకారం "సైన్స్ టెక్నాలజీ ఇంజినీరింగ్ అండ్ మాథ్స్ (ఎస్టిఇఎం)రంగాలలో 28.9 శాతం మంది భారతీయులు ఉన్నారు. భారతీయ అమెరికన్స్ ఉన్నత స్థాయి బ్యాచిలర్ డిగ్రీ అంత కంటే ఎక్కువ . విద్యార్హతలు కలిగిన వారు 78 శాతం ఉన్నారు. ఇక తెలుగు అమెరికన్స్ 2024 లెక్కల ప్రకారం దాదాపు 1.23 మిలియన్ల మంది (12.3 లక్షలు) ఉన్నారు.సెంటర్ ఫర్ ఇమ్మి గ్రేషన్ స్టడీస్ వారి 2018. నాటి భాష నివేదికలో తెలుగు భాష వాడకం 2010 నుండి 2017 నాటికి 86 శాతం పెరిగిందని తెలిపింది.అమెరికాలో ఎక్కువ మంది మాట్లాడే విదేశీ భాషలలో హిందీ,గుజరాత్,తెలుగు మాట్లాడే వారు ఉన్నారని పేర్కొంది.హైదరాబాద్ లోని అమెరికా కాన్సులేట్ 2023 లెక్కల ప్రకారం భారతీయ విద్యార్థులలో తెలుగు విద్యార్థులు 56శాతం ఉన్నారని పేర్కొం ది.అంతర్జాతీయ విద్యార్థులసంఖ్యను భారత్, చైనా అధిగమించారని తెలిపింది. అమెరికాలో దాదాపు 3,30,000 మంది భారతీయ విద్యార్థులు చదువు చున్నారు. ఇలా సకల దేశ ప్రజలకు నిలయమైన అమెరికా సాంకేతికత, ఆర్థిక అభివృద్ధిలో అక్కడ నివసించుచున్న అన్నీ దేశాలప్రజల కృషి ఉంది.అయినప్పటికీ అమెరికా అధ్యక్షుడు "డొనాల్డ్ జాన్ ట్రంప్"హెచ్ - 1బి వీసా రుసుం పెంచడం తో సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2025 బతుకమ్మ పండుగ వేడుకలను ఉద్దేశించి అమెరికా రాష్ట్ర గవర్నర్లు ఎటువంటి సందేశాలను ఇవ్వలేదు. కాని గతంలో అమెరికా నార్త్ కరోలినాలోని ""షార్లెట్ నగరంలో""బతుకమ్మ పండుగకు అధికారకమైన గుర్తింపునిచ్చారు. తెలుగుమాట్లాడే సమాజం వైద్యం, ఇంజినీరింగ్ రాజకీయాలు, న్యాయపరంగా నార్త్ కరోలినాపురోగతిలో భాగస్వామ్యం అవుచున్నారని శ్లాఘించారు. అలాగే తెలుగు ప్రజలం దరూ వైభవోపేతంగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను గుర్తించిన""షార్లెట్ నగర మేయర్ వి .అలెగ్జాండర్ వైల్స్,నార్త్ కరోలినా గవర్నర్ రాయ్ కూపర్ లు ""తెలంగాణ హెరి టేజ్ వీక్"/వారసత్వ వారంగా అధికారికంగా ""ప్రకటించారు.

బతుకమ్మ పండు గను భూమి,నీరు,చెట్లు,మొక్కలు, ప్రకృతిని మానవులు పంచుకునే స్వాభావిక సంబంధానికి సంబంధించిన వేడుకగా కూడా కొనియాడారు.జార్జియా గవర్నర్ బ్రియాన్ పి.కెంప్ మానవులు పంచుకునే స్వాభావిక సంబందాన్నికాలానుగుణ పువ్వులతో ఆనందం,ఉల్లాసంతో కూడిన మహిళల జానపద నృత్యాలు, కుటుం బాల సమేతంగా నిండుగా జరుపుకునే పండుగ అని కొనియాడారు. అమెరికాలో అత్యంత శక్తివంతమైన భారతీయ సాంస్కృతిక వేడుకలలో ఒకటిగా బతుకమ్మ పండుగకు గుర్తింపు ఉంది.ఆంగ్లంలో బతుకమ్మను "మదర్ గాడెస్ కమ్ అలైవ్" అని గౌరవిస్తారు.తెలంగాణమహిళలు గౌరీ(పార్వతి రూపం) దేవతను గౌరవించడానికి మానవులు,ప్రకృతి మధ్య ఉన్న బంధాన్ని కొనసాగించే పండుగగా భావి స్తారు. ఈ 2025 బతుకమ్మ వేడుకలను సెప్టెంబర్ వీకెండ్ సెల వులు శని, ఆది వారాల్లో 27,28 తేదీలలో "అమెరికన్స్ తెలుగు అసోసియేషన్ (ఎటిఎ), "గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (జిటిఎ),తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం(టిడిఎఫ్) ,గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ మొదలగు తెలుగు అమెరి కన్స్ అసోసియే షన్ ల ఆధ్వర్యంలో అమెరికాలోని తెలుగు ప్రజలు నివసించే రాష్ట్రాలలో బతుక మ్మ వేడుకలు ఘనంగా జరపుకున్నారు..మిస్సోరి స్టేట్ సెయింట్ లూయిస్ పట్ట ణం బ్రోమెసలిక్ పార్క్ లో ఆదివారం రోజున "" తెలంగాణ ఫ్లవర్ ఫెస్ట్ వెల్ కమిటీ"" ఆధ్వర్యంలో కూడా సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# బిజినెస్

## తనిష్క్ మియా 'మనిఫెస్ట్' సంచికతో ఉత్సవ శోభను మెరిపించండి



తనిష్క్ మియా 'మనిఫెస్ట్' సంచికతో ఉత్సవ శోభను మెరిపించండి ఉత్సవ కాలాన్ని పురస్కరించుకుని, ప్రముఖ ఆభరణాల బ్రాండ్ మియా బై తనిష్క్ తన నూతన కలెక్షన్ 'మనిఫెస్ట్'ను విడుదల చేసింది. ఈ సేకరణ ఆధునిక భారత యువత ఆత్మవిశ్వాసం, ఐశ్వర్యాన్ని వ్యక్తీకరించే ఆకృతుల నుండి ప్రేరణ పొంది రూపొందించబడింది. ఇందులో ప్యాలెస్ ఆర్చులు, స్పైర్లు, పద్మ పుష్పం వంటి సంప్రదాయ ఆకృతుల ఆధునిక రూపాలు ఉన్నాయి. ఈ ఆభరణాలు బంగారం, సహజ వజ్రాలు, ముత్యాలు, రంగురంగుల సఫైర్లు, గ్రీన్ అవెంచురిన్ వంటి విలువైన రత్నాలతో రూపొందించబడ్డాయి. ప్రతి మహిళ రోజూ ఎంతో విలువైనదని గుర్తు చేసేలా ఈ ఆభరణాలు రూపొందించబడ్డాయి. వీటిలోని డిజైన్లు సంప్రదాయం, ఆధునికతకు మేళవింపుగా ఉంటూ, పండుగ వేళల్లో సాంప్రదాయ నిండిన అందాన్ని, సాధారణ దినాల్లో నూతనతను అందిస్తాయి. ఈ కలెక్షన్లో ప్రతి ఆభరణం ప్రత్యేకతను కలిగి ఉండగా, ప్యాలెస్ ఆర్చ్ ఆకార పెండెంట్లు, ఆధునిక శైలి చోకర్లు, నవరత్న హారాలు, రింగులు వంటి ఎన్నో మోడల్స్ ఉన్నాయి. పద్మం పవిత్రతను, స్పైర్ వృద్ధిని సూచిస్తుండగా, నవరత్నాలు గ్రహ శాంతి, ఐశ్వర్యాన్ని ప్రదర్శిస్తాయి. గ్రీన్ అవెంచురిన్తో 'సాఫ్ సెట్టింగ్' పేరుతో రాజకీయ సెస్ల నుంచి ప్రేరణ పొందిన విమాన్య శైలిని మొదటిసారి పరిచయం చేశారు. ఇవి మహిళలు తమ లక్ష్యాలను, ఆకాంక్షలను ప్రతిబింబించుకునేలా ఉండే ఆత్మవిశ్వాసం కలిగించే ఆభరణాలుగా రూపుదిద్దుకున్నాయి. ఈ కలెక్షన్ రోజువారీగా ధరించదగ్గ తేలికపాటి నగలతో పాటు, ప్రత్యేక సందర్భాల్లో మెరిపించే విలాసవంతమైన ఆభరణాలను కలిగి ఉంది. దీపావళి, నవరాత్రి వంటి ఉత్సవాలకు సరిపోయేలా సిల్వర్ నగలతో కూడిన ప్రత్యేక సేకరణ కూడా అందుబాటులో ఉంది. సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 23 వరకు మియా మేకింగ్ ఛార్జీలపై ఆకర్షణీయమైన రాయితీలు అందిస్తోంది ం వజ్ర నగలపై 100% వరకు మేకింగ్ ఛార్జీల మాఫీ, సాధారణ బంగారం, కలర్డ్ స్టోన్ నగలపై 20% వరకు మేకింగ్ ఛార్జీ తగ్గింపులు లభిస్తున్నాయి. ఈ సందర్భంగా మియా బ్రాండ్ హెడ్ శ్రీమతి శ్యామల రమణన్ మాట్లాడుతూ, "మనిఫెస్ట్ సేకరణ కేవలం నగల సమాహారం కాదు, ఇది ప్రతి మహిళ తన ప్రత్యేకతను వెలిగించే ఓ ఉపకరణం.

### మెడికాప్ హెల్త్‌కేర్ లిమిటెడ్ డీఆర్పీ హెచ్‌పీ ఎస్ఈబీఐకి దాఖలు

MEDICAP Healthcare Limited

మెడికాప్ హెల్త్‌కేర్ లిమిటెడ్ తమ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి దాఖలు చేసింది. ఈ సంస్థ ఔషధ ప్యాకేజింగ్ రంగంలో ప్రముఖంగా ఉంది, ముఖ్యంగా యూరో హెడ్ క్యాప్స్ మరియు బాటిల్ ప్రీఫార్మ్స్ తయారీలో నిపుణత కలిగింది. 2025 ఆర్థిక సంవత్సరానికి 80.02% ఆదాయం దేశీయ అమ్మకాల నుండి, 19.98% విదేశీ మార్కెట్ల నుండి వచ్చింది. ప్రపంచ యూరో హెడ్ క్యాప్స్ మార్కెట్లో 1.4% వాటా, భారత మార్కెట్లో 40% పైగా వాటాను కంపెనీ కలిగి ఉంది. కంపెనీ ₹240 కోట్ల విలువైన ఐపీఓ ద్వారా నిధులు సమీకరించాలనుకుంటోంది. ఈ నిధులను యంత్రాలు కొనుగోలు, అప్పులు చెల్లింపు, అనుబంధ సంస్థలో పెట్టుబడి మరియు సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనుంది. ఈ జారీకి ఏకైక బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఆర్యమాన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ఉంది.

## వైభవంగా కెఐఐటి స్నాతకోత్సవం

**గ్రాడ్యుయేట్లకు నోబెల్ గ్రహీతలు స్ఫూర్తి**



కెఐఐటి డీమ్డ్ యూనివర్సిటీ 21వ వార్షిక స్నాతకోత్సవం ఆదివారం ముగిసింది, 7,235 మంది బ్యాచిలర్స్, 2,034 మంది మాస్టర్స్ మరియు 195 మంది పిహెచ్.డి. డిగ్రీలతో సహా 9,464 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం జరిగింది. విశ్వవిద్యాలయ చరిత్రలో మొదటిసారిగా పెద్ద సంఖ్యలో గ్రాడ్యుయేషన్ విద్యార్థులు మరియు వారి కుటుంబాలకు వసతి కల్పించడానికి ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు జరిగింది. శ్రీలంక నుండి నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ మోహన్ మునసింఘే ట్యునీషియా నుండి నోబెల్ శాంతి బహుమతి గ్రహీత హెచ్.ఇ. వీడాడ్ బౌచామౌయి మరియు అంతర్జాతీయ న్యాయస్థానం న్యాయమూర్తి మరియు మాజీ అధ్యక్షుడు డాక్టర్ జస్టిస్ అబ్దుల్కావి అహ్మద్ యూసుఫ్ వంటి ప్రముఖ వ్యక్తులు ఈ స్నాతకోత్సవానికి హాజరయ్యారు. గౌరవ డాక్టరేట్ డిగ్రీలను (ఆనరిస్ కాసా) గ్యాంబియా రిపబ్లిక్ రెక్టర్ మరియు కాంగ్రెస్ సభ్యుడు డాక్టర్ ఫిడేల్ రేయస్ లీ వేక్‌ఫీల్డ్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు గ్లోబల్ హ్యుమానిటేరియన్ అడ్వకేట్ డాక్టర్ హబాజిత్ భోరాకివాలా జర్మనీలోని ఆర్థోపెడిక్స్ మెర్క్ చైర్మన్ సారోల్ ఎల్లాండ్ గ్రూప్ వ్యవస్థాపక చైర్మన్ సనోతోష్ హోస్మత్ కాంటినెంటల్ సక్సెస్ రివ్యూ చైర్మన్ %ఁ% ఎడిటర్ ఎస్. కె. సచ్దేవ, బియొండ్ బౌమయాలకు ప్రదానం చేశారు.

### యూపీఐ కతార్‌లో అందుబాటులోకి - కతార్ డ్యూటీ ఫ్రీ తొలి వ్యాపారి

NPCI INTERNATIONAL

ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ (ఎన్ఐపీఎల్) మరియు కతార్ నేషనల్ బ్యాంక్ (క్యూఎన్‌బీ) భాగస్వామ్యంతో కతార్ దేశమంతటా యూపీఐ చెల్లింపులు ప్రారంభించాయి. నెట్‌వర్క్ ఇంటర్నేషనల్ పేమెంట్ సొల్యూషన్స్ ఆధారంగా, క్యూఆర్ కోడ్ ఆధారిత యూపీఐ చెల్లింపులు ఇప్పుడు కతార్‌లోని పాయింట్-ఆఫ్-సేల్ టెర్మినల్స్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. కతార్ డ్యూటీ ఫ్రీ యూపీఐ ప్రారంభించిన తొలి వ్యాపారిగా నిలిచింది. కతార్‌కి ప్రయాణించే భారతీయులు ఇకనుండి నగదు అవసరం లేకుండానే, ముఖ్య పర్యాటక ప్రాంతాలు మరియు షాపింగ్ కేంద్రాల్లో సులభంగా యూపీఐ ద్వారా చెల్లింపులు చేయవచ్చు. ఈ వ్యవస్థ వ్యాపారాల లావాదేవీలను పెంచుతూ, రిటైల్, పర్యాటక రంగాలకు తోడ్పడనుంది. యూపీఐ అంగీకారం భారతీయ డిజిటల్ చెల్లింపుల సామర్థ్యాన్ని అంతర్జాతీయంగా విస్తరించడమే కాకుండా, దేశాల మధ్య చెల్లింపులను సులభతరం చేస్తోంది.

### వోల్టాస్ బెకో పండుగ సీజన్ కోసం దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రచారం

VOLTAS

వోల్టాస్ బెకో, ప్రముఖ గృహోపకరణాల బ్రాండ్, సెప్టెంబర్ 28, 2025 నుండి దేశవ్యాప్తంగా పండుగ కాలం ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించింది. పండుగల సమయంలో వినియోగదారుల డిమాండ్ పెరిగే తరుణాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రచారం చేపట్టబడింది. రిఫ్రిజిరేటర్లు హార్వెస్ట్‌ఫ్రెష్™ సాంకేతికత, వాషింగ్ మెషీన్లలో ప్రోక్యూలార్™ వంటి ఆధునిక ఫీచర్లతో కూడిన ఉత్పత్తులపై ఆకర్షణీయమైన ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. టీవీ, డిజిటల్, సోషల్ మీడియా, యూట్యూబ్, ఓటీటీ, జియోహాట్‌స్టార్ లాంటి ప్లాట్‌ఫార్మ్‌లపై ప్రచారంతో పాటు, ఢిల్లీ, ముంబై, అహ్మదాబాద్ వంటి నగరాల్లో భౌతికంగా కూడా ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఆసియా కప్, బిగ్ బాస్, కేబీసీ వంటి పాపులర్ షోలను ఉపయోగించి బ్రాండ్ రెకగ్నిషన్ పెంచే ప్రయత్నం జరుగుతుంది. ఈ 360° మీడియా వ్యూహం ద్వారా వినియోగదారులకు ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్‌లో సమర్థవంతమైన ప్రాధాన్యతనిచ్చేలా సంస్థ కృషి చేస్తోంది. "పండుగ అంటే మనకు అందమైన అనుబంధాల సమయం, అదే సమయంలో చౌకగా విలువైన కొనుగోలుల సమయం కూడా" అని సంస్థ సీఈఓ జయంత్ బాలన్ వ్యాఖ్యానించారు.

### సైనికుల కోసం "ఎంపవరింగ్ అవర్ ప్రొటెక్టర్స్" అవగాహన కార్యక్రమం




సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ ఫండ్ (సిడిఎస్ఎల్ ఐపిఎఫ్) తన ప్రముఖ కార్యక్రమం ఎంపవరింగ్ అవర్ ప్రొటెక్టర్స్ కింద సెప్టెంబర్ 2025లో సికింద్రాబాద్ కంటోన్మెంట్, బోవెన్‌పల్లి మిలిటరీ స్టేషన్, మహదీపట్నం మిలిటరీ ప్రాంతాల్లో సైనికులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం పెట్టుబడి అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాల ఉద్దేశ్యం సైనికులకు ఆర్థిక విద్యను అందించడం, సురక్షిత పెట్టుబడులపై అవగాహన కల్పించడం. నిపుణులు మార్కెట్ పరిచయం, మోసాల నివారణ వంటి అంశాలపై వివరంగా చర్చించారు. ప్రాయోగిక ఉదాహరణలతో ముఖ్యమైన ఆర్థిక భావనలను సులభంగా అర్థమయ్యేలా వివరించారు. దేశవ్యాప్తంగా ఆర్థిక జ్ఞానాన్ని విస్తరించేందుకు, ప్రతి ఒక్కరిని ఆత్మనిర్భర పెట్టుబడిదారుగా తీర్చిదిద్దేందుకు, సిడిఎస్ఎల్ ఐపిఎఫ్ తన కృషిని కొనసాగిస్తోంది.

## ఫోరెవర్మార్క్ డైమండ్ జ్యువెలరీ భారత ప్రవేశం



డైమండ్ రంగంలో ప్రఖ్యాతిగాంచిన డి బియర్స్ గ్రూప్ నుండి ఫోరెవర్మార్క్ డైమండ్ జ్యువెలరీ బ్రాండ్ తొలిసారిగా న్యూఢిల్లీ లో గ్లోబల్ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా జరిగిన రెండు రోజుల వేడుకల్లో సంగీతం, ఫ్యాషన్, కళలతో కూడిన విలాసవంతమైన అనుభవాలను ప్రముఖులు, ఫ్యాషన్ ఐకాన్లు, కళాకారులు ఆస్వాదించారు. బ్రాండ్ తత్వాన్ని ప్రతిబింబించే విధంగా "దిస్ వన్స్ ఫర్ మీ" అనే నినాదంతో మహిళలు తమ వ్యక్తిత్వాన్ని, ప్రయాణాన్ని, ఆత్మవిశ్వాసాన్ని సెలబ్రేట్ చేసుకునేలా ప్రేరణ ఇచ్చారు. సితార్ వాయిద్యకారిణి అనూష్క శంకర్ సంగీతం మరియు మీరా కపూర్ షోస్టాపర్‌గా వ్యవహరించిన ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## మై గ్రేసియా, నా గర్వం - రైతులకు గోద్రేజ్ ఆశా




గోద్రేజ్ అగ్రోవెట్ సంస్థ ప్రారంభించిన 'మై గ్రేసియా, మై ప్రైడ్' ప్రచారం దేశవ్యాప్తంగా రైతుల నుంచి మంచి స్పందన పొందుతోంది. పంటల ఆరోగ్యం, దిగుబడి పెంపుకోసం శ్రేష్ఠమైన క్రిమినాశకంగా నిలిచిన గ్రేసియా ఉత్పత్తిపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. మిరప, క్యాబేజీ, టమోటా, వంకాయ తదితర పంటలపై తేమ ఉన్నా ప్రభావవంతంగా పని చేసే ఈ ఉత్పత్తిని సరైన సమయంలో వాడితే అధిక కాలం వరకూ క్రిమి నివారణ సాధ్యమవుతుంది. రైతులకు ఉత్సాహం కలిగించేందుకు సంస్థ "స్పిన్ - విన్" అనే పోటీని మార్చి 2026 వరకు నిర్వహిస్తోంది. ఇందులో పాల్గొనాలంటే గ్రేసియా బాటిల్‌పై ఉన్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి మొబైల్ నంబర్ ఆధారంగా ఓటీపీతో నమోదు చేసుకోవాలి.

# సూచీలు నష్టపోయినా.. సంపద పెరిగింది



ఆద్యంతం ఒడుదొడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో దేశీయ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలతో, సూచీలకు ఏడో రోజూ నష్టాలు తప్పలేదు. సోమవారం ప్రారంభమైన ఆర్‌బీఐ పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు బుధవారం వెలువడనున్న నేపథ్యంలో.. మదుపర్లు అప్రమత్తత పాటించారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి 3 పైసలు తగ్గి 88.75 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 1.25% నష్టంతో 69.25 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బీఎస్ఈలోని నమోదిత సంస్థల మొత్తం మార్కెట్ విలువ సోమవారం రూ.95,000 కోట్లు పెరిగి రూ.451.50 లక్షల కోట్లు (5.09 లక్షల కోట్ల డాలర్లు)గా నమోదైంది. సెన్సెక్స్ ఉదయం 162 పాయింట్ల (క్రితం ముగింపు 80,426.46) లాభంతో 80,588.77 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,851.38 వద్ద సూచీ గరిష్ఠాన్ని తాకింది. ఈ దశలో మదుపర్ల లాభాల స్వీకరణతో నష్టాల్లోకి జారుకుంది. ఒకదశలో 80,248.84 వద్ద కనిష్ఠాన్ని తాకినా, చివరకు 61.52 పాయింట్ల నష్టంతో 80,364.94 వద్ద ముగిసింది. నిఫ్టీ 19.80 పాయింట్లు తగ్గి 24,634.90 దగ్గర స్థిరపడింది. సెన్సెక్స్ 30 షేర్లలో 15 నష్టపోయాయి. యాక్సిస్ బ్యాంక్ 1.91%, మారుతీ 1.65%, ఎల్ అండ్ టీ 1.17%, ఐసీఐసీఐ బ్యాంక్ 1.01%, భారతీ ఎయిర్‌టెల్ 0.80% డీలాపడ్డాయి. టైటన్ 2.30%, ఎస్‌బీఐ 1.58%, ఎటెర్నల్ 1.18%, ట్రెంట్ 1.08%, బీఈఎల్ 1.05%, ఎన్‌టీపీసీ 1.02% లాభపడ్డాయి. జింకుషాల్ ఇండస్ట్రీస్ ఐపీఓ చివరి రోజుకు 65.10 రెట్ల స్పందన లభించింది. ఎన్ఐఐ విభాగంలో 146.39 రెట్లు, రిటెయిల్ మదుపర్ల నుంచి 47.10 రెట్ల, క్యూఐబీ విభాగంలో 35.66 రెట్ల స్పందన వచ్చింది. ముగ్గురు స్వతంత్ర డైరెక్టర్లు ఆకస్మికంగా రాజీనామా చేయడంపై పీటీసీ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆశ్చర్యం వ్యక్తం చేసింది. గత కొన్ని రోజుల్లో ముగ్గురు డైరెక్టర్లు సీమా బహుగుణ, నవీన్ భూషన్ గుప్తా, పీవీ భారతీ రాజీనామా చేశారు. కంపెనీ కార్పొరేట్ వ్యవహారాలపై ఈ పరిణామం ప్రశ్నలు లేవనెత్తింది. వీరి పదవీకాలం నవంబరు 15 వరకు ఉంది. కొత్త షేర్ల నమోదు అట్లాంటా ఎలక్ట్రికల్స్ షేరు ఇష్యూ ధర రూ.754తో పోలిస్తే 13.80% లాభంతో రూ.858.10 వద్ద బీఎస్ఈలో ట్రేడింగ్ ప్రారంభమైంది. ఇంట్రాడేలో రూ.863.70 వద్ద గరిష్ఠాన్ని తాకినా, చివరకు 9.19% లాభంతో రూ.823.35 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.6,331.28 కోట్లుగా నమోదైంది. గణేశ్ కన్జ్యూమర్ ప్రోడక్ట్స్ షేరు ఇష్యూ ధర రూ.322తో పోలిస్తే, 8.38% నష్టంతో రూ.295 వద్ద బీఎస్ఈలో ట్రేడింగ్ ప్రారంభమైంది. ఇంట్రాడేలో రూ.291.50 వద్ద కనిష్ఠాన్ని తాకినా, చివరకు 8.71% నష్టంతో రూ.293.95 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.1,187.94 కోట్లుగా నమోదైంది. ఐపీఓ సమాచారం కో-వర్కింగ్ స్పేస్ ఆపరేటర్ వీవర్క్ ఇండియా ఐపీఓ అక్టోబరు 3న ప్రారంభమై 7న ముగియనుంది. ఇందుకు ధరల శ్రేణిగా రూ.615-648 నిర్ణయించారు. ఐపీఓ ద్వారా కంపెనీ రూ.3000 కోట్లు సమీకరించే అవకాశం ఉంది. గరిష్ఠ ధర వద్ద కంపెనీ విలువ రూ.8,685 కోట్లుగా నమోదుకావొచ్చు. ఐపీఓ ద్వారా నిధులు సమీకరించేందుకు సెబీ వద్ద ప్రాథమిక పత్రాలు దాఖలు చేసినట్లు అర్డీ ఇండస్ట్రీస్ తెలిపింది. ఇష్యూలో భాగంగా కంపెనీ రూ.320 కోట్ల విలువైన తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సేల్‌లో 3.76 కోట్ల షేర్లను ప్రమోటర్లు విక్రయించనున్నారు. శీల్ బయోటెక్ రూ.34.02 కోట్ల ఎస్ఎంఈ ఐపీఓ సెప్టెంబరు 30న ప్రారంభమై 3న ముగియనుంది. ఇందుకు ధరల శ్రేణిగా రూ.59- 63 నిర్ణయించారు. విలీనాలు.. కొనుగోళ్లు.. ఆర్డర్లు తమ కంపెనీలో 25% వరకు వాటా కొనుగోలు చేయాలన్న సింగపూర్ సంస్థ టెల్‌ఎక్సెల్ ట్రేడ్ పీటీఈ ప్రతిపాదనను బోర్డు పరిశీలించిందని వెల్‌క్యూర్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ వెల్లడించింది. పెట్టుబడిదారుగా మాత్రమే సింగపూర్ సంస్థను ఆహ్వానిస్తామని, నియంత్రణ హక్కులను ఇవ్వబోమని స్పష్టం చేసింది. అమ్‌స్టర్‌డామ్ కేంద్రంగా పనిచేసే విసుఫార్మా బీవీ ని 190 మిలియన్ యూరోలకు కొనుగోలు చేసేందుకు తమ అనుబంధ సంస్థ ననోమీ బీవీ ఒప్పందం కుదుర్చుకుందని లుపిన్ తెలిపింది. పలు డొమైన్లలో ఎండ్ టూ ఎండ్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్పానింగ్ నెట్‌వర్క్, ఐఓటీ, క్లౌడ్, భద్రతతో కూడిన ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలను నిర్మించేందుకు జీఎస్‌టీ అప్పిలేట్ ట్రైబ్యునల్ నుంచి రూ.కోట్ల విలువైన ఆర్డరు దక్కించుకున్నామని టాటా కమ్యూనికేషన్స్ ప్రకటించింది.

## రామ్‌కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ లో కీలక నియామకాలు



హైదరాబాద్ : భారతదేశంలో సుస్థిర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో ముందున్న సంస్థల్లో ఒకటైన రామ్‌కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, తమ కీలక నాయకత్వ బృందంలో కీలక మార్పులను చేసింది. ఈ మార్పులు అక్టోబర్ 1, 2025 నుండి అమలులోకి రానున్నాయి. ప్రస్తుత నాయకులు వైదొలగాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కొత్తగా సునీల్ ఎస్ నయ్యర్‌ని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా , సీఏ. శ్రవంత్ రాయపూడి చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ గా నియమించడానికి ఆమోదం తెలిపింది.ఐ

సంస్థ పాలన ను మరింత బలోపేతం చేయడానికి, భవిష్యత్తులో సాధించబోయే వృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహణను సిద్ధం చేయడంలో కంపెనీ చేపట్టిన ఈ నియామకాలు ఒక భాగం. ఈ మార్పులు తీసుకురావడం ద్వారా, కంపెనీ తన నాయకత్వ బృందాన్ని పరిశ్రమ, ఆర్థిక అనుభవం ఉన్న నిపుణులతో మరింత బలోపేతం చేసుకోవాలనే బలమైన నిబద్ధతను చాటుతోంది.

నూతన నియామకాలు, రామ్‌కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రధాన వ్యాపారాలలో తదుపరి వృద్ధి, మార్పును వేగవంతం చేయడానికి, అలాగే పాలన, నియమ నిబంధనల అమలు ఆర్థిక క్రమశిక్షణను మరింత పటిష్టం చేయడానికి తోడ్పడతాయి. తద్వారా, వాటాదారులు అందరికీ సుస్థిరమైన విలువను అందించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ తన దృష్టిని ఎప్పుడూ ఉత్తమ పనితీరు , తెలివైన ఆర్థిక నిర్వహణ, వ్యూహాత్మక ప్రణాళికను అమలు చేయడంపైనే స్థిరంగా కొనసాగిస్తుంది.

## స్థిరంగా పెరుగుతున్న ఇండియా ఇంక్ క్రెడిట్ నిష్పత్తి

CareEdge RATINGS

ముంబై : కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ క్రెడిట్ నిష్పత్తి లేదా రేటింగ్ అప్‌గ్రేడ్‌ల నిష్పత్తి డౌన్‌గ్రేడ్‌లకు ఈ ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో 2.56 రెట్లు పెరిగింది. మునుపటి ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధభాగంలో 2.35 రెట్లు ఎక్కువగా ఉండటంతో, ఈ పెరుగుదల రంగాలలో బలమైన, విస్తృత-ఆధారిత స్థితిస్థాపకతను నొక్కి చెబుతుంది.

ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలోలో, అప్‌గ్రేడ్‌లు 25 ఆర్థిక సంవత్సరం రెండో అర్ధభాగంలో కనిపించిన 14% నుండి 15%కి మెరుగుపడ్డాయి, అయితే డౌన్‌గ్రేడ్‌లు 6% వద్ద స్థిరంగా ఉన్నాయి.

మొత్తం మీద, 282 అప్‌గ్రేడ్‌లు మరియు 110 డౌన్‌గ్రేడ్‌లు జరిగాయి. గత మూడు సంవత్సరాలలో ది80% వద్ద పునఃనిర్ధారణలు చాలా వరకు స్థిరంగా ఉన్నాయి, మారుతున్న బాహ్య వాతావరణం ఉన్నప్పటికీ చాలా రేటింగ్‌లు బలంగా కొనసాగుతున్నాయని సూచిస్తున్నాయి.

కార్పొరేట్ ఇండియా యొక్క పరపతి దశాబ్ద కనిష్ఠ స్థాయిలో ఉంది, ఇది మార్చి 31, 2025 నాటికి దాదాపు 1.63 రెట్లు ఉన్న మొత్తం రుణం లో ప్రతిబింబిస్తుంది, ఇది మార్చి 31, 2016 నాటికి 3.07 రెట్లు ఉంది.

స్థిరమైన దేశీయ డిమాండ్ మరియు ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రోత్సాహం అప్‌గ్రేడ్ ఊపును కొనసాగించాయి, దాదాపు 40% అప్‌గ్రేడ్‌లు మౌలిక సదుపాయాలతో ముడిపడి ఉన్నాయి. అయినప్పటికీ, లాభాలు సార్వత్రికం కాదు.

చిన్న-పరిమాణ ఆటో అనుబంధ సంస్థలు మరియు డీలర్లు, రసాయన తయారీదారులు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు మరియు ఎన్‌బిఎఫ్‌సిలు మైక్రోఫైనాన్స్ మరియు అన్‌సెక్యూర్డ్ వ్యాపార రుణాలకు గురయ్యాయి, ధరల ఒత్తిళ్లు మరియు ఆస్తి-నాణ్యత ఆందోళనల మధ్య అత్యధిక డౌన్‌గ్రేడ్‌లు కలిగిన రంగాలుగా ఉద్భవించాయి. కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు చీఫ్ రేటింగ్ ఆఫీసర్ సచిన్ గుప్తా, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక దృశ్యంపై తన అంతర్దృష్టులను పంచుకుంటూ, "భారతీయ ఇంక్. యొక్క పనితీరు హెచ్1ఎఫ్వై26లో మెరుగుపడినప్పటికీ, బాహ్య వాతావరణం రోజురోజుకూ మరింత సంక్లిష్టంగా మారుతోంది. %ఖు% సుంకాలలో పదునైన పెరుగుదల వాణిజ్య ప్రవాహాలను మరియు సరఫరా గొలుసులను పునర్నిర్మిస్తోంది, భారతీయ కంపెనీలకు సవాళ్లను సృష్టిస్తోంది మరియు డిమాండ్‌పై ఎక్కువ స్పష్టత వచ్చే వరకు ప్రైవేట్ రంగ మూలధనాన్ని నిలిపివేస్తోంది.

స్థిరమైన బ్యాలెన్స్ షీట్‌లు మరియు స్థిరమైన దేశీయ డిమాండ్ ప్రభావాన్ని తగ్గించడం కొనసాగిస్తున్నప్పటికీ, ఎగుమతి-భారీ రంగాలు సమీప కాలంలో మార్జిన్ ఒత్తిళ్లను ఎదుర్కోవచ్చు. అమెరికాకు వస్తువుల ఎగుమతులు భారతదేశలో కేవలం 2% మాత్రమే ఉండటం, స్మార్ట్‌ఫోన్‌లు మరియు జెనరిక్ ఫార్మాస్యూటికల్స్ ప్రస్తుతం టారిఫ్ పరిధికి వెలుపల ఉండటంతో, తక్షణ పెద్ద-స్థాయి అంతరాయానికి వ్యతిరేకంగా కొంత బఫర్‌ను అందిస్తుంది.

అయితే, సుంకాలు కొనసాగితే, పోటీతత్వాన్ని బలహీనపరచడం, ఎగుమతి-సంబంధిత పరిశ్రమల నుండి మూలధనాన్ని మళ్లించడం మరియు నెమ్మదిగా పెట్టుబడి ప్రవాహాలు వంటి రెండవ-ఆర్డర్ ప్రభావాలు మధ్యస్థ-కాలిక క్రెడిట్ నాణ్యతపై ప్రభావం చూపుతాయి.

ముందుకు సాగితే, ప్రపంచ వాణిజ్య పునర్వ్యవస్థీకరణలు క్రెడిట్ నాణ్యతకు కీలకమైన స్వింగ్ కారకంగా ఉంటాయి."

## అమెజాన్‌లో జిఎస్ టి బచాట్ ఉత్సవం




బెంగళూరు : కొనసాగుతున్న అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ లో భాగంగా, గ్రేట్ సేవింగ్స్ సెలబ్రేషన్ ఎ జిఎస్ టి బచాట్ ఉత్సవ్ స్టోర్ ఫ్రంట్ ద్వారా అమ్మకందారులు ఉపకరణాలు, ఫ్యాషన్, రోజూవారీ మరియు ఇతర వర్తించే శ్రేణుల్లో రూ.100 కోట్లకు పైగా జిఎస్‌టి ఆదాలను అందించడానికి వీలు కల్పించింది. మొదటి 24 గంటల్లో కస్టమర్ ఆర్డర్లలో 40% దేశంలో అదే రోజు లేదా మరుసటి రోజు అందచేయబడి షాపింగ్ ఉత్సవం అమెజాన్ చేరిక మరియు డెలివరీ వేగాలను ప్రదర్శించింది. కేవలం మూడు రోజుల లోగా, భారతదేశంలో సర్వీసబుల్ పిన్ కోడ్స్ యొక్క 100% నుండి కస్టమర్లు అమెజాన్.ఇన్ పై ఆర్డర్లు చేసారు, భారతదేశం అంతటా ఉన్న ఇళ్లకు పండగ సంబరాలను తీసుకువస్తున్నారు.

"అమ్మకందారులకు మద్దతునివ్వడానికి మరియు ప్రభుత్వ సంస్కరణలను వారు అనుసరించడంలో సహాయపడటానికి మా నిబద్ధతలో భాగంగా సెప్టెంబర్ 22 నుండి ప్రారంభమయ్యే కొత్త జిఎస్‌టి రేట్లకి మేము సజావుగా మార్పు కలగడానికి వీలు కల్పించాము. సాధనాలు, పన్ను కోడ్స్ యొక్క ఆటోమేటిక్ నవీకరణ, మార్పులపై మాస్టర్ క్లాసెస్ మరియు ఇంకా ఎన్నో వాటి ద్వారా, కస్టమర్లకు జిఎస్‌టి ప్రయోజనాలను సౌకర్యవంతంగా అమలు చేయడానికి లక్షలాది అమ్మకందారులకు మేము వీలు కల్పించాము. అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ మొదటి కొన్ని రోజుల్లో, జిఎస్‌టి అమ్మకందారులకు మేము వీలు కల్పించాము . అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ దీపావళి వరకు కొనసాగుతుంది కాబట్టి కస్టమర్లు అద్భుతమైన డీల్స్ కు అదనంగా షాపింగ్ ను కొనసాగించవచ్చు మరియు ఈ ప్రయోజనాలతో మరింత ఆదా చేయవచ్చు" అని సౌరభ్ శ్రీవాత్సవ, వైస్ ప్రెసిడెంట్, అమేజాన్ ఇండియా అన్నారు. "రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు మరియు ఎయిర్ కండిషనర్లలో అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సమయంలో శామ్ సంగ్ వారి బిస్పోక్ ఏఐ ఉపకరణాలకు వచ్చిన అమోఘమైన ప్రతిస్పందనతో మేము ఆనందించాము. బిస్పోక్ ఏఐ పోర్ట్ ఫోలియో సహాయం ప్రధానంగా అభివృద్ధి చెందింది, విభిన్నత మరియు శక్తివంతమైన మార్కెటింగ్ ప్రయత్నాల ద్వారా ప్రోత్సహించబడింది. ఈరోజు అమేజాన్ లో అమ్ముడయ్యే 2 శామ్ సంగ్ ఉపకరణాల్లో 1 బిస్పోక్ ఏఐ శ్రేణికి చెందినవి. ఈ వేగం మా సైడ్-బై-సైడ్ రిఫ్రిజిరేటర్లు, ఫ్రంట్-లోడ్ వాషింగ్ మెషీన్లు 9 కేజీ/12 కేజీ మరియు విండ్ ఫ్రీ ఎయిర్ కండిషనర్లపై కస్టమర్ల ప్రాధాన్యత ద్వారా ప్రోత్సహించబడింది. ప్రధానంగా, అమేజాన్ లో అత్యధికంగా అమ్ముడైన అగ్ర 10 మోడల్స్ లో స్థానం సంపాదించిన ఏకైక మోడల్ గా శామ్ సంగ్ వారి సైడ్-బై-సైడ్ రిఫ్రిజిరేటర్ నిలిచింది" అని గుఫ్రాన్ ఆలమ్, విపి మరియు డిజిటల్ అప్లైయెన్సెస్ హెడ్, శామ్ సంగ్ అన్నారు.

## సోనాటా ఫెస్టివ్ కలెక్షన్ 2.0.. పండుగ మెరుపులు, మధురమైన జ్ఞాపకాలతో వాచీలు!



ఇవి పండుగ సందర్భంగా సంతోషాన్ని, మధురమైన క్షణాలను పంచుతాయి. ప్రతి గడియారం మనలో ఐక్యతను తెలియజేస్తాయి. దేశవ్యాప్తంగా పండుగల సీజన్ ప్రారంభం కావడంతో, సోనాటా ఫెస్టివ్ కలెక్షన్ 2.0ను ఆవిష్కరించింది. సమయానుసారంగా సంప్రదాయబద్ధంగా పండుగ జరుపుకునే విధంగా ఈ వాచీలు రూపొందాయి. ఈ కొత్త వాచీల శ్రేణి, బహుమతిగా సంతోషాన్ని పెంచే విధంగా ఆధునిక డిజైన్, పండుగ మెరుపుల కలయికతో మధురమైన క్షణాల్లా గుర్తుండిపోయేలా నిలుస్తుంది.

పురుషుల కోసం సోనాటా ఫెస్టివ్ కలెక్షన్ 2.0లోని వాచీలు నైపుణ్యాన్ని, సొగసును చూపిస్తాయి. వాటిలో కొన్ని రిచ్ ప్యాటర్న్ ఉన్న డయల్స్, బోల్డ్ కేస్ షేప్స్ లేదా క్రోకోడైల్ చర్మంలా ఉండే పట్టీలతో క్లాసిక్ రోమన్ నంబర్స్ ఉంటాయి. నీలం, ఆకుపచ్చ వంటి రంగుల డయల్స్ వాచీలకు మరింత లోతు, ఆకర్షణను ఇస్తాయి. అలాగే, క్రోనోగ్రాఫ్, తేదీని చూపించే ఫీచర్లు, సూర్య-చంద్రుడి సూచిక (సూర్యుడు %ఁ% చంద్రుడు సూచిక) వంటివి వాచ్‌కు ప్రత్యేక ఆకర్షణ అని చెప్పుకోవచ్చు. వీటిని ఉపయోగించడం కూడా చాలా సులభం. ఈ వివరాలన్నీ కలిసి ఈ కలెక్షన్‌ను పండుగలకు, ప్రత్యేక సందర్భాలకు సరైన బహుమతిగా, ఎంతో ఆకర్షణీయంగా మారుస్తాయి. మహిళల కోసం సోనాటా తీసుకొచ్చిన వాచీల సేకరణలో మెరిసే మెష్ బ్రాస్‌లెట్స్, స్టడ్స్‌తోపాటు వివిధ ఆకారాలతో కూడిన మెరిసే రోజ్ గోల్డ్ పట్టీలు ఉన్నాయి.

## సిట్రోటన్ ఎయిర్‌క్రాస్‌కు 5-స్టార్ భద్రత రేటింగ్ లభ్యం



సిట్రోటన్ ఎయిర్‌క్రాస్ ఎస్‌యూవీ భారత్ ఎన్‌సిఏపి ద్వారా 5-స్టార్ పెద్దల భద్రతా రేటింగ్ సాధించింది. ఇది కంపెనీ భద్రతపై ఉన్న నిబద్ధతను చాటింది. 27.05/32 స్కోరు తో పెద్దల రక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. పిల్లల రక్షణలో 40/49 స్కోరు తో 4-స్టార్ రేటింగ్ పొందింది. 40కి పైగా యాక్టివ్, ప్యాసివ్ భద్రతా లక్షణాలు ఇందులో ఉన్నాయి, వాటిలో 6 ఎయిర్‌బ్యాగ్స్, ఇఎస్‌సి, ఐసోఫిక్స్, హిల్ హోల్డ్ వంటివి ఉన్నాయి. ఇది బలమైన స్టీల్‌తో తయారు చేయబడింది. సౌకర్యవంతమైన ఫీచర్లు, శక్తివంతమైన ఇంజిన్ ఆప్షన్లు, మరియు 5ం2 సీటింగ్ ఎంపికలతో వినియోగదారులకు పూర్తి స్థాయి భద్రత, సౌకర్యం అందిస్తోంది.

## ఫెస్టివ్ సీజన్ స్పెషల్: మేరియట్ బోన్వాయ్ నుండి రివార్డ్స్ ఆఫర్స్



ఈ పండుగ కాలాన్ని మరింత ఆనందంగా మార్చేందుకు మేరియట్ బోన్వాయ్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మరియు ఫ్లిప్‌కార్ట్‌తో భాగస్వామ్యం ద్వారా ప్రత్యేక రివార్డ్స్‌ను అందిస్తోంది. కొత్తగా మేరియట్ బోన్వాయ్ హెచ్డీఎఫ్సీ క్రెడిట్ కార్డు పొందే వారికి ₹1500 వౌచర్, ఉచిత రాత్రి బహుమతి మరియు ఎలైట్ నైట్ క్రెడిట్లు లభిస్తాయి. అక్టోబర్ 1 నుండి నవంబర్ 30 వరకు ఖర్చు చేసిన మొత్తంపై అదనపు బోనస్ పాయింట్లు కూడా లభిస్తాయి. ఫ్లిప్‌కార్ట్ వినియోగదారులు మేరియట్ బోన్వాయ్‌లో చేరితే ₹300 వౌచర్ లేదా 400 సూపర్‌కాయిన్స్ పొందవచ్చు. అలాగే హోటల్ బుకింగ్‌లపై ప్రత్యేక డిస్కౌంట్లు, ఫుడ్ అండ్ బెవరేజ్ క్రెడిట్లు, మరియు డైనింగ్ పైన 30% వరకు రాయితీలు లభిస్తాయి. ఈ ఆఫర్లతో వినియోగదారులు శాపింగ్‌ను అద్భుతమైన ప్రయాణ అనుభవాలుగా మార్చుకోగలుగుతారు.

## తనిష్క్, సచిన్ టెండూల్కర్ తో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ఉద్యమం




తనిష్క్, భారతదేశపు విశ్వసనీయమైన ఆభరణ బ్రాండ్, దేశ ఆత్మనిర్భరతను ప్రోత్సహిస్తూ "గోల్డ్ ఎక్స్ఛేంజ్ ఇనిషియేటివ్"ను ప్రారంభించింది. భారత గృహాల్లో దాదాపు 25,000 టన్నుల బంగారం ఉండగా, దేశం ప్రతి సంవత్సరం 99% బంగారం దిగుమతి చేసుకుంటుంది. ఈ విరుద్ధతను తహనిష్క్ పరిష్కరించేందుకు ప్రజలను పాత బంగారాన్ని మార్చుకునేందుకు ప్రోత్సహిస్తోంది. ఈ దిశగా, సచిన్ టెండూల్కర్‌తో కలసి నమ్మకాన్ని పెంచుతూ, తొలిసారి అన్ని క్యారెటేజీలపై 0% కట్ తో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను ఆఫ అక్టోబర్ 21, 2025 వరకు అందిస్తోంది. ఇప్పటికే 30 లక్షల మంది ఈ కార్యక్రమంలో పాల్గొని, 1.7 లక్షల కిలోల పాత బంగారాన్ని మార్చుకున్నారు. ప్రతి మార్పిడి వ్యక్తిగత లాభం మాత్రమే కాక దేశానికి నికర లాభం కూడా కావడం ఈ ఉద్యమానికి ప్రాధాన్యతనిస్తుంది.

## స్విగ్గీ ట్రైన్ భోజనానికి పండుగలలో కొత్త ఫీచర్లు విడుదల



ఈ పండుగ కాలాన్ని పురస్కరించుకొని, స్విగ్గీ తమ ట్రైన్ భోజన సేవకు నూతన ఫీచర్లను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా 115కి పైగా స్టేషన్లలో ప్రయాణికులు ఇప్పుడు "సిటీ బెస్ట్" ఎంపికల ద్వారా స్థానిక ప్రసిద్ధ భోజనాలను ఆర్డర్ చేసుకోగలరు. "ఈజీ ఈట్స్" అనే ప్రత్యేక విభాగం ద్వారా ట్రైన్‌లో తినడానికి అనువైన ప్యాకేజింగ్, కట్లరీతో కూడిన తేలికపాటి, రుచికరమైన ఆహారం అందుతుంది. నవరాత్రుల సందర్భంగా శుద్ధ శాకాహారులను దృష్టిలో ఉంచుకుని "ప్యూర్ వెజ్" విభాగం ప్రారంభించబడింది. అంతేకాదు, "ఆఫర్ జోన్" ద్వారా 60% వరకు డిస్కౌంట్లు లభించే 30కి పైగా డీల్స్ అందుబాటులో ఉన్నాయి. 5000కిపైగా వంటకాలను ప్రయాణికులు సీటుకే ఆర్డర్ చేసుకోవచ్చు. స్విగ్గీ యొక్క ఈ కొత్త ఫీచర్లు ప్రయాణాన్ని మరింత రుచికరంగా, హైజీనిక్‌గా, సులభతరంగా మార్చాయి.

### వొడాఫోన్ విఐ, ఎడబ్ల్యుఎస్, సి-డాట్ తో ఐఓటీ ఇన్నొవేషన్ ల్యాబ్ ప్రారంభం




విఐ బిజినెస్, ఎడబ్ల్యుఎస్ మరియు సి-డాట్ కలసి ముంబైలో కొత్త "ఐఓటీ ఇన్నొవేషన్ ల్యాబ్"ను ప్రారంభించాయి. ఇది స్టార్టప్‌లు, ఎంటర్‌ప్రైజ్‌లు, మరియు డివైస్ మేకర్స్‌కు కనెక్టెడ్ వెహికల్స్, స్మార్ట్ మానుఫాక్చరింగ్, ఎనర్జీ గ్రిడ్‌లపై ఆధారిత భవిష్యత్ ఐఓటీ సొల్యూషన్‌లను రూపొందించేందుకు, పరీక్షించేందుకు అనుకూల వేదికగా నిలుస్తుంది. ఈ ల్యాబ్ విఐ బిజినెస్ యొక్క కనెక్టివిటీ, ఎడబ్ల్యుఎస్ క్లౌడ్ సామర్థ్యాలు మరియు సి-డాట్ యొక్క గ్లోబల్ వన్ఎమ్2ఎమ్ ప్రమాణాల నైపుణ్యాలను సమ్మిళితంగా అందిస్తోంది. దేశీయంగా వేగంగా పెరుగుతున్న ఐఓటీ మార్కెట్ దృష్ట్యా, ఈ ల్యాబ్ నూతన ఆవిష్కరణలకు మరియు డిజిటల్ మార్పుకు ఊతమిస్తుంది. ఇది భారతదేశం యొక్క భద్రమైన, స్థిరమైన మరియు స్టాండర్డ్ ఆధారిత ఐఓటీ ఆవిష్కరణల భవిష్యత్తుకి బలమైన బాటలు వేస్తోంది.

### బ్లూ క్లౌడ్ చైర్మన్లు లండన్‌లో గ్లోబల్ ఏఐ ఎక్సలెన్స్ అవార్డు గెలుచుకున్నారు

Blue Cloud Softech Solutions Ltd.
From Information to Intelligence

హైదరాబాద్‌కు చెందిన బ్లూ క్లౌడ్ సోఫ్టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ గ్రూప్ చైర్మన్ శ్రీ తేజేష్ కుమార్ కొడాలి మరియు చైర్మన్ శ్రీమతి జానకి యర్లగడ్డకు లండన్‌లోని హౌస్ ఆఫ్ లార్డ్స్ వేదికగా నిర్వహించిన విక్సిత్ భారత్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్ 2025లో గ్లోబల్ ఏఐ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఐఐబిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమిట్‌లో, వారి ఆవిష్కరణాత్మక నాయకత్వం మరియు కృత్రిమ మేధస్సు రంగానికి అందించిన విశేష సేవలను గుర్తించి ఈ పురస్కారం ప్రదానం చేయబడింది. బ్లూ క్లౌడ్ కంపెనీ ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనాలిటిక్స్, మరియు సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పరిష్కారాలను అందిస్తోంది. ఈ సమిట్‌లో హిమాచల్ సీఎం సుఖవిందర్ సింగ్ సుఖూ, డాక్టర్ నీర్జా బిర్లా, నిహారికా హండా వంటి ప్రముఖులు కూడా వివిధ విభాగాల్లో అవార్డులు పొందారు. ఇది భారతదేశం, యుకె మరియు యూరోప్ మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

### సాంసంగ్ 'సూపర్ బిగ్ సెలబ్రేషన్స్' తో భారీ టీవీలపై పండుగ ఆఫర్లు




సాంసంగ్ భారతదేశంలో తమ "సూపర్ బిగ్ సెలబ్రేషన్స్" పేరుతో పండుగ ఆఫర్లను ప్రకటించింది. అక్టోబర్ 31, 2025 వరకు అందుబాటులో ఉండే ఈ ఆఫర్లలో భాగంగా, విజన్ ఎ ంఐ ఆధారిత బిగ్ స్క్రీన్ టీవీలపై 20% వరకు క్యాష్‌బ్యాక్, రూ.92990 విలువైన సౌండ్బార్ లేదా రూ.1.4 లక్షల విజన్ ఎఐ టీవీ ఉచితంగా లభించనున్నాయి. అలాగే, అన్ని టీవీలకు 3 సంవత్సరాల వారంటీ, రూ.990 నుండి ప్రారంభమయ్యే ఈఎంఐ, 30 నెలల వరకు ఈఎంఐ, జీరో డౌన్ పేమెంట్ మరియు 1 ఈఎంఐ ఆఫ్ వంటి ఫైనాన్స్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. విజన్ ఎఐ టీవీలు జెస్టర్ కంట్రోల్, ఎఐ పిక్చర్ ఎన్హాన్స్‌మెంట్, జనరేటివ్ ఆర్ట్ వాల్‌పేపర్లు, హోం ఇన్‌సైట్స్ వంటి స్మార్ట్ ఫీచర్లతో టీవీ అనుభూతిని మరింత మెరుగుపరుస్తున్నాయి. సాంసంగ్ టీవీలు ఇప్పుడు 55" నుంచి 115" వరకు అందుబాటులో ఉన్నాయి, దీపావళి పండుగను మరింత గొప్పగా చేసుకునేందుకు ఇది మంచి అవకాశం.

## అనంద నిలయానికి కొరొమాండల్ ఆధారంగా ఆశ



కొరొమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కాకినాడలోని అనంద నిలయం సామాజిక సంక్షేమ హాస్టల్‌లో ఆధునిక హాస్టల్ గది మరియు వంటగది-తో కూడిన డైనింగ్ హాల్‌ను నిర్మించి 100 మందికిపైగా పిల్లల జీవన ప్రమాణాలను మెరుగుపరచింది. ఈ ఏర్పాటు వల్ల పిల్లలు ఒకచోట కలసి భోజనం చేయగలిగే అవకాశం లభించడంతో పాటు ఆరోగ్యకరమైన పర్యావరణం కూడా ఏర్పడింది. ముఖ్యఅధికారుల సమక్షంలో ప్రారంభించిన ఈ ప్రాజెక్ట్, పిల్లల మానసిక స్థితిని మెరుగుపరచడంలో కూడా సహాయపడింది. కొరొమాండల్ మహిళా సంక్షేమ సంఘం సభ్యులు సానిటరీ కిట్లు పంపిణీ చేయడం ద్వారా వారి సంపూర్ణ శ్రేయస్సుపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమం కొరొమాండల్ సంస్థ యొక్క సామాజిక బాధ్యతకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచింది. పిల్లలు మరియు సమాజాలకు సురక్షితమైన, సహాయక వాతావరణాలను సృష్టించడంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ యొక్క నిరంతర అంకితభావానికి ఈ ప్రాజెక్ట్ ఉదాహరణగా నిలుస్తుంది, అర్థవంతమైన సామాజిక మార్పును నడిపించే బాధ్యతాయుతమైన కార్పొరేట్ పౌరుడిగా దాని పాత్రను పునరుద్ఘాటిస్తుంది.



అధికారం అవినీతికి దారితీస్తుంది,
మరియు సంపూర్ణ శక్తి పూర్తిగా
అవినీతికి దారితీస్తుంది."
లార్డ్ ఆక్టన్



"రోజులను
లెక్కించవద్దు, రోజులను
లెక్కించండి."
ముహమ్మద్ అలీ



"పర్వతాన్ని కదిలించే వ్యక్తి
చిన్న రాళ్లను మోసుకెళ్లడం
ద్వారా ప్రారంభిస్తాడు."
కన్ఫ్యూషియస్

# గాజాపై ట్రంప్ 21 సూత్రాల ప్రణాళిక



- స్వాగతించిన ప్రధాని మోడీ
- ప్రజలకు మేలు కలిగేలా గాజాను పునరభివృద్ధికి ప్రతిపాదనలు
- ఇప్పటికే ఈ ప్రతిపాదనను అంగీకరించిన ఇజ్రాయెల్
- హమాస్ అంగీకరిస్తే వెంటనే యుద్ధం ముగుస్తుందన్న ట్రంప్
- నేటికి ఎలాంటి స్పందన వ్యక్తం చేయని హమాస్

న్యూఢిల్లీ : గాజా వివాదం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రణాళికను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రజలకే కాకుండా మొత్తం పశ్చిమాసియా ప్రాంతానికే దీర్ఘకాలిక శాంతి, భద్రత, అభివృద్ధిని సాధించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఈ ప్రయత్నానికి అందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. గాజా వివాదాన్ని ముగించి శాంతి తీసుకురావడానికి మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక ఇప్పటికే ఈ ప్రతిపాదనను ఇజ్రాయెల్ అంగీకరించింది. ఇజ్రాయెల్తో పాటు ఖతార్ , జోర్డాన్ , యూఏఈ, ఇండోనేసియా, పాకిస్థాన్ , తుర్కియే, సౌదీ అరేబియా, ఈజిప్టు, కెనడా దేశాలు స్వాగతించాయి. ఇప్పటి వరకు హమాస్ ఎలాంటి స్పందన రాలేదు. హమాస్ అంగీకరిస్తే వెంటనే యుద్ధం ముగుస్తుందని ట్రంప్ తెలిపారు.

**ట్రంప ప్రణాళికలోని 21 అంశాలివే :** జాను అతివాద రహితం చేయాలి. ఉగ్రవాద రహిత ప్రాంతంగా మార్చి పొరుగు దేశాలకు ముప్పు లేకుండా చూడాలి. ప్రజలకు మేలు కలిగేలా గాజాను పునరభివృద్ధి చేయాలి. ఈ ఫార్ములాకు ఇజ్రాయెల్, హమాస్ అంగీకరిస్తే యుద్ధాన్ని వెంటనే ఆపాలి. ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) అన్ని ఆపరేషన్లను నిలిపేయాలి. గాజా నుంచి బలగాలను ఉపసంహరించాలి. ఒప్పందానికి ఇజ్రాయెల్ అంగీకరించిన 48 గంటల్లో బతికున్న బందీలను అప్పగించాలి. మరణించిన వారి మృతదేహాలను ఇవ్వాలి. బందీలు ఇజ్రాయెల్ చేరుకున్న వెంటనే వందల మంది ఖైదీలను విడుదల చేయాలి. ఇందులో జీవిత ఖైదీలు కూడా ఉండాలి. యుద్ధం ప్రారంభమైన తర్వాత నిర్బంధించిన 1,000 మందిని విడుదల చేయాలి. దీంతోపాటు వందల మంది మృతదేహాలను అప్పగించాలి. బందీలు వెనక్కి వచ్చిన తర్వాత, శాంతికి సహకరిస్తామన్న హమాస్ నేతలకు క్షమాభిక్ష ఇవ్వాలి. గాజాను వీడతామన్న హమాస్ సభ్యులకు మార్గం సుగమం చేయాలి. ఒప్పందం కుదిరాక గాజాకు మానవతా సాయం పెంచాలి. 2025 జనవరిలో నిర్ణయించిన ప్రమాణాలకు అనుగుణంగా ఇది ఉండాలి. రోజుకు 600 ట్రక్కుల్లో సాయం పంపాలి. కీలక మౌలిక వసతుల అభివృద్ధి సామగ్రి, శిథిలాలను తొలగించే యంత్రాలను పంపాలి. ఇజ్రాయెల్, హమాస్ ప్రమేయం లేకుండా మానవతా సాయాన్ని ఐక్యరాజ్యసమితి, రెడ్ క్రెసెంట్ ఆధ్వర్యంలో పంపిణీ చేయాలి. ఈ రెండు దేశాలకు సంబంధం లేని ఇతర అంతర్జాతీయ సంస్థలను భాగస్వాములను చేయాలి. గాజాలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. పాలస్తీనియన్ టెక్నోక్రాట్ల ఆధ్వర్యంలో రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించే వ్యవస్థకు బాధ్యతలు అప్పగించాలి. అరబ్, ఐరోపా దేశాలతో సంప్రదించి అమెరికా ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది పశ్చిమాసియా నగరాలను అధ్యయనం చేసి గాజా పునర్నిర్మాణానికి ఆర్థిక ప్రణాళికను రూపొందించాలి. నగర నిర్మాణం ద్వారా పెట్టుబడులను ఆకర్షించి ఉపాధి కల్పనకు తోడ్పాటు అందించాలి. ప్రత్యేక ఆర్థిక మండలిని ఏర్పాటు చేసి రాయితీలు ఇవ్వాలి. గాజా నుంచి బలవంతంగా ఎవరినీ తరలించకూడదు. ఇష్టంగా వెళ్లేవారిని అడ్డుకోకూడదు. ప్రజలు గాజాలో ఉండేందుకు ప్రోత్సహించి భవిష్యత్తును నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలి. గాజా పరిపాలనలో హమాస్కు ప్రాతినిధ్యం ఉండకూడదు. సొరంగాలను ధ్వంసం చేయాలి. మళ్లీ యుద్ధ నిర్మాణాలను చేపట్టకూడదు. ప్రాంతీయ భాగస్వాములు సెక్యూరిటీ గ్యారంటీ ఇవ్వాలి. హమాస్, ఇతర మిలిటెంట్ గ్రూపులు మాటకు కట్టుబడి ఉండాలి. ఇజ్రాయెల్కుగానీ, సొంత ప్రజలకుగానీ ఎటువంటి హాని తలపెట్టకూడదు. అరబ్, ఇతర దేశాలతో సంప్రదించి అమెరికా ఏర్పాటు చేసే అంతర్జాతీయ సుస్థిర బలగాలను వెంటనే గాజాలో మోహరించాలి. ఈ బలగాలు పాలస్తీనా పోలీసులకు శిక్షణ ఇవ్వాలి. ఇజ్రాయెల్ గాజానుగానీ, ఇతర ప్రాంతాలనుగానీ ఆక్రమించకూడదు. ప్రస్తుతం ఆక్రమించిన ప్రాంతాలను ఐడీఎఫ్ క్రమంగా ప్పగించాలి. హమాస్ ఈ ప్రతిపాదనలకు అంగీకరించకపోతే, ఉగ్రవాద రహిత ప్రాంతాలను అంతర్జాతీయ సుస్థిర బలగాలకు గాజాను ఐడీఎఫ్ అప్పగించాలి. భవిష్యత్తులో ఖతార్పై దాడులు చేయబోమని ఇజ్రాయెల్ అంగీకరించాలి. ఇజ్రాయెల్, గాజా ప్రజల్లో మార్పు తేవాలి. వారిలో యుద్ధ కాంక్షను రూపుమాపాలి. గాజా పునరాభివృద్ధి ముందుకు సాగే క్రమంలో పాలస్తీనాను దేశంగా గుర్తించే ప్రక్రియ ప్రారంభించాలి. రాజకీయంగా శాంతియుత సహజీవనం సాధించేందుకు ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య చర్చలకు అమెరికా సహకరించాలి.

# జీవ ఆయుధాలను ఎదుర్కోవాలి

- ఇందు కు సైన్యం సన్నద్ధంగా ఉండాలి
- మిలిటరీ నర్సింగ్ సర్వీస్'శత వార్షికోత్సవంలో సీడీఎస్ అనిల్ చౌహాన్

భవిష్యత్తులో జీవ ఆయుధాలతో పెను ముప్పు ఉందని స్పష్టీకరణజ

న్యూఢిల్లీ : మానవులు సృష్టించిన జీవ ఆయుధాల వల్ల భవిష్యత్తులో సహజంగా లేదా ప్రమాదవశాత్తు ముప్పు పెరగొచ్చని భారతదేశ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్ ) జనరల్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. అణ్వాయుధాల నుంచి వెలువడే రేడియో కాలుష్యంతోనూ గండం పొంచి ఉండొచ్చన్నారు. కరోనా (కొవిడ్) మహమ్మారిని ఎదుర్కొనే క్రమంలో యావత్ ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొందని ఆయన గుర్తు చేశారు. ఫ్యూచర్లో జీవ ఆయుధాల ముప్పును, అణ్వాయుధాల రేడియో కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు భారత సైనిక దళాలు రక్షణపరమైన సన్నద్ధతతో ఉండాలని పిలుపునిచ్చారు. మిలిటరీ నర్సింగ్ సర్వీస్ శత వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం దిల్లీలోని మానిక్షా సెంటర్లో నిర్వహించిన శాస్త్రీయ చర్చా కార్యక్రమంలో అనిల్ చౌహాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

**అణ్వస్త్రాలకూ వెరువని భారత్ను సిద్ధం చేద్దాం :** "జీవ ఆయుధాలతో దాడి జరిగినప్పుడు, అణ్వాయుధాల నుంచి రేడియో కాలుష్యం వ్యాపించినప్పుడు ఎలా స్పందించాలి ? ఆ రెండు రకాల ముప్పులను ఎదుర్కోవాలి ? వాటి వల్ల ఇన్ఫెక్షన్ బారినపడే వారికి ఎలాంటి ప్రాథమిక చికిత్స, అత్యవసర చికిత్స అందించాలి ? అనే సమాచారంతో నిర్దిష్టమైన చికిత్సా విధానాలను మనం ఇప్పుడే సిద్ధం చేసుకోవాలి. ఆ చికిత్సా పద్ధతులు కొంత భిన్నంగా ఉంటాయి. భవిష్యత్ అవసరాల కోసం భారత సేనలు ఇప్పటి నుంచే రెడీ అయి ఉండాలి. గతంలో ప్రధాని మోదీ చెప్పినట్టుగా అణ్వస్త్రాలకూ వెరువని భారత్ను సిద్ధం చేయాలి. అణ్వాయుధాల నుంచి వెలువడే రేడియోలాజికల్ కాలుష్య బాధితులకు చికిత్స ఇచ్చే పద్ధతులపైనా వైద్యులు, నర్సులకు తగిన ట్రైనింగ్ ఇవ్వాలి" అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు.

**వైద్యులు, నర్సులకు తగిన శిక్షణ అందించాలి**

"ఆపరేషన్ సిందూర్ ముగిసిన తర్వాత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక విషయాన్ని క్లియర్గా చెప్పారు. న్యూక్లియర్ బెదిరింపులకు భారత్ భయపడదని ఆయన తేల్చి చెప్పారు. అణ్వస్త్రాల వినియోగం అనేది దాదాపు అసాధ్యం. కానీ వాటితో ఒకవేళ దాడి జరిగితే ఎదుర్కొనేందుకు సైన్యం సన్నద్ధంగా ఉండటం మంచిది. ఇది భద్రతాపరంగా ముందుచూపుతో తీసుకునే జాగ్రత్త చర్య. అణ్వాయుధాల వల్ల రేడియోలాజికల్ కాలుష్యం అలుముకుంటే, బాధితులకు ఎలాంటి చికిత్స అందించాలనే దానిపై వైద్యులు, నర్సులకు తగిన శిక్షణ అందించాలి. ఈవిధమైన ముందస్తు సన్నద్ధత ద్వారానే అణ్వస్త్ర బెదిరింపులకు వెరవకుండా ముందుకు సాగే అవకాశం కలుగుతుంది." అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యానించారు. మిలిటరీ నర్సింగ్ సర్వీస్ 100 ఏళ్ల ప్రస్థానం 'ఎన్నో క్లిష్ట సమయాల్లో మిలిటరీ నర్సింగ్ సర్వీస్లోని నర్సు అంకితభావంతో విధులను



నిర్వర్తించారు. 1926లో ఏర్పాటైన భారతదేశ మిలిటరీ నర్సింగ్ సర్వీస్, 100 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకోవడం చాలా గొప్ప విషయం. భారత సాయుధ దళాల నుంచి విడదీయలేని భాగంగా అది మారిపోయింది. యుద్ధ క్షేత్రాలు, సైనిక ఆస్పత్రులు, మానవతా మిషన్లు ఇలా ఎక్కడైనా సరే ఈ సర్వీస్లోని నర్సు అందించిన సేవలు అనన్య సామాన్యం. వారి మానసిక, ఉద్వేగ సంబంధ ఆరోగ్యం దేశ సైన్యానికి చాలా ముఖ్యమైంది. భారత సైన్యంలోని విభిన్న విభాగాలను, దళాలను ఏకం చేస్తున్న ఏకైక విభాగం మిలిటరీ నర్సింగ్ సర్వీస్. ఈ సర్వీస్లోని సిబ్బంది తరుచుగా ఆర్మీ, నేవీ, వాయుసేనలకు బదిలీ అవుతుంటారు. భారత త్రివిధ దళాల్లో ఏకత్వాన్ని మరింత బలోపేతం దిశగా మనం అడుగులు వేయాలి' అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు.

# హెచ్-1బీ వీసాల్లో మార్పులు





- 2026 ఫిబ్రవరికి ముందే ఉంటుందన్న అమెరికా మంత్రి
- పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యలు

వాషింగ్టన్ : హెచ్-1బీ వీసా ల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హెువార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ ప్రక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసా )పై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్టైమ్ ఫీజు మాత్రమేనని వైట్హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. "2026 నుంచి ఈ ప్రక్రియ అంతా అమల్లోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయి" అని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏంటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్సల్టెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తంచేశారు.

**ట్రంప్ దావా.. రూ.217 కోట్లతో సెటిల్మెంట్కు సిద్ధమైన యూట్యూబ్!**

నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్మెంట్ ఆఫ్ హెూమ్ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు. వీసాలపై అమెరికా కాంగ్రెస్లో మరో బిల్లు : హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ డర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు.

# ఢిల్లీలో భారీ వర్షం

న్యూఢిల్లీః దేశ రాజధాని ఢిల్లీలో ఉదయం నోయిడా, ఘజియాబాద్ వంటి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వర్షం కురిసింది. దీంతో నగరంలోని అనేక ప్రాంతాల్లో రోడ్లపై భారీగా నీరు నిలిచి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ, విమానయాన సంస్థలు కీలక ప్రకటనలు జారీ చేశాయి. దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతం లో మంగళవారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఈ వర్షం ఉక్కపోత నుంచి కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, పండుగ సీజన్లో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు, విమాన సేవల్లో అంతరాయం వంటి సమస్యలను తెచ్చిపెట్టింది. ఢిల్లీతో పాటు నోయిడా, గాజియాబాద్లోని కొన్ని ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసింది. గాలులతో కూడిన ఈ వర్షం రాజధానిలో ఒక్కసారిగా వాతావరణాన్ని చల్లబరిచింది.

**వాతావరణ సూచన ఏంటి?**

భారత వాతావరణ శాఖ సూచనల ప్రకారం ఢిల్లీ లో ఈ రోజంతా తేలికపాటి వర్షం కొనసాగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఢిల్లీ, గురుగ్రామ్లో మధ్యాహ్నం 2:55 వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా, నోయిడా, గాజియాబాద్లో ఎల్లో అలర్ట్ అమల్లో ఉంది. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

**ట్రాఫిక్ ఇబ్బందులు..విమాన సర్వీసులపై ప్రభావం**

విమాన సంస్థల కీలక సూచనలు వర్షం కారణంగా విమాన సేవలపై కూడా ప్రభావం పడింది. ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి ప్రముఖ విమానయాన సంస్థలు ప్రయాణికులకు కీలక సూచనలు జారీ చేశాయి. ఇండిగో సోషల్ మీడియా పోస్ట్లో ఢిల్లీలో నిరంతర వర్షం, ఉరుములతో కూడిన వానల కారణంగా విమాన సేవలు ఆలస్యం కావచ్చని తెలిపింది. మా బృందం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని, వాతావరణం మెరుగైన వెంటనే సేవలు సాధారణ స్థితికి వస్తాయని ప్రకటించింది. ముందుగానే బయలుదేరాలి అదే సమయంలో, ఎయిర్ ఇండియా కూడా ఢిల్లీ నుంచి వచ్చే, వెళ్లే విమానాలు వర్షం కారణంగా ప్రభావితమవుతాయని తెలిపింది. విమానయాన సంస్థలు ప్రయాణికులకు తమ విమాన స్థితిని ఆన్లైన్లో తనిఖీ చేసుకోవాలని, రోడ్లపై ట్రాఫిక్ ఆలస్యం కారణంగా కొంత ముందుగానే బయలుదేరాలని సూచించాయి. మీ విమాన స్థితి గురించి మా వెబ్సైట్ లేదా యాప్



ద్వారా చెక్ చేసుకోవాలని కోరింది. రోడ్లపై ట్రాఫిక్ జామ్ల కారణంగా ముందుగానే బయలుదేరాలని సూచించింది. ఢిల్లీ ఎయిర్పోర్ట్ సూచన ఇదే సమయంలో ఢిల్లీ ఎయిర్పోర్ట్ కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. ఎయిర్పోర్ట్లో ప్రస్తుతం విమానాల ఆపరేషన్లు సరిగానే జరుగుతున్నాయని తెలిపింది. ఈ వర్షం కారణంగా ఢిల్లీ, ప్రాంతంలో ప్రయాణం చేసే వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. విమానంలో ప్రయాణించే ముందు విమాన స్థితిని ఆన్లైన్ ద్వారా చెక్ చేసుకుని వెళ్లాలని కోరింది. వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలిచి ట్రాఫిక్ జామ్లు ఏర్పడే అవకాశం ఉంది. కాబట్టి, ఎయిర్పోర్ట్కు ముందుగానే బయలుదేరాలని సూచించింది. దీంతోపాటు వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని వెల్లడించింది.

# ప్రతిసారీ సాంకేతికతను పంచుకోని మన మిత్ర దేశాలు



**ఏరో టెక్ ఇండియా 2025 కార్యక్రమంలో ఎయిర్ మార్షల్ ఏకే భారతి**

న్యూఢిల్లీ : మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశీయంగా ఆయుధాలు, క్షిపణుల తయారీని ప్రోత్సహించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఎయిర్ మార్షల్ ఏకే భారతి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని.. మన మిత్ర దేశాలు ఎల్లవేళలా మనతో సాంకేతికతను పంచుకుంటారనే నమ్మకం లేదన్నారు. కాబట్టి భవిష్యత్తు యుద్ధాల్లో విజయం సాధించాలంటే దేశీయంగా ఆయుధ తయారీ మరింత పెంచడమే మార్గమన్నారు. దీనికోసం దేశంలో పరిశోధనలు, అభివృద్ధిని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏరో టెక్ ఇండియా 2025 కార్యక్రమంలో ప్రసంగించిన భారతి ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం స్వదేశీ ఆయుధ తయారీ చాలా తక్కువ మొత్తంలో.. నెమ్మదిగా కొనసాగుతోందని ఎయిర్ మార్షల్ భారతి అన్నారు. ఇలాగేఉంటే భవిష్యత్తులో ఇతర దేశాలతో పోటీపడడం కష్టమవుతుందన్నారు. భవిష్యత్తు యుద్ధాలలో గెలుపొందాలంటే కీలకమైన సాంకేతిక పరిజ్ఞానాలలో వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని సాధించాలని.. ఇందుకు భారత్ మరింత దూకుడుగా వ్యవహరించాల్సి ఉందన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలు మరింత వేగవంతమవ్వాలని సూచించారు. స్వదేశీ ఆయుధాలను అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ అది చాలా నెమ్మదిగా జరుగుతుందన్నారు. డ్రోన్లు, మానవరహిత వ్యవస్థలు, ఏఐ సాంకేతిక భవిష్యత్తును శాసిస్తాయని.. రోబోలు మానవులతో కలిసి పోరాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్లో స్వదేశీ ఆయుధాల శక్తిని ప్రపంచదేశాలు చూశాయని.. అదేవిధంగా మరిన్ని ఆయుధాల తయారీకి నడుం బిగించాలన్నారు. ఇతర దేశాల నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకోడాన్ని తగ్గించుకోవాలని సూచించారు. దేశంలో యుద్ధ విమానాలు, ఎయిర్ టు ఎయిర్ క్షిపణులు, స్టాండ్ ఆఫ్ ఆయుధాల కొరత తీవ్రంగా ఉందన్నారు. భవిష్యత్తు పరిస్థితులను దృష్టిలోఉంచుకొని వాటి తయారీకి చర్యలు .

# లండన్‌లో గాంధీ విగ్రహం ధ్వంసం

**తీవ్రంగా స్పందించిన భారత్**



లండన్: లండన్లో మహాత్మాగాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. లండన్లోని టావిస్టాక్ స్క్వేర్లో ఉన్న గాంధీ విగ్రహంపై నల్ల రంగుతో విద్వేష పూరిత వ్యాఖ్యలు రాశారు. మహాత్ముని జయంతికి మూడు రోజుల ముందు జరిగిన ఈ ఘటనపై అక్కడి భారత రాయబార కార్యాలయం తీవ్రంగా ఖండించింది. ఈ పిచ్చి రాతలను సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించింది. అహింస వారసత్వంపై జరిగిన దాడిగా పేర్కొంది. మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేయడం పాటు తీవ్రంగా ఖడిస్తున్నామని భారత రాయబార కార్యాలయం ఎక్స్ వేదికగా వెల్లడించింది. మహాత్ముని జయంతి (అక్టోబర్ 2)ని ప్రతి ఏడాది అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కాగా, ప్రముఖ కళాకారిణి ఫ్రెడ్డా బ్రిలియంట్ రూపొందించిన గాంధీజీ కాంస్య విగ్రహాన్ని లండన్లోని టావిస్టాక్ స్క్వేర్లోని యూనివర్సిటీ కాలేజ్ సమీపంలో 1968లో ప్రతిష్ఠించారు. విగ్రహ ధ్వంసం గురించి స్థానిక అధికారులకు సమాచారం ఇచ్చారు. విగ్రహాన్ని తిరిగి పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు.

# ట్రంప్ తప్పు చేస్తున్నారు

**భారత్ విషయంలో అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు ఆగ్రహం**



వాషింగ్టన్: రష్యా నుంచి చమురు కొనొద్దన్న తన హెచ్చరికలను పట్టించుకోని భారత్పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు భారత్తో వ్యవహరిస్తున్న తీరుపై సొంతదేశం నుంచే అనేక విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ సైతం ట్రంప్ చర్యలపై మండిపడ్డారు. ఈ విషయంలో రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్న చైనాను వదిలేసి.. కేవలం భారత్పైనే ఆంక్షలు విధించడాన్ని తప్పుపట్టారు. చైనా, రష్యాను వదిలేసి భారత్పై మాత్రమే సుంకాలు విధించటం ఏమిటని ప్రశ్నించారు. ఈ సుంకాలను వాణిజ్యం గురించి కాకుండా వ్యక్తిగత కక్షతో విధిస్తున్నట్లు ఉందన్నారు. సరిగ్గా ఆలోచించకుండా ట్రంప్ తీసుకున్న నిర్ణయాల వల్ల అమెరికా ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామిని కోల్పోయే ప్రమాదం ఉందని జాన్ బోల్టన్ ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ కొన్ని లక్ష్యాలతో రెండోసారి అధికారంలోకి వచ్చారని..వాటిని నెరవేర్చుకోవడం కోసం దేనికైనా సిద్ధమైపోతున్నారని ఆరోపించారు. అమెరికా రాజకీయాల్లో ఆయన ఏమాత్రం ఆమోదయోగ్యం కాని విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అమెరికాలో గతంలో ఎప్పుడూ ఈ విధంగా జరగలేదని.. భవిష్యత్తులో మళ్లీ ఈ పరిస్థితులు రావద్దని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## త్రివిధ దళాల అద్భుత కలయికకే ఆపరేషన్ సిందూర్

**మూడింటి మధ్య సమన్వయం ఎంతో కీలకం**

**రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్**



న్యూఢిల్లీ : త్రివిధ దళాలను ఉద్దేశించి మంగళవారం దిల్లీలో రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ మాట్లాడారు. ఆర్మీ, ఎయిర్ఫోర్స్, నేవీల మధ్య సమన్వయం ఎంతో కీలకమన్నారు. మారుతున్న యుద్ధరీతులకు అనుగుణంగా అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని సూచించారు. త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఓ ఉదాహరణ అని చెప్పారు. "మన సాయుధ దళాలు ఎన్నో సంవత్సరాల అనుభవంతో ఆడిట్ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి. ప్రస్తుతకాలంలో అవన్నీ అనుసంధానమై ఉండటం ముఖ్యం. విడివిడిగా పనిచేయడం వల్ల నిర్ణయం తీసుకోవడం సవాలుగా మారుతుంది. ఒక సమగ్ర వ్యవస్థ సైన్యం విశ్వాసాన్ని పెంచుతుంది. నేటి ప్రపంచంలో మనం సైబర్ దాడులు, సమాచార యుద్ధ ముప్పును ఎదుర్కొంటున్నాం. దాంతో త్రివిధ దళాల పనిని సమన్వయం చేసే వ్యవస్థను మనం అభివృద్ధి చేసుకోవాలి. అందుకోసం రక్షణశాఖ నుంచి సాధ్యమైన మద్దతు లభిస్తుంది. అలాగే చర్చలు ఉండాలి. ఆ చర్చల వేళ నాయకత్వ పాత్ర చాలా ముఖ్యమైంది. ఈ సంస్కరణలు ఎందుకు అవసరమో ప్రతి అడుగులోనూ స్పష్టంచేయాల్సి ఉంటుంది. ప్రతి సంస్కరణ ప్రాధాన్యాన్ని ఉద్యోగి అర్థం చేసుకున్నప్పుడే అది విజయవంతమవుతుంది. ఇతర దేశాల నుంచి ఉత్తమ పద్ధతులను మనం అందిపుచ్చుకోవచ్చు. అదే సమయంలో ప్రతి దేశానికి కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉంటాయి. వాటి ఆధారంగానే పరిష్కారాలు ఉండాలి" అని మంత్రి వెల్లడించారు.

# పాక్‌లో భారీ పేలుడు, కాల్పులు

**టియర్ కోర్ లక్ష్యంగా దాడి..?**



పెషావర్ః : పాకిస్థాన్లోని క్వెట్టా ప్రాంతం భారీ పేలుడుతో దద్దరిల్లింది . అక్కడే కాల్పుల మోత వినిపించింది. ఫ్రాంటియర్ కోర్ కేంద్రకార్యాలయం సమీపంలో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. ఆ భద్రతాసిబ్బంది లక్ష్యంగా దాడి జరిగినట్లు తెలుస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం. బలోచిస్థాన్లోని క్వెట్టా నగరంలో పారామిలిటరీ బలగాలకు చెందిన ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయం సమీపంలో పేలుళ్ల ఘటన జరిగింది . దాంతో దాని చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇళ్లు, భవనాల కిటికీ అద్దాలు పగిలిపోయాయి. అప్పటికే ఆందోళన చెందుతున్న ప్రజలకు కాల్పుల మోత వినిపించింది. ఈ వరుస ఘటనలు స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించాయి. దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు బలగాలు గాలింపు చేపట్టాయి. అత్యంత తీవ్రతతో జరిగిన పేలుడుకు గల కారణాలపై దర్యాప్తు జరుగుతోంది. క్షతగాత్రులను వెంటనే దగ్గర్లోని ఆసుపత్రులకు తరలించారు. దాంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితిని విధించారు. ఈ ఘటనలో ఇప్పటివరకు 13మంది ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం ఈ ఘటనలో 32 మంది గాయపడ్డారు. ఈ నెల ప్రారంభంలో క్వెట్టాలో బలోచిస్థాన్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకుడు అతావుల్లా మెంగల్ వర్ధంతి నేపథ్యంలో కూడా ఆత్మాహుతి దాడి జరిగింది.



"మీకు ఏమి జరుగుతుందో కాదు, దానికి మీరు ఎలా స్పందిస్తారనేది ముఖ్యం."
- ఎపిక్టెటస్



"కొన్నిసార్లు ప్రశ్నలు సంక్లిష్టంగా ఉంటాయి మరియు సమాధానాలు సరళంగా ఉంటాయి."
- డాక్టర్ స్యూస్



"విజయం సాధారణంగా దాని కోసం వెతకడానికి చాలా బిజీగా ఉన్నవారికే వస్తుంది."
- హెన్రీ డేవిడ్ థోరియా



# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

● తెలుగు రాష్ట్రాలకు మూడు రోజుల పాటు వర్ష సూచన ● తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
● ప్రాజెక్ట్‌ల్లోకి భారీగా వస్తోన్న వరద ● ధవళేశ్వరం దగ్గర కాస్త తగ్గిన గోదావరి ఉధృతి
● కృష్ణా నదికి కొనసాగుతున్న వరద ప్రవాహం.. ● అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ శాఖ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలుగు రాష్ట్రాలను ఇప్పట్లో వర్షాలు వదిలేలా లేవు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాంతో వాగులు వంకలు ఉప్పొంగుతున్నాయి. వరుసగా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించింది. ఈ క్రమంలోనే వాతావరణశాఖ మరో కీలక హెచ్చరికలు చేసింది. బంగాళాఖాతంలో రేపు మరో అల్పపీడనం ఏర్పడుతుందని.. దాని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తెలంగాణలో మరో నాలుగు రోరజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అటు ఏపీలోనూ అక్కడక్కడ ఓ మోస్తరు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాకుండా రేపటి వరకు వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ సూచనలు చేసింది. మరోవైపు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా, గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కృష్ణానదికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో పరీవాహక ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. పలు చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. పంట పొలాలు నీట మునిగాయి. ముంపు ప్రాంతాల నుంచి ప్రజలను పునరావాసకేంద్రాలకు తరలించారు. దాంతో ప్రకాశం బ్యారేజి దగ్గర వరద ప్రవాహం భారీగా ఉంది. తూర్పుగోదావరి జిల్లాలో గోదావరి వరద ఉధృతి కాస్త తగ్గింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ దగ్గర మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరించారు అధికారులు. బ్యారేజీ వద్ద 11.70 అడుగులకు గోదావరి వరద నీటిమట్టం తగ్గింది. బ్యారేజ్ కి సంబంధించిన 175 గేట్లు ఎత్తివేసి 9 లక్షల 70 వేల క్యూసెక్కుల మిగులు జలాలు సముద్రంలోకి విడుదల చేసారు. అయితే, తెలుగు రాష్ట్రాల్లో వరుసగా కురుస్తున్న వానలకు అన్నదాతకు భారీ నష్టాన్ని మిగిల్చాయి. చేతికొచ్చిన పంటలు నీట మునగడంతో ఆందోళన చెందుతున్నారు. వేల పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తుంటే నిత్యం కురుస్తున్న వర్షాలతో పొలాలు నీట మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి, మొక్కజొన్న, వరి లాంటి ప్రధాన పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. మరోవైపు.. పొలంలో ఇసుకమేటలు ఏర్పడ్డాయి. కృష్ణానదికి ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి దిగువకు ఆరు లక్షల క్యూసెక్కులకు పైగా వరదనీటిని విడుదల చేస్తున్నారు. దీంతో పులిచింతల ప్రాజెక్టు నిండింది. వరద ఎక్కువగా ఉండడంతో ప్రాజెక్టు నుంచి 16 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు అధికారులు. వరదప్రవాహం భారీగా ఉండడంతో కృష్ణాతీర ప్రాంతంలోని



పలు ప్రాంతాలు ముంపుకు గురయయాయి. దాచేపల్లి మండలం రామాపురంలో మత్స్యకారుల కాలనీ పూర్తిగా నీటమునిగింది. రామాపురంలో పంటపొలాలు ముంపుకు గురయ్యాయి. అచ్చంపేట మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అమరావతి మండలం పెదమద్దూరులో వందల ఎకరాల పంట నీట మునిగింది. పంట పొలాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. దాంతో ఆయా ప్రాంతాలలో, మిర్చి, పత్తి, మినుము, కంది లాంటి పంట పొలాల్లోకి నీరు చేరడంతో పంటలు పూర్తిగా నాశనం అయ్యాయి. ఇటు తెలంగాణలోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలకు పంటలు పూర్తిగా నీట మునిగాయి. కొన్ని చోట్ల వరద ప్రవాహంతో నేలకొరిగాయి. మరికొన్ని చోట్ల పంటలు వాగులు, వరదల్లో కొట్టుకుపోయాయి. చేతికొచ్చిన పంట నాశనం అవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎవరిని మోసం చేయడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల

● బీహార్, మహారాష్ట్రలలో రిజర్వేషన్లపై నమోదైన కేసులను సుప్రీంకోర్టు కొట్టివేసింది ● కోర్టుకు వెళ్లవద్దని మంత్రులు చెబుతున్నారు.. వెళితే అభ్యంతరమేమిటీ
● మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశ్న



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : న్యాయ స్థానంలో చెల్లవని తెలిసినా గానీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి గందరగోళానికి గురి చేస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శించారు. ఎవరిని మోసం చేయడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని ఆయన ప్రశ్నించారు. హన్మకొండ జిల్లా కమలాపూర్‌లో ఆయన మాట్లాడుతూ బీహార్, మహారాష్ట్రలలో రిజర్వేషన్లపై నమోదైన పలు కేసులను సుప్రీంకోర్టు కొట్టివేసిందని అన్నారు. ఎవరూ కోర్టుకు వెళ్లవద్దని ముగ్గురు మంత్రులు చెబుతున్నారని, కోర్టుకు వెళితే అభ్యంతరం ఏమిటని ప్రశ్నిస్తున్నానని ఈటల అన్నారు. ఎన్నికల్లో ఓటు కోసం డబ్బులు ఖర్చు పెట్టవద్దని రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెబుతోందని అన్నారు. నల్గొండ జిల్లాలోని గిరిజన తండాల్లో బీసీలు లేకున్నా రిజర్వేషన్ ప్రకటించారని విమర్శించారు. తమ పార్టీ తరపున శాసనసభలో, మండలిలో పూర్తిగా మద్దతు ఇచ్చామని అన్నారు. రిజర్వేషన్ల విషయంలో బీజేపీని అనవద్దని సూచించారు.



# డ్రగ్స్‌పై ఉక్కుపాదమే

● ఫోన్ ట్యాపింగ్‌పై చర్యలు ● సీపీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసుపై రివ్యూ చేస్తామని.. అనంతరం చర్యలపై ఆలోచిస్తామని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. ప్రజల సురక్షితం జీవనానికి పీపుల్ వెల్ఫేర్ పోలీస్ విధానాన్ని తీసుకు వస్తున్నామని పేర్కొన్నారు. సీపీగా కొత్త సంస్కరణలు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని ఉద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్ సీపీగా వీసీ సజ్జనార్ బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం వీసీ సజ్జనార్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. హైదరాబాద్ సీపీగా తాను చార్జ్ తీసుకున్నానని.. తనకు అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికీ ధన్యవాదాలు తెలిపారు వీసీ సజ్జనార్. తనకున్న గత అనుభవంతో హైదరాబాద్ సీపీగా విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు. టీం వర్క్‌కు మారుపేరు హైదరాబాద్ కమిషనరేట్ అని ప్రశంసించారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని పండుగలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిపామని తెలిపారు. హైదరాబాద్ పోలీసులు సెన్సేషనల్ కేసులు ఛేధించారని కొనియాడారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక సిటిజన్ ఒక పోలీస్ ఆఫీసర్ అని నొక్కిచెప్పారు. పౌరులు సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలని ఆకాంక్షించారు. పీపుల్స్, ఫ్రెండ్లీ పోలీసుకు తెలంగాణ పోలీసులు మారుపేరని కీర్తించారు. పీపుల్ వెల్ఫేర్ పోలీసుగా తయారు చేస్తామని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య ఉందని చెప్పుకొచ్చారు. పీపుల్ వెల్ఫేర్ పోలీస్ కాన్సెప్ట్‌తో ముందుకు వెళ్లామని తెలిపారు. హైదరాబాద్ విశ్వ నగరం.. మనకు డ్రగ్స్ పెద్ద సమస్య అని వెల్లడించారు వీసీ సజ్జనార్. 'డ్రగ్స్‌పై, రౌడీ షీటర్లపై ఉక్కుపాదం మోపుతాం.. పీడీ యాక్టులు పెడతాం. అంతకు ముందు డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారి కేసులు పున: పరిశీలిస్తాం. నిందితులకు సంబంధించిన డేటా బేస్ తయారు చేస్తాం. ఈగల్ టీంని మరింత బలోపేతం చేస్తాం. తెలంగాణ ప్రభుత్వం కూడా డ్రగ్స్‌పై సీరియస్‌గా ఉంది. డ్రగ్స్‌ని అరికట్టడమే హైదరాబాద్ పోలీసులు టాప్ ప్రయారిటీ. రోజుకో కొత్త రకం సైబర్ కేసులు నమోదు అవుతున్నాయి. ప్రజలు సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ లాంటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డబ్బు ఎవరికీ ఊరికే రాదు.. అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెరగాలి. సే నో టు డ్రగ్స్ అంటూ నేను మొదలు పెట్టిన క్యాపెయిన్ విజయవంతం అయింది. బెట్టింగ్ యాప్‌లు బ్యాన్ అయ్యాయి.. జనాల్లో అవగాహన పెరిగింది. ఆన్‌లైన్ బెట్టింగ్, ప్రజలకు హాని కలిగించే యాప్‌లను ఎవరూ ప్రమోట్ చేయొద్దు. కల్తీ ఆహారం పెద్ద సమస్యగా మారింది. ఈ అంశాలపై సమగ్ర దృష్టి సారిస్తాం. ఆహారంలో కల్తీ చేసే గ్యాంగ్‌లపై ఉక్కుపాదం మోపుతాం. ట్రాఫిక్ సమస్య రోజు రోజుకూ జటిలం అవుతోంది. జీఎస్టీ తగ్గడంతో వాహనాల సంఖ్య పెరిగాయి. ట్రాఫిక్‌పై లాంగ్ టర్మ్ లక్ష్యం పెట్టుకుని పని చేస్తాం' అని వీసీ సజ్జనార్ తెలిపారు.

## అక్టోబర్ 2న గాంధీ జయంతి

● దసరాకు హైదరాబాద్‌లో మాంసం దుకాణాల బంద్
● అమ్మకాలను నిషేధిస్తూ ఉత్తర్వులను జారీ చేసిన జీహెచ్ఎంసీ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రోజులు గడుస్తున్నకొద్దీ.. మద్యం.. మాంసం వినియోగం అంతకంతకూ పెరుగుతున్నాయి. గతంతో వారానికి ఒకసారి ముక్క అంటే అదో పండుగలా ఉండేది. ఇప్పుడు వారంలో ఎన్ని ఎక్కువసార్లు అవకాశం ఉంటే అన్ని సార్లు ముక్క తినకుంటే ముద్ద దిగని పరిస్థితి. ఇలాంటి వేళ.. దసరా లాంటి పెద్ద పండుగ వేళ.. ముక్క లేని పరిస్థితికి మించిన నరకం ఇంకేం ఉంటుంది. కానీ.. ఈ దసరాకు హైదరాబాద్ మహానగర వ్యాప్తంగా 'ముక్క' అమ్మకాలపై పరిమితులు విధిస్తూ.. షాపులు తెరవకూడదన్న నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. పండుగ వేళ.. అది దసరా రోజున ముక్క లేకుండా ఉండటమా? అని చాలామంది క్వశ్చన్ చేయొచ్చు. కానీ.. ఈసారి దసరా గురువారం అంటే.. అక్టోబరు 2న వచ్చింది. ఈ రోజుకు ఉన్న మరో ప్రత్యేకత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి కూడా. ఈ నేపథ్యంలో మద్యం.. మాంసం ప్రియుల ఉత్సాహానికి బ్రేకులు వేసేలా.. ఆ రోజు మాంసం అమ్మకాలను నిషేధిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది జీహెచ్ఎంసీ. దీంతో అక్టోబరు 2న ఎద్దులు.. గొర్రెలు.. మేకల వధుశాలలు.. అలాగే రిటైల్ మాంసం.. బీఫ్ దుకాణాల్నిమూసి వేయాలని జీహెచ్ఎంసీ ఆదేశించింది. జీహెచ్ఎంసీ చట్టం 1955లోని విభాగం 533(బి) ప్రకారం ఈ నెల 24న జరిగిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదించిన దాని ప్రకారం ముక్క అమ్మకాలపై నిషేధాన్ని విధిస్తూ సోమవారం జీహెచ్ఎంసీ ఆదేశాల్ని జారీ చేసింది. దీనికి అధికారులంతా సహకరించాలని.. మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణ చేపట్టి గాంధీ జయంతి పవిత్రను కాపాడేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 7న పాలస్తీనా సంఘీభావ ర్యాలీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పాలస్తీనా భూభాగంపై ఇజ్రాయిల్ దాడికి పాల్పడి అక్టోబర్ 7వ తేదీనాటికి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఇజ్రాయిల్ దాష్టీకాలను ఖండిస్తూ, పాలస్తీనాకు సంఘీభావంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నాం. ఈ ర్యాలీలో వామపక్ష పార్టీలు, ప్రజాస్వామ్య లౌకిక రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పెద్దఎత్తున పాల్గొంటాయి. ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొంటున్న ఈ ర్యాలీలో ప్రజలు, ప్రజాతంత్రవాదులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ రోజు హైదరాబాద్‌లోని సిపిఎం రాష్ట్రకార్యాలయం ఎంబి భవన్‌లో సిపిఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి జాన్ వెస్లీ అధ్యక్షతన వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, సిపిఐ జాతీయ నాయకులు ఈటీ నర్సింహ, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్రకార్యదర్శి పోటు రంగారావు, నాయకులు రమ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర జెవి చలపతిరావు, ఎంసిపిఐ(యు) రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, ఆర్ఎస్‌పి రాష్ట్రకార్యదర్శి జానకి రాములు, ఎస్‌యుసిఐ(సి) రాష్ట్రనాయకులు భరత్ పాల్గొన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ జాతి హత్యాకాండను కొనసాగిస్తున్నది.

ఎడతెరపి లేకుండా గాజా భూభాగం మీద బాంబులు కురిపిస్తూనే ఉన్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతాన్యాహుల మధ్య జరిగిన చర్చలలో గాజా నుండి పాలస్తీనియన్లను తరిమివేసి ఆ భూభాగాన్ని ఆక్రమించుకోవాలనే లక్ష్యం స్పష్టంగా కన్పడుతున్నది.

ఇజ్రాయిల్‌కు బేషరతుగా అమెరికా అండదండలు అందిస్తూ సహకరిస్తున్నది. గాజాలోకి మానవతా సాయం ప్రవేశించకుండా నిరోధిస్తూ ఆ ప్రాంత ప్రజానీకాన్ని ఆకలితో మాడ్చేస్తున్నది. క్షుద్బాధకు తాళలేక పిల్లలు, పెద్దలు మరణిస్తున్న వార్తలు కలిచి వేస్తున్నాయి. గాజాలో క్షామ పరిస్థితులు నెలకొన్నాయని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. గాజాలో నెలకొన్న దుర్భర పరిస్థితులను, ఇజ్రాయిల్ దాష్టీకాలను గురించి వార్తలు అందిస్తున్న జర్నలిస్టులను పథకం ప్రకారం ఇజ్రాయిల్ సేనలు హతమారుస్తున్నాయి.



ఆఖరుకి ఆసుపత్రులను కూడా బాంబు దాడులతో ధ్వంసం చేస్తున్నారు. గాజా భూభాగం శిధిలాల కుప్పలా మారింది. ఇజ్రాయిల్ పచ్చి క్రూరరాజ్యంలా వ్యవహరిస్తున్నదని ఈ దాడులు నిరూపిస్తున్నాయి. అంతర్జాతీయ న్యాయసూత్రాలు, రాయబార ప్రమాణాలను ఇజ్రాయిల్ అతిక్రమిస్తున్నది. ఇజ్రాయిల్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వ వైఖరిని సమావేశం తీవ్రంగా ఖండించింది. పాలస్తీనాకు సంఫీభావంగా చేస్తున్న కార్యక్రమంతో పాటు మన దేశంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లకు నిరసనగా చేపట్టాల్సిన కార్యక్రమంపై చర్చ జరిగింది. త్వరలో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని నాయకులు ప్రకటించారు.

## ఎంఎల్‌ఏ కాలేరు వెంకటేష్ వ్యాఖ్యలను ఖండించిన సీపీఎం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీపీఐ(ఎం) హైదరాబాదు సెంట్రల్‌సిటీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడ్కైన మహేందర్‌పై అంబర్‌పేట్ ఎంఎల్‌ఏ కాలేరు వెంకటేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలు దుర్భాషలను సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజల తరపున పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులపై దౌర్జన్యాలకు పాల్పడితే ప్రజల నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నది.

ఈ రోజు అంబర్‌పేట్ ఏరియాలో వరదబాధితులకు పురుగులతో కూడిన బియ్యాన్ని ఎంఎల్‌ఏతో పాటు, అధికారులు పంచుతుండగా మహేందర్ మరియు సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు అడ్డుకుని నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేసారు. దీన్ని జీర్ణించుకోలేని స్థానిక ఎంఎల్‌ఏ కాలేరు వెంకటేష్ నోటికొచ్చినట్లు బూతులు తిడుతూ, అక్కడినుండి ఈడ్చుకెళ్ళాలని, తర్వాత వాని అంతు చూస్తానని మహేందర్‌ను బెదిరించడం సరైందికాదు. ప్రజాప్రతినిధిగా ఉండి, ప్రజాస్వామ్యబద్దంగా ఉండాల్సిన ఎంఎల్‌ఏ సీపీఐ(ఎం) నాయకునిపై ఇలాంటి బెదిరింపులకు పాల్పడడం సరైందికాదు. సీపీఐ(ఎం) పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇలాంటి బెదిరింపులకు, దౌర్జన్యాలకు భయపడే వారు కాదు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే తీవ్ర మూల్యం చెల్లించక తప్పదని ఎంఎల్‌ఏ వెంకటేష్‌ను సీపీఐ(ఎం) హెచ్చరిస్తున్నదన్నారు.

## హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ తనిఖీ

### ద.మ రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మంగళవారం నాడు సికింద్రాబాద్ డివిజన్‌లోని హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్ మరియు ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ స్టేషన్‌లో అందుబాటులో ఉన్న ప్రయాణీకుల సౌకర్యాలు మరియు వసతులను సమీక్షించారు. బుకింగ్ కౌంటర్, వెయిటింగ్ రూమ్, స్టేషన్ మాస్టర్ కార్యాలయం మరియు స్టేషన్‌లోని సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని కూడా ఆయన పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా హైటెక్ సిటీ స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని కూడా జనరల్ మేనేజర్ పరిశీలించారు. పునరాభివృద్ధి పనుల పురోగతిపై డివిజనల్ అధికారులు వివరణాత్మక నివేదికను సమర్పించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయడానికి పనులను మరింత వేగవంతం చేయాలని జనరల్ మేనేజర్ అధికారులను ఆదేశించారు.

# భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం

● క్రమంగా పెరుగుతోన్న గోదావరి నీటిమట్టం
● 50 అడుగుల వద్ద ప్రవహిస్తోన్న నీరు ● రెండో ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాచలం : ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు గోదావరి నీటిమట్టం 50 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. ఈరోజు ఉదయం గోదావరి నీటిమట్టం 48 అడుగులు దాటడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. నీటిమట్టం పెరగడంతో భద్రాచలం నుంచి పలు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద గోదావరి నీటిమట్టం ఉధృతంగా ప్రవహించడంతో విద్యుత్ స్తంభాలు, స్నాన కట్టాల వద్ద మెట్లు వరదనీటిలో మునిగాయి. కళ్యాణ కట్ట భవనం వరకు వరద నీరు చేరాయి. నీటిమట్టం ఉధృతంగా పెరగడంతో గోదావరి నదిలో స్నానాలు ఆచరించే భక్తులు నదిలోనికి వెళ్లవద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది ఐదో సారి గోదావరి వరదలు రావడంతో వివిధ రహదారులు మూసివేయడంతో లోతట్టు ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు మిర్చి పత్తి పంటల వద్దకు వరద నీరు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

43 అడుగులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ : నిన్న ఉదయం గోదావరి నీటిమట్టం 43 అడుగులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసారు. ఈరోజు ఉదయం 48 అడుగులను దాటడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. నీటిమట్టం పెరగడంతో చర్ల దుమ్ముగూడెం వాజేడు వెంకటాపురం మండలాలకు వెళ్లే ప్రధాన రహదారిపై దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద వరద నీరు చేరడంతో ఆయా మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భక్తులు నది లోపలికి వెళ్లవద్దని అధికారులు ఆదేశాలు : ముంపు మండలాలకు వెళ్లే



రహదారిపై మురుమూరు గ్రామం వద్ద నీరు చేరడంతో కూనవరం వీఆర్ పురం చింతూరు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు భద్రాచలం స్నాన ఘట్టాల వద్ద వరద ప్రవాహం పెరిగింది. నదిలో ప్రస్తుతం 11లక్షల 67,657 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. నీటిమట్టం పెరగడంతో స్నానఘట్టాల ప్రాంతం వద్ద చాలా మెట్లు వరద నీటిలో మునిగాయి. నదిలో స్నానాలు ఆచరించే భక్తులు నది లోపలికి వెళ్లవద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ముందు జాగ్రత్త చర్యగా నది వద్ద లాంచీలను పడవలను గజ ఈతగాలను సిద్ధంగా ఉంచారు. ఈ సీజన్లో ఇప్పటికి వరకు 3 సార్లు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మహారాష్ట్రలో భారీ వర్షాలకు తోడు, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న వానలు, ఎగువ నుంచి వస్తున్న వరదతో నీరంతా గోదావరిలోకి చేరుతోంది. ప్రస్తుతం తెలంగాణలోని అన్ని డ్యాములు నిండుకుండలా మారాయి. వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు వదిలిపెడుతున్నారు.

## దూలపల్లి తెలంగాణ అటవీ అకాడమీలో 37వ బ్యాచ్ అటవీ సిబ్బంది కాన్వకేషన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దూలపల్లి తెలంగాణ అటవీ అకాడమీలో 37వ బ్యాచ్ అటవీ సిబ్బంది కాన్వకేషన్ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అటవీదళాల ప్రధాన సంరక్షిణాధికారిణి డా. సువర్ణ, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా శిక్షణ పొందిన అభ్యర్థుల నుంచి ఆమె గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అడవుల సంరక్షణను కాపాడటంలో బీట్ అధికారుల బాధ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి రక్షణ, మరియు గ్రామీణ సమాజం సహకారంతో అడవులను కాపాడాలని పిలుపునిచ్చారు. అడవుల పరిరక్షణలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ బ్యాచ్‌లో 80 మంది అభ్యర్థులు 6 నెలలు శిక్షణ పొందినట్లు అకాడమీ డైరెక్టర్ డా. ఆశా తెలిపారు.. శిక్షణ పొందిన అభ్యర్థులందరికీ వారందరికీ ఉత్తీర్ణత సర్టిఫికెట్లు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ అటవీ వర్గానికి చెందిన బీ.బాబయ్య ఉత్తమ శిక్షణార్థిగా ఎంపికయ్యారు. ఆయనకు పది వేల నగదు పురస్కారం, సన్మాన పతకం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ ఈలు సింగ్ మేరు,ఫీల్డ్ డైరెక్టర్ లింగరెడ్డి, ఎం.జి.ఆర్. ఆంజనేయులు, శివకుమార్,రవికుమార్,సాయిశ్రీ, ఇతర అటవీ అధికారులు పాల్గొన్నారు.

## సిమెంట్ మాటున గంజాయి

### అబ్దుల్లాపూర్ మెట్‌లో రూ. 6 కోట్ల గంజాయి పట్టివేత

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: మత్తుపదార్థాల నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టిన వాటిని పూర్తిగా.. అరికట్టలేకపోతోంది. దుండగులు ఎక్కడో ఓ చోట అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా కొనసాగిస్తూ.. భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుంది. ప్రభుత్వం ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న మాదకద్రవ్యాల వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగల్ టీమ్ పోలీసులు ఇతర అధికారుల సహకారంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ.. మాదకద్రవ్యాల రవాణాను చాల వరకు అడ్డుకున్నారని చెప్పవచ్చు. ఈ మేరకు ఈగల్ టీమ్ చేపట్టిన దాడుల్లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. కాగా, తాజాగా మరోసారి నగరంలో భారీగా గంజాయి పట్టిబడింది. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీ మొత్తంలో గంజాయి పట్టుకున్నట్లు రాచకొండ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీగా గంజాయిను పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని ఒడిశా నుంచి రాజస్థాన్‌కు తరలిస్తుండగా అబ్దుల్లాపూర్ మెట్టు, కొత్తగూడ వద్ద తనిఖీ చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. దుండగులు అతి తెలివితో.. డీసీఎం వ్యానులో సిమెంట్ బ్యాగుల చాటున గంజాయి దాచినట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగా.. డీసీఎంను తనిఖీ చేయగా.. ఆ సిమెంట్ బ్యాగుల మధ్య 1210 కిలోల గంజాయిను గుర్తించినట్లు పేర్కొన్నారు. గంజాయి విలువ సుమారుగా రూ.6 కోట్లుగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, డీసీఎంను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## స్థానిక సంస్థల్లో పోటీ చేస్తాం

● దళిత బహుజన పార్టీ గుర్తు అగ్గిపెట్టె
● పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ లో జరిగే స్థానిక సంస్థల ఎంపీటీసీ. జడ్పీటీసీ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ ఎన్నికల గుర్తు గా అగ్గిపెట్టె ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ కేటాయించడం జరిగిందని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి. కృష్ణ స్వరూప్ తెలిపారు. ఈ సందర్భంగా నేడు హైదరాబాద్ మీడియా కు ప్రెస్ నోట్ విడుదల చేసారు. ఈ ఎన్నికల్లో స్థానిక పంచాయతీ రాజ్ సంస్థలలో ప్రజలు ఎదురుకుంటున్న జీవన సామాజిక సమస్యలు పరిష్కారం కావాలంటే.. దళిత బహుజన పార్టీ అభ్యర్థులకు అగ్గిపెట్టె గుర్తు పైన ఓట్లు వేసి గెలిపించాలని.. దోపిడీ కుల పార్టీలను ఓడించాలని కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు.కేంద్రం. రాష్ట్ర ప్రభుత్వలనుండి పంచాయతీరాజ్ సంస్థల కు కేటాయించిన నిధులను పోరాటం చేసి రాబడతామని.. ఆ నిధులు తో స్థానికంగా ఉన్న పలు సమస్యలు తక్షణమే పరిష్కారం కోసం పార్టీ కృషి చేస్తుందన్నారు. రాష్ట్రమ్ లో పలు ఎంపీటీసీ. జడ్పీటీసీ స్థానాలకు తరుపున అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీచేస్తారని కృష్ణ స్వరూప్ ప్రకటించారు.

## దుర్గాదేవి ఆశీస్సులతో... తెలంగాణ ఫుడ్స్ దేశంలో మోడల్ ఇండస్ట్రీగా ఎదగాలి

### తెలంగాణ ఫుడ్స్ అధ్యక్షులు జనక్ ప్రసాద్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంలో తెలంగాణ ఫుడ్స్, నాచారం లో దుర్గా దేవి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ తెలంగాణ ఫుడ్స్ అధ్యక్షులు జనక్ ప్రసాద్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్, ఎండీ శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన, "దుర్గా దేవి ఆశీస్సులతో తెలంగాణ ఫుడ్స్ అభివృద్ధి చెందుతూ దేశంలోనే మోడల్ ఇండస్ట్రీగా నిలవాలని, కార్మికులు మరియు అధికారులు అందరూ అమ్మవారి దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. అలాగే తెలంగాణ ఫుడ్స్ విజయానికి కార్మికుల కృషి, అధికారుల నిబద్ధత ముఖ్య కారణమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియూసీ యూనియన్ ప్రధాన కార్యదర్శి దస్తగిరి, నాయకులు మల్లారెడ్డి, సుదర్శన్, రాజు, కృష్ణ రెడ్డి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనడం వల్ల ఈ ఉత్సవం మరింత ఆహ్లాదకరంగా, విజయవంతంగా ముగిసింది.



# జయ జయహే
# మహిషాసురమర్దిని

**మహిషాసుర మర్దిని అవతారం, సింహవాహనం మీద ఆలీడా పాదపద్ధతిలో, ఒక చేతిలో త్రిశూలాన్ని ధరించి, మహిషాసురుడిని సంహరిస్తున్న రూపంలో దర్శనమిస్తుంది. పరమేశ్వరుడు సర్వసిద్ధులను దేవికృప వల్లనే పొందాడని దేవీపురాణంలో ఉంటుంది. ఈ తల్లి శివుని పతిగా పొందడమే కాక! తన శరీరంలోని అర్ధభాగాన్ని ఆ పరమేశ్వరుడుకిచ్చి "అర్ధనారీశ్వరిగా" అవతరించింది. ఈ తల్లి చతుర్భుజి, సింహవాహిని. కుడివైపు చేతిలో చక్రం, గద ధరిస్తుంది. ఎడమచేతిలో శంఖాన్ని, కమలాన్ని ధరిస్తుంది. ఈ తల్లి కమలం మీద కూర్చొని ఉంటుంది. దేవి మహిషాసురమర్దనిగా రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించిన స్ఫూర్తితో, పూర్వం రాజులు ఈ శుభముహూర్తాన్నే దండయాత్రలకు ఎంచుకొనే వారని పురాణాల్లో చెప్పబడింది**

**మహిషాసురమర్దిని ప్రార్థనా శ్లోకం:**
**దేవ్యై శ్రీ మహిషాసుర మర్ది న్యైనమః**

దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' మరణంలేని జీవనం కోసం మేరు పర్వత శిఖరం చేరి బ్రహ్మదేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లిపోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, 'మహిషాసురా.., ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుక అన్నాడు. 'పితామహా%ౌ %,నేను అమరుణ్ణి కావాలి, నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా..పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషాసురుడు 'విధాతా...అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే ... ఆడది నా దృష్టిలో అబల ... ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధానమయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలనవరగర్వితుడైన మహిషాసురుడు దేవతల్తో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్ర పదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళ మూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగిఉంది.ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణదేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషాసురుని తరఫున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషిరూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు."ఆలీడా పాదపద్ధతిలో" ఇంతటి బలమైన రాక్షసున్నిమహిషాసురుని సంహరించింది కనుకే దుర్గాదేవి కి మహిషాసుర మర్ధిని అని నామాంతరం కలిగింది. ఈమె అష్టోత్తర శతనామ స్తోత్రం భక్తులు పారాయణం చేస్తే, శత్రు బాధలు, గ్రహ బాధలనుండి విముక్తి కలగటమే కాక, మనసులో ఉన్న భయాన్ని పోగొట్టి, ధైర్యాన్ని ప్రసాదిస్తుంది.

సింహవాహనారూఢై, ఉగ్రరూపంతో, అష్టభుజాలతో పాశం, అంకుశం, త్రిశూలం మొదలైన ఆయుధాలను ధరించి దర్శనమిచ్చే మహాశక్తిని పూజిస్తే శత్రుభయం ఉండదు. అన్ని అవతారాలలోనూ ఆది పరాశక్తి దుష్ట రాక్షసులని సంహరించింది ఆశ్వయుజ శుద్ధ నవమి నాడే. అందుకే దీనికి ప్రత్యేకత. సంవత్సరంలో ఉండే ఇరవైనాలుగు నవమి తిథుల్లోనూ గొప్పది కనుక మహర్నవమి అని పిలవబడుతుంది. ఈ రోజు మరొక విశేషం ఆయుధ పూజ. 'మహర్నవమి' కూడా అమ్మవారికి విశేషమైన రోజు మహిషాసురమర్దినిగా అలంకరించి ఆరాధిస్తారు. అమ్మ దుర్గాదేవి అనేకావతారాల్లో మహర్నవమి నాడు అమ్మవారిని 'అపరాజిత' గా పూజిస్తారు. మహిషాసురమర్దినిగా అలంకరించి ఆరాధిస్తారు. దుర్మార్గులను ఓడించి సన్మార్గులకు సుఖజీవనాన్ని అందించే అవతారం అపరాజిత – అంటే ఏవరి చేతా ఓడించబడనిది అని అర్థం

మహార్నవమి రోజున చెరుకుగడలు కూడా అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్ మొదలైన ప్రదేశాల్లో మహర్నవమి రోజున 'కన్యా పూజ' నిర్వహిస్తారు. నవరాత్రులను పురస్కరించుకుని తొమ్మిదిమంది కన్యా రూపాలు సంకేత పూర్వకంగా ప్రాతినిధ్యం వహిస్తుండగా ఆ శక్తి స్వరూపాలను ఆరాధిస్తారు. ఇంకొన్ని ప్రాంతాల్లో మహర్నవమి నాడు సువాసిని పూజ, దంపతి పూజ జరుపుకుంటారు.

**ఆయుధ పూజ :**

మహా నవరాత్రి సమయంలో ఆయుధ పూజ జరుపుకుంటారు. ఈ పండుగ దక్షిణ భారతదేశంలో మాత్రమే ఎక్కువ ప్రాచుర్యం పొందింది. ఆయుధ పూజను నవరాత్రి పండుగ మహా నవమి సందర్భంగా వస్తుంది .దీనిని శాస్త్ర పూజ మరియు అస్త్ర పూజ అని కూడా పిలుస్తారు. చారిత్రాత్మకంగా, ఆయుధ పూజ నాడు ఆయుధాలను మాత్రమే పూజించే ఆచారం ఉండేది, భారతదేశంలోని ఇతర ప్రాంతాలలోని చేతివృత్తులవారు విశ్వకర్మ పూజ నాడు తమ పనిముట్లను పూజించినట్లే , దక్షిణ భారతదేశంలోని చేతివృత్తులవారు ఆయుధ పూజ నాడు తమ పనికి వాడే పనిముట్లను పూజిస్తారు. వాహన పూజ సందర్భంగా, కార్లు, స్కూటర్లు మరియు మోటార్ సైకిళ్లతో సహా వారి వాహనాలను పూజిస్తారు. వాహన పూజ సమయంలో, ఇంట్లో ఉపయోగించే అన్ని రకాల వాహనాలను పూల దండలు, మామిడి ఆకులు మరియు అరటి ఆకులతో అలంకరించి పూజిస్తారు. విద్యార్థులు పుస్తకపూజ, కార్మికులు పనిముట్ల పూజ, క్షత్రియులు ఆయుధపూజ చేసి, అమ్మవారి కృపకు పాత్రులు అవుతారు నవరాత్రులు ముఖ్యంగా మహర్నవమి సందర్భంగా మైసూరు మహారాజా ప్యాలెస్ ను మహాద్భుతంగా అలంకరిస్తారు. అమ్మవారి దేవాలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ మహర్నవమి రోజున దేవీ ఆలయాలు భక్తులరద్దీతో కిక్కిరిసి ఉంటాయి. ముఖ్యముగా ఇంద్రకీలాద్రి విజయవాడ, దక్షినేశ్వర్ కలకత్త, మహాకాళీ ఉజ్జయిని తదితర ప్రాంతాల్లో ఉన్న కనకదుర్గ ఆలయాలకు దేశం నలుమూలల నుండీ లక్షలాదిమంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.

**మహిషాసురమర్దినీ దేవత స్తుతి**
**యాదేవీ సర్వభూతేషు**
**మహిషాసురమర్దినీ రూపేణ సంస్థితా**
**నమస్తస్యైనమస్తస్మై నమస్తస్మై నమో నమః**

**డా. ఈడ్పుగంటి పద్మజారాణి**
**జ్యోతిష్యము & వాస్తు నిపుణురాలు**



## శ్రీ మహిషాసుర మర్దని దేవిగా కనకదుర్గ



శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారి దివ్య అలంకారములు కనకదుర్గమ్మ కి 11 రోజులు 11 అలంకారములు చేస్తారు. అందులో భాగంగా అక్టోబర్ 1 బుధవారం ఆశ్వీజ శుద్ధ నవమి (మహర్నవమి) శ్రీ మహిషాసుర మర్దని దేవి గా అలంకారము చేస్తారు. అమ్మవారికి **నైవేద్యము: చక్కెర పొంగలి పులిహోర, గారెలు, వడకప్పు, నిమ్మరసం పానకం**
**అమ్మవారి చీర అలంకారం: ఎరుపు రంగు చీర**



# మహిషాసుర మర్ధిని....
# మైసూర్ చాముండేశ్వరి శక్తిపీఠం

**"అయి గిరినందిని నందితమేదిని విశ్వవినోదిని నందినుతే**
**గిరివరవింధ్యశిరోధినివాసిని విష్ణువిలాసిని జిష్ణునుతే ।**
**భగవతి హే శితికంఠకుటుంబిని భూరికుటుంబిని భూరికృతే**
**జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే"**

చాముండేశ్వరి దేవాలయం కర్నాటకరాష్ట్రంలోని మైసూరు 13 కి.మీ దూరంలో చాముండేశ్వరి కొండపై ఉంది. దుష్టులకు భయాన్ని కలిగించే భయంకరమైన రూపాన్ని కలిగిన ఈ దేవాలయం ప్రధాన దేవత చాముండేశ్వరి. ఈ దేవతను పార్వతి, శక్తి, దుర్గ అని అనేక రకాల పేర్లతో పిలుస్తుంటారు. దుర్గాదేవికి అంకితం చేయబడిన చాముండేశ్వరి ఆలయం మహా శక్తిపీఠాలలో ఒకటి, సతీ ఖండిత ప్రదేశాలుగా పడిన ఈ 18, విశ్వవ్యాప్తంగా శక్తి పీఠాలుగా అంగీకరించబడ్డాయి మరియు వీటిని సమిష్టిగా మహా శక్తి పీఠాలు అని పిలుస్తారు. ఈ ప్రదేశంలో సతి కేశములు పడి, 4 వ శక్తి పీఠం గా రూపుదిద్దుకుంది.

**స్థలపురాణం :** మైసూరు అనే పదం "మహిషుర్" లేదా "మహిషాసురన ఊరు" అనే పదం నుండి ఉద్భవించింది, దీని అర్థం స్థానిక భాష అయిన కన్నడలో మహిషాసుర పట్టణం. మైసూరు దేవీ భాగవతంలో కనిపించే పురాణ కథతో ముడిపడి ఉంది. దేవి పురాణంలోని కథ ప్రకారం, మైసూరును గేదె తల గల రాక్షసుడు అయిన రాక్షస రాజు మహిషాసురుడు పరిపాలించాడు. దేవతలు మరియు దేవతలు తమను రాక్షసుడి నుండి రక్షించమని చేసిన ప్రార్థనకు ప్రతిస్పందనగా, పార్వతిదేవి చాముండేశ్వరిగా జన్మించి మైసూరు సమీపంలోని చాముండి కొండ పైన మహిషాసురుడిని ఓడించి చంపిన ప్రదేశంలో ఇది ఉంది. ఇది మైసూరు నగర పేరుకు మూలంగా భావిస్తున్న పౌరాణిక సంఘటన. అందుకే కొండ మరియు నగరానికి వరుసగా చాముండికొండ మరియు మైసూరు అనే పేర్లు వచ్చాయి.

పురాణాల ప్రకారం, చాముండేశ్వరి (దుర్గ) దేవత ప్రారంభంలో ఈ ఆలయం చిన్నది, కానీ గత కొన్ని శతాబ్దాలుగా మైసూరు మహారాజులు చాలా సంవత్సరాలుగా ఈ దేవతను పూజిస్తూ, కుల దేవతగా ఆరాధీస్తూ, ఈ దేవాలయాన్ని పోషిస్తూ ఈ దేవాలయ అభివృద్ధికి సహకరించారు. చాముండి కొండల పైన ఉన్న ఆలయం మైసూర్‌లోని అత్యంత ప్రసిద్ధ ఆలయం, ఎందుకంటే చాముండేశ్వరి దేవత మైసూర్ ప్రధాన దేవత. చాముండేశ్వరి ఆలయం చతుర్భుజాకార నిర్మాణాన్ని కలిగి ఉంది. ప్రవేశ ద్వారం వద్ద ఉన్న గోపురం ద్రావిడ శైలిలో సంక్లిష్టంగా అలంకరించబడింది మరియు ద్వారం వద్ద ఒక చిన్న గణేశుడి విగ్రహం ఉంది. ద్వారం వెండి పూతతో తయారు చేయబడింది మరియు దానిపై వివిధ రూపాల్లో ఉన్న దేవత చిత్రాలు ఉన్నాయి. ప్రధాన ద్వారం గుండా వెళుతున్నప్పుడు, కుడి వైపున అన్ని అడ్డంకులను తొలగించే గణేశుడి చిన్న విగ్రహం ఉంది. కొన్ని మెట్లు ఎక్కితే గర్భగుడి వైపు ఒక ధ్వజస్తంభం, దేవత పాదముద్రలు మరియు ఒక చిన్న నంది విగ్రహం ఉన్నాయి.

గర్భగుడిలో దేవత యొక్క రాతి విగ్రహం ఉంది, దీనిని ప్రతిరోజూ అలంకరించి అనేక మంది పూజారులు



పూజిస్తారు. మైసూర్ మహారాజులు వారి కుటుంబ దేవతకు అనేక విలువైన బహుమతులు ఇచ్చారు. గర్భగుడి ముందు గదిలో, మహారాజా కృష్ణరాజ వడయార్ %×××% యొక్క అందమైన 6 అడుగుల విగ్రహం ఉంది ఆయన ఆలయానికి సింహ వాహన అని పిలువబడే పెద్ద చెక్క రథాన్ని కూడా బహుమతిగా ఇచ్చారు, దీనిని రథోత్సవ సమయంలో ఉపయోగిస్తున్నారు.గర్భగుడి పైన ఒక చిన్న గోపురం లేదా విమానము ఉంది, దీనిని ఆలయం వెలుపలి నుండి చూడవచ్చు.

**మైసూర్‌లోని చాముండేశ్వరి ఆలయ చరిత్ర :** ఈ పుణ్యక్షేత్రాన్ని 12 వ శతాబ్దంలో హొయసల పాలకులు, ఈ దేవాలయ గోపురాన్ని విజయనగర పాలకులు నిర్మించారు. 3000 అడుగుల కొండ శిఖరానికి వెయ్యి మెట్లతో మెట్ల మార్గాన్ని ప్రారంభించారు. ఆలయం వద్ద అనేక నంది చిత్రాలు ఉన్నాయి. కొండ మీద 800 వ మెట్ల వద్ద ఒక చిన్న శివాలయం ముందు ఒక పెద్ద నల్లరాతి నంది విగ్రహం 15 అడుగుల ఎత్తుతో, 24 అడుగుల పొడవుతో ఉంది. ఈ నంది విగ్రహం మెడ చుట్టూ చాలా అందమైన గంటలు చెక్కబడి ఉన్నాయి.మైసూరు సామ్రాజ్య ముస్లిం పాలకుడు హైదర్ అలీ చాముండేశ్వరి అమ్మవారికి చాలా ఆభరణాలు, వస్త్రాలు సమర్పించారు. ఈ ఆలయానికి 1761–82 మధ్యకాలంలో, ఈ సంప్రదాయాన్ని ఆయన కుమారుడైన టిప్పు సుల్తాన్ కూడా కొనసాగించారు

**నవరాత్రి రోజుల్లో విశేష ఆభరణములతో అలంకారములు :** నవరాత్రి ఏడవ రోజున చాముండీ దేవి ఆలయానికి సకల ఆభరణాలను తీసుకురావడం జరుగుతుంది. ఆ రోజు రాత్రి నుండి 12 రోజులు అన్ని ఆభరణాలను దేవికి అలంకరిస్తారు. దసరా పండుగ ముగిసిన కొద్ది రోజులకు ఆభరణాలను మళ్లీ ఖజానాకు తరలిస్తారు. చాముండీ దేవికి ధరింపజేసే ఆభరణాలలో మేలి బంగారు, వెండి, వజ్రాలు, ముత్యాలు, రత్నాలతో పొదగబడి ఉంటాయ. చామరాజ ముడి, కర్ణపత్రం, డాలు, 3 పతకాలు, ఖాసహారం, పచ్చల పతకం, జడ బిళ్ల, జడ సరాలు వంటివి ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయి. ఒడయార్ దగ్గర వజ్ర ఖచితమైన త్రిశూలం, పాశుపతాస్త్రం, నాగాస్త్రం, కవచం, ఘంటా హస్త, కవచ కలశం, దమరుకం, ఖడ్గ హస్తం, కోటి హస్తం మొదలైన ఆభరణాలు ఉన్నాయి. 1971–72 ప్రాంతంలో అప్పటి ప్రభుత్వం ఒడయార్ ప్రభువుల నుంచి ఆభరణాలను స్వాధీనం చేసుకోవటంతో అప్పటి మహారాజు జయచామరాజ్ ఒడయార్ దసరా ఉత్సవాలను నిర్వహించలేదు. సింహాసనంపై పట్టాతో ఉన్న కత్తిని వదిలేసి వెళ్లిపోయారు. అప్పటి నుంచీ దసరా ఉత్సవాలను ప్రజలే నిర్వహించటానికి కంకణం కట్టుకున్నారు. ఈ నేపథ్యంలో రెండు పెట్టెలలో ఉన్న చాముండేశ్వరి ఆభరణాలను ప్రభుత్వానికి ఇవ్వడానికి ముందుకు వచ్చారు. కానీ ఒక పెట్టెను మాత్రమే ఇవ్వడం జరిగింది. దీంట్లో 12 రకాల ఆభరణాలు ఉన్నాయి. మరొక పెట్టె ఒడయార్ దగ్గర ఉండిపోయింది. తమ దగ్గర ఉన్న ఆభరణాలను ప్రతి సంవత్సరం నవరాత్రులలోని 7వ రోజు ఒడయార్ వంశీకులు చాముండేశ్వరి దేవాలయానికి సమర్పిస్తారు. ఆ ఆభరణాలను మూల విరాట్ విగ్రహానికి అలంకరించరు. మూల విగ్రహానికి పలు ఆభరణాలైన డాలు, కవచం నిత్యం ఉంటాయి. విశేషమైన ఆభరణాలను మాత్రం ఉత్సవ విగ్రహానికి అలంకరిస్తారు. దీంతో సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే భక్తులు చూడటానికి అవకాశం ఉంటుంది.

కుల దేవత చాముండీ దేవి సకల ఆభరణాలను మైసూరు మహారాజులే ఇస్తూ వచ్చారు. ముమ్మడి కృష్ణరాజు ఒడయార్ చాముండీ దేవికి పరమ భక్తులు. కుల దేవత ప్రీత్యర్థం నవరత్నాల పేరుతో తొమ్మిది సార్లు సేవలు చేసేవారు. నక్షత్ర మాలిక అనే విశేషమైన ఆభరణంతో దేవిని అలంకరించేవారు. దేవి ధరించే 27 పతకాల గురించి ఒక శ్లోకం రాశారు. ఆనాటి మహారాజులు దేవికి సమర్పించిన ఆభరణాల ఖరీదు ఎంత అనేది నిర్ధారించడం ఇప్పటికీ సాధ్యం కాలేదు. చాముండీ దేవికి పచ్చల హారాన్ని చేయించారు. ముమ్మడి కృష్ణరాజు ఒడయార్ కాలంలో దీని ఖరీదును తెలుసుకోవడానికి ప్రయత్నాలు జరిగాయి. బెంగుళూరులోని ప్రసిద్ధ వజ్ర వ్యాపారి చెప్పిందాన్నిబట్టి – మైసూర్ నగరాన్ని రెండుసార్లు వేలం వేస్తే ఎంత డబ్బు వస్తుందో ఆ మాత్రం డబ్బు కూడా ఈ హారానికి సరిపోదని అభిప్రాయపడ్డారు.

**ఆలయ విశేషాలు :** సంవత్సరాని కొక్కసారి సర్వాలంకార భూషితమైన చాముండమ్మను చూడటం అదృష్టంగా భావిస్తారు భక్తులు. తల మీదున్న చామరాజ కిరీటం, కంఠాభరణాలతో, కర్ణ పత్రాలతో, 3 పతకాలు, హారం, 28 మణులను పొదిగిన కంఠి, జడ పిన్నులు, జడ బిళ్ల, వజ్ర ఖచితమైన త్రిశూలం, పాశుపతాస్త్రం, నాగాస్త్రం, కవచం, ఘంటా హస్త కవచం, కలశం, దమరుకాస్త్రం, ఖడ్గ హస్తం తదితర ఆభరణాలతో సర్వశోభితంగా చాముండీదేవి అలరారుతుంది. కోట్ల విలువచేసే ఈ ఆభరణాలను అత్యంత రక్షణ వలయాల మధ్య దాచిపెడ్తారు. ఒడయార్ వద్ద ఉన్న ఆభరణాలను, ప్రభుత్వం వద్ద ఉన్న ఆభరణాలను గట్టి పోలీసు బందోబస్తు మధ్య చాముండేశ్వరి దేవాలయానికి తీసుకువస్తారు. ఆభరణాలు చాముండేశ్వరి దేవికి అలంకరించి ఉత్సవాలు ఆరంభించింది మొదలు దసరా పండుగ ముగిసేంతవరకు ఇదే పద్ధతిని అనుసరిస్తారు. ఇక ఆభరణాలను విలువ కట్టడం మాటటుంచి.. ఆభరణాలలోని ఒక్కో రాయి విలువ 15 నుండి 20 లక్షల వరకు ఉంటుందని అంచనా. వజ్రాల విలువను నిర్ధారించడం ఇప్పటికీ పూర్తి కాలేదు. 10 రోజుల పాటు జరిగే దసరా పండుగలో దేవతకు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఆలయంలో వేదాలు జపిస్తారు మరియు వివిధ సంగీత ప్రదర్శనలు ఇక్కడ జరుగుతాయి. దసరా తర్వాత, పవిత్రమైన ఆశ్వయుజ పౌర్ణమి నాడు, కొండపైన జరిగే వార్షిక ఉత్సవం సమయంలో రథోత్సవం నిర్వహిస్తారు. దీని తరువాత రాత్రిపూట జరిగే తెప్పోత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవాలన్నీ వేలాది మంది భక్తులను ఆకర్షిస్తాయి.మైసూర్‌లోని మహిషాసుర ప్రతిమ చాముండి కొండపై ఉన్న రాక్షస రాజు మహిషాసురుని భారీ, రంగురంగుల విగ్రహం. ఈ విగ్రహం ఒక చేతిలో కత్తి, మరో చేతిలో పాము పట్టుకుని నగరానికి ఎదురుగా ఉన్న మహిషాసురుడిని చూడచ్చు.

# వరల్డ్ కప్‌లో టీమిండియా కష్టాలు

**● భారత్ వేదికగా నేటి నుంచి మహిళల వన్డే వరల్డ్ కప్ ● తొలి మ్యాచ్‌లో టీమిండియా, శ్రీలంక ఢీ ● వర్షం కారణంగా 48 ఓవర్ల మ్యాచ్ ● టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ ● 30 ఓవర్లలో 6 వికెట్లకు 144 పరుగులు**



భారత్ వేదికగా నేడు ప్రారంభమైన ఐసీసీ మహిళల ప్రపంచకప్ 2025 టోర్నీకి వరుణుడు అడ్డంకి సృష్టించాడు. గౌహతిలోని బర్సపరా స్టేడియం వేదికగా భారత్, శ్రీలంక జట్ల మధ్య తొలి మ్యాచ్కు వర్షం ఆటంకం కలిగించింది. దీంతో అంపైర్లు మ్యాచ్ను 48 ఓవర్లకు కుదించారు. ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన శ్రీలంక కెప్టెన్ చామరి అటపట్టు ఫీల్డింగ్ ఎంచుకోవడంతో, భారత జట్టు తొలుత బ్యాటింగ్కు దిగింది. బ్యాటింగ్ ప్రారంభించిన భారత్కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. సూపర్ ఫామ్ లో ఉన్న స్టార్ ఓపెనర్ స్మృతి మంధన (8) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరింది. ఆ తర్వాత మరో ఓపెనర్ ప్రతిక రావల్ (37), హర్లీన్ డియోల్ (48) కలిసి ఇన్నింగ్స్ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. వీరిద్దరూ రెండో వికెట్కు కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే, మంచి ఊపు మీదున్న ఈ జోడీని లంక బౌలర్లు విడదీశారు. దీంతో అంపైర్లు మ్యాచ్ను 48 ఓవర్లకు కుదించారు. ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన శ్రీలంక కెప్టెన్ చామరి అటపట్టు ఫీల్డింగ్ ఎంచుకోవడంతో, భారత జట్టు తొలుత బ్యాటింగ్కు దిగింది. బ్యాటింగ్ ప్రారంభించిన భారత్కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. సూపర్ ఫామ్ లో ఉన్న స్టార్ ఓపెనర్ స్మృతి మంధన (8) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరింది. ఆ తర్వాత మరో ఓపెనర్ ప్రతిక రావల్ (37), హర్లీన్ డియోల్ (48) కలిసి ఇన్నింగ్స్ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా శ్రీలంక స్పిన్నర్ ఇనోక రణవీర తన మాయాజాలంతో భారత మిడిలార్డర్ను కుప్పకూల్చింది. కేవలం ఒకే ఓవర్లో కీలకమైన హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్ (0), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (21) వికెట్లను పడగొట్టి భారత్ను కోలుకోలేని దెబ్బ తీసింది. దీంతో ఒక దశలో 81/1తో పటిష్ఠంగా కనిపించిన టీమిండియా, 124 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. నిర్ణీత 30 ఓవర్లు ముగిసేసరికి భారత జట్టు 6 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. క్రీజులో దీప్తి శర్మ (15), అమన్జోత్ కౌర్ (6) ఉన్నారు. శ్రీలంక బౌలర్లలో ఇనోక రణవీర 4 వికెట్లతో చెలరేగగా, ఉదేశిక ప్రబోధని, చామరి అటపట్టు తలో వికెట్ పడగొట్టారు.

# హైదరాబాద్‌లో తిలక్ సందడి



సెప్టెంబర్ 28న పాకిస్తాన్తో జరిగిన ఆసియా కప్ 2025 ఫైనల్లో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడి భారత్ను ఒంటిచేత్తో గెలిపించిన హైదరాబాదీ స్టార్ తిలక్ వర్మ ఇవాళ నగరంలో సందడి చేశాడు. తాను చిన్నతనంలో శిక్షణ పొందిన లేగాలా క్రికెట్ అకాడమీని సందర్శించాడు. తిలక్ను చూసేందుకు క్రికెట్ అభిమానులు ఎగబడ్డారు. తిలక్కు, అతని కోచ్ సలామ్ బయాష్కు అకాడమీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ.. ఆసియా కప్ ఫైనల్లో టీమిండియా గెలవడం చాలా సంతృప్తినిచ్చింది. ఆ మ్యాచ్లో టీమిండియాను గెలిపించడమే టార్గెట్గా పెట్టుకొని ఆడాను. ఆ సమయంలో మా కళ్ల ముందు దేశమే కనిపించింది. నేను ఆడిన ఇన్నింగ్స్లలో ఇదే అత్యుత్తమమైంది. ఫైనల్లో పాక్ ఆటగాళ్ల స్లెడ్జింగ్ మాపై ఏమాత్రం ప్రభావం చూపలేదు. విరాట్ కోహ్లి నాకు ఎంతో స్ఫూర్తినిచ్చాడు. విరాట్ కోహ్లితో నన్ను పోల్చడం గర్వంగా ఉందని అన్నాడు. కాగా, 23 ఏళ్ల తిలక్కు లెగాలా క్రికెట్ అకాడమీనే పునాది. లింగంపల్లి ప్రాంతంలో ఉన్న ఈ అకాడమీ తిలక్కు క్రికెట్లో తొలి పాఠాలు నేర్పింది. కోచ్ సలాం బయాష్ మార్గదర్శకత్వంలో తిలక్ 11 ఏళ్ల వయసులోనే ప్రతిభను చాటాడు. తిలక్ ఇంటి నుంచి అకాడమీకి రోజూ 40 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి వచ్చేది. కోచ్ సలాం బయాష్ తిలక్ను స్వయంగా తన వాహనంలో తీసుకొచ్చి, తిరిగి ఇంటికి చేర్చేవాడు. 2020లో తిలక్ అండర్-19 వరల్డ్కప్కు ఎంపిక కావడంలో అకాడమీ పాత్ర చాలా కీలకం. తిలక్ టీమిండియాకు ఎంపికయ్యే వరకు వారానికి నాలుగు రోజుల పాటు అకాడమీకి వెళ్లేవాడు. ఆసియా కప్ హీరోయిక్స్ తర్వాత తిలక్ హైదరాబాద్ యువతకు స్ఫూర్తిగా మారాడు.

# ఆసియా కప్ ఫైనల్ ఓటమిపై అక్తర్ ఫైర్




ఆసియాకప్ 2025 ఫైనల్లో భారత్ చేతిలో పాకిస్తాన్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 146 పరుగులకు ఆలౌటైంది. ఒకనొక దశలో స్కోర్ బోర్డు 200 పరుగులు దాటేలా కన్పించినప్పటికి భారత బౌలర్లు కమ్బ్యాక్ ఇవ్వడంతో పాక్ బ్యాటింగ్ ఆర్డర్ పేక మేడలా కుప్పకూలింది. ఆ తర్వాత లక్ష్య చేధనలో భారత్ తడబడినప్పటికి.. మిడిలార్డర్ బ్యాటర్ తిలక్ వర్మ(69) అద్భుతపోరాటంతో జట్టును ఛాంపియన్గా నిలిపాడు. అయితే భారత్ చేతిలో ఓటమిని పాక్ మాజీ క్రికెటర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో లెజెండరీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్.. పాకిస్తాన్ హెడ్ కోచ్ మైక్ హెస్సన్పై విమర్శలు గుప్పించాడు. జట్టు ప్లానింగ్ లో లోపాలు ఉన్నాయని, యువ ఆటగాళ్లకు సరైన అవకాశాలు ఇవ్వడం లేదని అక్తర్ మండిపడ్డాడు."టీమ్ మెనేజ్మెంట్ సరైన వ్యూహాలను రచించడంలో పూర్తిగా విఫలమైంది. సెన్స్‌లెస్ కోచింగ్. హెడ్ కోచ్ ఏమి నిర్ణయాలు తీసుకుంటున్నాడో నాకు అర్థం కావడం లేదు. అతడు కోచ్గా పనికిరాడు. ఇలా కఠినంగా మాటలు ఆడుతున్నందుకు క్షమించండి. జట్టు సెలక్షన్ కూడా బాగోలేదు. యువ ఆటగాడు హసన్ నవాజ్ను మళ్లీ బెంచ్కే పరిమితం చేశారు. అతడొక మ్యాచ్ విన్నర్. అయినా అతడిని ఆడించడం లేదు. అంతేకాకుండా పేసర్ సల్మాన్ మీర్జా ఓ అవకాశమివ్వాల్సింది. ఒక్క మ్యాచ్లో కూడా అతడిని ఆడించలేదు. ఈ ఓటమి మమ్మల్ని చాలా బాధించింది. దేశం మొత్తం గెలుపు కోసం ఎదురు చూసింది. కానీ మరోసారి మమ్మల్ని నిరాశపరిచారు. మిడిలార్డర్లో బ్యాటింగ్ కష్టాలు ఇప్పటికి కొనసాగుతున్నాయి. అందరికి ఆ విషయం తెలుసు. కానీ అందుకు పరిష్కారం మాత్రం మెనెజ్మెంట్ వెతకడం లేదు. మిడిలార్డర్లో మొహమ్మద్ నవాజ్పై ఎక్కువగా ఆధారపడుతున్నారు. అంతేకాకుండా లోయార్డర్లో బ్యాటర్లు కనీసం 50 పరుగులు జోడించాలని ఆశిస్తున్నారు. కొన్ని సార్లు షాహీన్ అఫ్రిదిని ఫహీమ్ అష్రఫ్ కంటే ముందు బ్యాటింగ్ పంపుతున్నారు. ఆఖరిలో వారు రాణించడం వల్లే 175 పరుగులకు చేరుకోగల్గుతున్నారు. ఏదేమైనప్పటికి చాలా లోపాలు ఉన్నాయి. వాటిని సరిదిద్దుకోవాల్సి ఉంది. సల్మాన్ కెప్టెన్సీ కూడా బాగోలేదు. బౌలింగ్ మార్పులు చేయడంలో అతడు విఫలమయ్యాడు. స్పిన్నర్లను ఎదుర్కోవడంలో బ్యాటర్లు ఇబ్బంది పడుతున్నప్పుడు.. హారిస్ రౌఫ్ను తీసుకురావాల్సిన అవసరం ఏముంది? అతడు ఒకే ఓవర్లో 17 పరుగులు ఇచ్చాడు. ఇదే మ్యాచ్ను టర్న్ చేసింది. పాక్ ఓడిపోవడానికి చాలా కారణాలు ఉన్నాయి" అని తప్మాడ్ అనే ఛానల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అక్తర్ పేర్కొన్నాడు.

# ట్రోఫీపై వివాదం ఏసీసీనే తీసుకుపోయింది సూర్య







ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్పై భారత్ ఘన విజయం సాధించినా, ట్రోఫీ అందుకోకపోవడంపై చెలరేగిన వివాదంపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రోఫీని తాము తిరస్కరించలేదని, ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధికారులే దానిని తీసుకుని పారిపోయారని ఆయన ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై ఆయన ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ స్పష్టత నిచ్చాడు. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో పాకిస్థాన్ను భారత్ 5 వికెట్ల తేడాతో ఓడించింది. అనంతరం జరిగిన ట్రోఫీ ప్రదానోత్సవంలో ఏసీసీ చీఫ్, పాకిస్థాన్కు చెందిన రాజకీయ నేత మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించేందుకు భారత జట్టు నిరాకరించింది. దీంతో నఖ్వీ వేదిక నుంచి వెళ్లిపోగా, ఓ అధికారి ట్రోఫీని వెనక్కి తీసుకువెళ్లడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై సూర్యకుమార్ యాదవ్ స్పందిస్తూ, "మేము డ్రెస్సింగ్ రూమ్లో తలుపులు మూసుకుని కూర్చోలేదు. బహుమతి ప్రదానోత్సవం కోసం ఎవరినీ ఎదురు చూసేలా చేయలేదు. అసలు వాళ్లే ట్రోఫీ తీసుకుని పారిపోయారు. నేను చూసింది అదే. మేము అక్కడే నిలబడి ఉన్నాం కానీ లోపలికి వెళ్లలేదు" అని వివరించాడు. భారత ప్రభుత్వమో లేక బీసీసీఐ ఆదేశాల మేరకో టీమిండియా ఈ నిర్ణయం తీసుకుందని పాకిస్థాన్ క్రికెట్ వర్గాల నుంచి వస్తున్న ఆరోపణలను సూర్యకుమార్ తీవ్రంగా ఖండించాడు. "ఒక విషయం స్పష్టంగా చెబుతున్నా. టోర్నమెంట్ మొత్తంలో ప్రభుత్వం నుంచి గానీ, బీసీసీఐ నుంచి గానీ మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. ఫలానా వ్యక్తి చేతుల మీదుగా ట్రోఫీ తీసుకోవద్దని మాకు ఎవరూ చెప్పలేదు. ఆ నిర్ణయం పూర్తిగా మేమే మైదానంలో సొంతంగా తీసుకున్నాం" అని సూర్య స్పష్టం చేశాడు."ఏసీసీ అధికారులు వేదికపై నిలబడి ఉన్నారు. మేము కింద ఉన్నాం. వారు స్టేజ్పై మాట్లాడుకోవడం చూశాను. ఇంతలో ప్రేక్షకుల నుంచి కొందరు అరుస్తున్నారు. ఆ తర్వాత వారి ప్రతినిధి ఒకరు ట్రోఫీని తీసుకుని వేగంగా వెళ్లిపోవడం కనిపించింది" అని సూర్యకుమార్ ఆ ఘటనను వివరించాడు. ఆటగాళ్లు సమష్టిగా తీసుకున్న నిర్ణయమే తప్ప, దీని వెనుక ఎలాంటి బాహ్య ఒత్తిళ్లు లేవని ఆయన మాటలతో స్పష్టమైంది.

# చైనా ఓపెన్‌లో సిన్నర్ గౌఫ్ మెరుపు



మంగళవారం జరిగిన చైనా ఓపెన్ ఫైనల్లో అన్నిక్ సిన్నర్ వరుసగా మూడోసారి ఫైనల్కు చేరుకున్నాడు, డిఫెండింగ్ మహిళల ఛాంపియన్ కోకో గౌఫ్ బెలిండా బెన్సిక్ను ఘాటైన పోటీలో ఓడించింది. ప్రపంచ నంబర్ టూ ఇటాలియన్ సిన్నర్ ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డి మినార్ను 6-3, 4-6, 6-2 తేడాతో ఓడించి బీజింగ్లో రెండవ టైటిల్కు ఒక విజయం దూరంలో ఉంది. టాప్ సీడ్ సిన్నర్ ఫైనల్లో అమెరికన్ టీనేజర్ లెర్నర్ టియెన్ లేదా ఎనిమిదో సీడ్ డేనియల్ మెద్వెదేవ్తో తలపడతాడు. బీజింగ్ సెంటర్ డైమండ్ కోర్టులో అతని ఏకైక ఓటమి గొప్ప ప్రత్యర్థి కార్లోస్ అల్కరాజ్ చేతిలో ఉంది, అతను గత సంవత్సరం ఛాంపియన్షిప్ మ్యాచ్ను మూడు గ్రిప్పింగ్ సెట్లలో గెలిచాడు. "ఇది నాకు చాలా ప్రత్యేకమైన ప్రదేశం. ఈ కోర్టు ఎల్లప్పుడూ అద్భుతంగా ఉంది," అని ఇటీవలి %ఖా% ఓపెన్ ఫైనల్లో అల్కరాజ్ చేతిలో ఓడిపోయిన సిన్నర్ అన్నారు."టోర్నమెంట్లో చివరి మ్యాచ్ ఆడుతున్నప్పుడు నేను మళ్ళీ ఇక్కడ కనిపించడం చాలా సానుకూలంగా ఉంది, ఇది చాలా బాగుంది" అని ఆయన జోడించారు."రేపు కోర్టులో ఉండటం నాకు చాలా సంతోషంగా ఉంది." చైనా రాజధానిలో తన టైటిల్ను అల్కరాజ్ నిలబెట్టుకోవడం లేదు, బదులుగా టోక్యోలో ఆడుతున్నాడు.గత 10 సమావేశాల్లో సిన్నర్ను ఓడించని డి మినౌర్ నిర్ణయాత్మక సెట్ను బలవంతంగా గెలుచుకున్నాడు, కానీ సిన్నర్ తిరిగి సెట్ చేసి విజయం సాధించాడు, మూడవ సీడ్ ఆస్ట్రేలియన్ ఎక్కువసేపు ఆడాడు."అతను రెండవ సెట్లో గొప్ప టెన్నిస్ ఆడుతున్నాడు" అని 24 ఏళ్ల సిన్నర్ అన్నారు."మూడవ సెట్, అదృష్టవశాత్తూ, నేను చాలా బాగా ప్రారంభించాను, ఇది నాకు కొనసాగడానికి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది.""నిజంగా దూకుడు' మహిళల డ్రాలో, గౌఫ్ బెన్సిక్ను 4-6, 7-6 (7/4), 6-2 తేడాతో ఓడించి క్వార్టర్ ఫైనల్లో జర్మనీకి చెందిన 66వ ర్యాంక్ ఎవా లిస్తో తలపడింది."ఇది కఠినమైన మ్యాచ్," అని అమెరికన్ రెండవ సీడ్ గౌఫ్ అన్నారు."మొదటి మ్యాచ్లో దాన్ని ముగించే అవకాశాలు నాకు లభించాయి కానీ మొత్తం మీద నేను ఎలా పోరాడానో నాకు సంతోషంగా ఉంది. ఆమె నిజంగా దూకుడుగా ఉంది."ఖాళీగా ఉన్న స్టేడియంలో మైదానంలో ఇరువైపులా నిరాశలు చెలరేగాయి, ఆటగాళ్ళు నీడలో ఒక సగం, మండుతున్న ఎండలో మరొక సగం మధ్య మారారు.రెండవ సెట్లో మార్పు సమయంలో స్విట్జర్లాండ్కు చెందిన 15వ సీడ్ బెన్సిక్ ఇలా అన్నాడు: "మీ జట్టు కబుర్లు చెప్పుకుంటోంది. నేను ఈ మైండ్ గేమ్లకు చాలా పెద్దవాడిని, సరేనా?""మీరే మైండ్ గేమ్లు ఆడుతున్నారు," గౌఫ్ ఎదురుదాడి చేశాడు.టోక్యో ఒలింపిక్ ఛాంపియన్ బెన్సిక్ సెట్ పాయింట్పై డబుల్ ఫాల్ట్ చేసి కోపంతో తన రాకెట్ విసిరినప్పుడు 21 ఏళ్ల గౌఫ్ టైబ్రేక్ను గెలుచుకోవడానికి కలిసి వచ్చింది.ప్రపంచ 3వ నంబర్ గౌఫ్ మూడవ సెట్ ప్రారంభంలోనే బ్రేక్ చేసి, ఆ ఊపును కొనసాగించి, ఫ్లాగ్ అవుతున్న బెన్సిక్ బలహీనంగా నెట్లోకి తిరిగి వచ్చినప్పుడు గెలిచింది.తన చివరి-16 విజయంతో గౌఫ్ నవంబర్లో సౌదీ అరేబియాలో జరిగిన ఫైనల్స్కు అర్హత సాధించాడు."మళ్ళీ అర్హత సాధించడం సంతోషంగా ఉంది. రియాద్కు తిరిగి రావడం సంతోషంగా ఉంది మరియు నేను ఇక్కడ దీన్ని చేయగలిగినందుకు సంతోషంగా ఉంది" అని గౌఫ్ ఆన్-కోర్ట్ ఇంటర్వ్యూయర్తో అన్నారు.యునైటెడ్ స్టేట్స్కు చెందిన మెక్కార్ట్నీ కెస్లర్ను 4-6, 6-1, 6-2 తేడాతో ఓడించిన తర్వాత 1000 ఈవెంట్లో తన మొదటి క్వార్టర్ ఫైనల్కు చేరుకున్న లైస్తో గౌఫ్ తలపడుతుంది.

# పీకేఎల్‌లో గుజరాత్ తొలి విజయం, ఢిల్లీ టాప్‌లో




చెన్నై: ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్లో వరుసగా ఐదు ఓటముల తర్వాత గుజరాత్ జెయింట్స్ ఎట్టకేలకు విజయాన్ని అందుకుంది. మంగళవారం జరిగిన మ్యాచ్లో గుజరాత్ 33-27 పాయింట్ల తేడాతో యూపీ యోధాస్ను ఓడించింది. మొహమ్మద్ రెజా, అంకిత్ దహియా చెరో 8 పాయింట్లతో గుజరాత్ విజయంలో కీలక పాత్ర పోషించగా... రాకేశ్ 6, హరీశ్ 4 పాయింట్లు సాధించారు. యూపీ తరఫున భవానీ రాజ్పుత్ 8 పాయింట్లు నమోదు చేయగా...గగన్ గౌడ 6, కెప్టెన్ సుమీత్ 4 పాయింట్లు సాధించారు. ఈ విజయం తర్వాత కూడా జెయింట్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగున కొనసాగుతోంది. మరో మ్యాచ్లో హరియాణా స్టీలర్స్ను ఒక పాయింట్ తేడాతో ఓడించి దబంగ్ ఢిల్లీ తమ అగ్రస్థానాన్ని పటిష్టపర్చుకుంది. హెూరాహెూరీగా సాగిన ఈ పోరులో ఢిల్లీ 38%-%37 పాయింట్లతో హరియాణా స్టీలర్స్పై గెలుపొందింది. దబంగ్ ఢిల్లీ ఆటగాళ్ళలో రెయిడర్ అశు మలిక్ చెలరేగిపోయాడు. అతనొక్కడే 15 పాయింట్లతో సత్తా చాటగా, నీరజ్ నర్వాల్ 6 పాయింట్లతో ఆకట్టుకున్నాడు. మరోవైపు హరియాణా తరఫున అశుకంటే మెరుగైన ప్రదర్శనే కనబర్చినా... దురదృష్టవశాత్తూ వినయ్ జట్టును గెలిపించలేకపోయాడు. వినయ్ 18 పాయింట్లతో అదరగొట్టగా, కెప్టెన్ జైదీప్ 7, ఆశిష్ నర్వాల్ 5 పాయింట్లు సాధించారు. నేడు జరిగే మ్యాచ్లలో పట్నా పైరేట్స్తో తెలుగు టైటాన్స్... బెంగాల్ వారియర్స్తో పుణేరీ పల్టన్ తలపడతాయి.

# నుంచి మోహన్ బగాన్ వైదొలుగు



ఇస్ఫహాన్తో జరిగిన మ్యాచ్ కోసం ఇరాన్లో అగ్రశ్రేణి ఇండియన్ క్లబ్ రిపోర్ట్ చేయడంలో విఫలమైన తర్వాత, మోహన్ బగన్ %ాజ% మంగళవారం కాంటినెంటల్ బాడీ ద్వారా 2025-26 ఛాంపియన్స్ లీగ్ టూ పోటీ నుండి "వైదొలిగినట్లు" భావించబడింది. ఇండియన్ సూపర్ లీగ్ ఛాంపియన్స్ మోహన్ బగన్ సూపర్ జెయింట్ శనివారం కి మాట్లాడుతూ, వారి ఆరుగురు విదేశీ ఆటగాళ్ళు "వారి దేశాల సలహాలను అనుసరించి ఇరాన్కు వెళ్లడానికి నిరాకరించినందున వారు మంగళవారం జరగాల్సిన మ్యాచ్ నుండి వైదొలిగినట్లు తెలిపారు. ఛాంపియన్స్ లీగ్ టూ 2025/26 పోటీ నిబంధనల ('పోటీ నిబంధనలు') ఆర్టికల్ 5.2 ప్రకారం, సెప్టెంబర్ 30, 2025న ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్తో జరిగిన గ్రూప్ సి మ్యాచ్ కోసం ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్లోని ఇస్ఫహాన్కు రిపోర్ట్ చేయడంలో క్లబ్ విఫలమైన తర్వాత, భారతదేశానికి చెందిన మోహన్ బగన్ సూపర్ జెయింట్ ఛాంపియన్స్ లీగ్ టూ 2025/26 పోటీ నుండి వైదొలిగినట్లు ఆసియా ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్ ధృవీకరిస్తుంది. ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ విషయాన్ని ఇప్పుడు తగిన నిర్ణయం కోసం సంబంధిత కమిటీకి సూచిస్తామని క్రీడ యొక్క ఖండాంతర అపెక్స్ బాడీ జోడించింది."ఫలితంగా, మోహన్ బగాన్ సూపర్ జెయింట్ ఆడిన మునుపటి మ్యాచ్ రద్దు చేయబడింది మరియు పోటీ నిబంధనలలోని ఆర్టికల్ 5.6 ప్రకారం చెల్లదు."సందేహాన్ని నివారించడానికి, పోటీ నిబంధనలలోని ఆర్టికల్ 8.3 ప్రకారం, తుది గ్రూప్ సి స్టాండింగ్‌లను నిర్ణయించేటప్పుడు క్లబ్ యొక్క మునుపటి మ్యాచ్ నుండి ఎటువంటి పాయింట్లు మరియు గోల్‌లను పరిగణనలోకి తీసుకోకూడదు" అని తెలిపింది.అదేవిధంగా, పశ్చిమాసియా ప్రాంతంలో రాజకీయ ఉద్రిక్తత మధ్య ఆటగాళ్ల భద్రతను పేర్కొంటూ గత సంవత్సరం మోహన్ బగాన్ ట్రాక్టర్ %ాజ% ఆఫ్ టాబ్రిజ్‌తో తలపడటానికి ఇరాన్‌కు వెళ్లనప్పుడు, ఛాంపియన్‌లు ఖండంలోని రెండవ శ్రేణి క్లబ్ పోటీ నుండి "వైదొలిగినట్లు" భావించింది.ముందుగా, అన్ని ఆటగాళ్ళు మరియు భారతీయ సిబ్బంది పాల్గొన్న సమావేశం తర్వాత, మ్యాచ్ కోసం ఇరాన్‌కు వెళ్లకూడదని సమిష్టి నిర్ణయం తీసుకున్నట్లు క్లబ్ అధికారి ఒకరు తెలిపారు.ఆటగాళ్ళు మరియు సహాయక సిబ్బందికి ఇ-వీసాలు జారీ చేయబడిన తర్వాత, జట్టు సభ్యులు ఆదివారం ఉదయం దేశం నుండి ఇరాన్‌కు బయలుదేరాల్సి ఉంది.ముందుగా ఒక ప్రకటనలో, క్లబ్ కోర్టును కూడా ఆశ్రయించిందని తెలిపింది. ఆర్బిట్రేషన్ దాని ప్రయోజనాలను కాపాడుకోవడానికి మరియు సమస్యను పరిష్కరించడంలో సహాయపడుతుంది." దాని ఆటగాళ్ళు, అధికారులు మరియు సహాయక సిబ్బంది భద్రత మరియు శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తుంది. మా ఆటగాళ్ళు మరియు వారి కుటుంబాలు ఇరాన్‌కు ప్రయాణంపై ఆందోళన వ్యక్తం చేశాయి" అని క్లబ్ తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో తెలిపింది."ప్రభుత్వ సలహాలను మరియు ఇందులో ఉన్న సంభావ్య వెల్లడైన ప్రమాదాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత మరియు ఆటగాళ్ల మనోభావాలను సమర్థించిన తర్వాత, క్లబ్ న్యాయమైన పరిష్కారం కోసం మరియు దాని ప్రయోజనాలను కాపాడుకోవడానికి %జూూ%ను సంప్రదించింది" అని క్లబ్ జోడించింది.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## సాహోలో గంబీర హింట్...



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ రిలీజైన దగ్గర నుంచి ఆ సినిమా గురించి స్పెషల్ డిస్కషన్స్ జరుగుతున్నాయి. ముఖ్యంగా ఓజీలో సమురాయ్ ఇంకా చిన్నప్పటి సాహోని చూపించడం చూసి సాహో, ఓజీ యూనివర్స్ గా ఇది భావిస్తున్నారు. ఐతే దీనికి డైరెక్టర్ సుజిత్ కూడా క్లారిటీ ఇచ్చాడు. తను చేస్తున్న సినిమాలో ఎక్కడో ఒకచోట అలా చేస్తే బాగుంటుందని అలా చేశాం తప్ప యూనివర్స్ ని ముందే అనుకోలేదని అన్నాడు. సోషల్ మీడియాలో ఒక వీడియో.. సాహో రిఫరెన్స్ ఓజీలో లేదు కానీ జస్ట్ అలా ఒక షాట్ లో టైగర్ ష్రాఫ్ కనిపించే సరికి బజ్ ఏర్పడింది. నెక్ట్ ఓజీ 2 కూడా అనౌన్స్ చేశారు కాబట్టి ఆ సినిమాలో ఇంకాస్త డీటైల్స్ ఉండే ఛాన్స్ కనిపిస్తుంది. ఐతే ఇదిలా ఉంటే లేటెస్ట్ గా సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతుంది. సాహోలో ప్రభాస్ ఒక ఫెన్సింగ్ కి నిప్పు అంటించే సీన్ ఉంటుంది. ఆ టైంలో గంబీర ఫోటో కనిపిస్తుంది. అది పవన్ కళ్యాణ్ ఫోటోనే అలా ఒక ఫ్రేం లో వచ్చి వెళ్తుంది. నిజంగానే అది సినిమాలో ఉందా లేదా ఎవరైనా ఎడిట్ చేశారా అన్నది తెలియదు కానీ ప్రభాస్ సాహో చేస్తున్న టైం లోనే పవర్ స్టార్ గంబీరా రిఫరెన్స్ ని అందులో సుజిత్ ఉంచాడా ఏంటని ఫ్యాన్స్ చెప్పుకుంటున్నారు. ఒకవేళ అది నిజమే అయితే మాత్రం సుజిత్ ఓజీ సినిమా 2019 అంటే సాహో టైం లోనే ప్లాన్ చేసి ఉండాలి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోపై సుజిత్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. డైరెక్టర్ సుజిత్ కి మార్కులు.. ఇక ఓజీ 2 లో సాహో, ఓజీ ఇద్దరు కనిపిస్తే మాత్రం వేరే లెవెల్ లో ఉంటుంది. ప్రభాస్, పవన్ కళ్యాణ్ ఇద్దరు ఒకే సినిమాలో కనిపిస్తే మాత్రం ఇక ఆ సినిమా రికార్డులు షేక్ చేస్తుందని చెప్పొచ్చు. ఓజీ సినిమా విషయంలో డైరెక్టర్ సుజిత్ కి మంచి మార్కులు పడ్డాయి. ఐతే కథ పెద్దగా లేదన్న కంప్లైంట్ ఉన్నా కూడా సినిమా కలెక్షన్స్ బాగున్నాయి కాబట్టి సుజిత్ ఖాతాలో సక్సెస్ పడినట్టే లెక్క. సుజిత్ నెక్ట్ సినిమా నానితో బ్లడీ రోమియో చేస్తున్నాడు. ఆ సినిమాకు ఓజీ తో లింక్ చేస్తాడా అన్న డౌట్ కూడా ఆడియన్స్ లో ఉంది. సో ఈ సినిమాటిక్ యూనివర్స్ ప్లానింగ్ తో సుజిత్ ఆడియన్స్‌కి మంచి మాస్ ఫీస్ట్ ఇస్తున్నాడు. నానితో సినిమా తర్వాత సుజిత్ ఎవరితో మూవీ కమిట్ అవుతాడన్నది కూడా ఇంట్రెస్టింగ్‌గా మారింది.

## దసరాకి కొత్త చిత్రాల హడావిడి...




టాలీవుడ్ సినీ పరిశ్రమకు సంక్రాంతి ఎంత పెద్ద పండుగో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే సంక్రాంతి తర్వాత అంతే పెద్ద పండుగగా పేరు దక్కించుకుంది దసరా. ఈ పండుగకు ఏకంగా ప్రభుత్వం నుండి 10 రోజుల సెలవులు లభిస్తాయి అన్న విషయం అందరికీ తెలిసిందే.. అందుకే ఈ హాలిడేస్ ను క్యాష్ చేసుకోవాలని స్టార్ హీరోలను మొదలుకొని యంగ్ హీరోలు కూడా తమ సినిమాలను రిలీజ్ చేస్తూ సక్సెస్ దిశగా అడుగులు వేస్తూ ఉంటారు. ఇంకొంతమంది దుర్గామాత ఆశీర్వాదాలతో తమ సినిమా పూజా కార్యక్రమాలను కూడా ప్రారంభించి కొత్త సినిమాలను ప్రకటిస్తూ ఉంటారు. అందులో భాగంగానే ఈ ఏడాది దసరాకు బాక్సాఫీస్ వద్ద ఎన్ని చిత్రాలైతే విడుదలవుతున్నాయో.. అదే రేంజిలో పలువురు స్టార్ హీరోలు కూడా తమ కొత్త సినిమా పూజా కార్యక్రమాలను నిర్వహించబోతున్నారు.



ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవిని మొదలుకొని రౌడీ హీరో విజయ్ దేవరకొండ వరకు ఇలా చాలామంది హీరోలు ఈ దసరా సందర్భంగా తమ కొత్త సినిమా అనౌన్స్మెంట్ చేయడమే కాకుండా పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించబోతున్నారు. మరి ఎవరు? ఏ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు? ఆ చిత్రాల దర్శకులు ఎవరు? నిర్మాతలు ఎవరు..? సినిమా షూటింగ్ ఎప్పుడు ప్రారంభం కాబోతోంది? అనే విషయాలు వైరల్ గా మారుతున్నాయి. చిరంజీవి - బాబీ.. మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ' మన శంకర వరప్రసాద్ గారు' మూవీ చేస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కాబోతోంది. అలాగే ఈ సినిమా కంటే ముందు వశిష్ట మల్లిడి దర్శకత్వంలో ' విశ్వంభర' చేశారు. ఈ సినిమా ఈ ఏడాది విడుదల కావాల్సి ఉండగా.. పలు కారణాలవల్ల వచ్చే ఏడాది సమ్మర్ కి వాయిదా పడింది. ఈ రెండు చిత్రాల తర్వాత ఈయన యంగ్ డైరెక్టర్ బాబీకి అవకాశం కల్పించిన విష యం తెలిసిందే. దసరా సందర్భంగా అక్టోబర్ 2వ తేదీన వీరిద్దరి కాంబినేషన్లో రాబోతున్న సినిమా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని కెవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్నారు. ఇకపోతే బాబీ - చిరంజీవి కాంబినేషన్లో ఇదివరకే 'వాల్తేరు వీరయ్య' సినిమా వచ్చి మంచి బ్లాక్ బాస్టర్ విజయాన్ని అందుకుంది. ఇప్పుడు మళ్లీ ఈ కాంబినేషన్ రిపీట్ అవ్వడంతో అంచనాలు పెరిగిపోయాయి. నాని - సుజీత్: నేచురల్ స్టార్ నాని, ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా కూడా త్వరలో విడుదల కాబోతోంది. మరొకవైపు సుజీత్ ఇటీవల పవన్ కళ్యాణ్ తో ఓజి సినిమా చేసి మంచి విజయం అందుకున్నారు. ఇప్పుడు ఈయన దర్శకత్వంలో నాని ఒక కొత్త సినిమా చేయనున్నారు. ఈ సినిమా భారీ బడ్జెట్ తో రాబోతోంది.. నిహారిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇకపోతే ఈ నిర్మాతలు ఇదివరకే నానితో శ్యామ్ సింగరాయ్ సినిమా చేసి సక్సెస్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా పూజా కార్యక్రమాలను దసరా రోజున నిర్వహించనున్నారు.. వచ్చే ఏడాది ఈ సినిమా ప్రారంభం కాబోతోంది. విజయ్ దేవరకొండ - రవి కిరణ్ కోలా: ప్రముఖ నిర్మాత దిల్ రాజు .. విజయ్ దేవరకొండ తో సినిమా కోసం ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ చిత్రానికి రవి కిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా కూడా దసరా పండుగ రోజు చాలా గ్రాండ్గా పూజా కార్యక్రమాలు జరుపుకోనుంది.

## నవంబర్ 21న కౌబాయ్ మూవీ "కొదమసింహం"



మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో సక్సెస్, జానర్ పరంగా చూస్తే ఒక ప్రత్యేకమైనదిగా "కొదమసింహం" సినిమాను చెప్పుకోవచ్చు. చిరంజీవి నటించిన ఒకే ఒక కౌబాయ్ సినిమా ఇది. 1990, ఆగస్టు 9న ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సాధించిన "కొదమసింహం" సినిమాను రీ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు చిత్ర నిర్మాతలు. నవంబర్ 21వ తేదీన ఈ చిత్రాన్ని 4కే కన్వర్షన్, 5.1 డిజిటల్ సౌండింగ్ తో సరికొత్తగా రీ రిలీజ్ చేయబోతున్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా రమా ఫిలింస్ అధినేత కైకాల నాగేశ్వరరావు ఈ ప్రకటన చేశారు. మెగాస్టార్ చిరంజీవి కౌబాయ్‌గా నటించి ప్రేక్షకుల్ని అలరించిన "కొదమసింహం" సినిమాలో రాజ్ కోటి మ్యూజిక్, మోహన్ బాబు కామెడీ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి. కె. మురళీమోహన రావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రాధ, సోనం, వాణీ విశ్వనాథ్ హీరోయిన్స్ గా నటించారు. "కొదమసింహం" ప్రేక్షకుల్ని మరోసారి ఎంటర్ టైన్ చేసేందుకు రాబోతోంది.

## 'ప్రీ వెడ్డింగ్ షో' నుంచి 'వయ్యారి వయ్యారి' లిరికల్



వెర్సటైల్ యాక్టర్ తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నటించిన చిత్రం 'ప్రీ వెడ్డింగ్ షో'. బై 7PM, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై సంయుక్తంగా సందీప్ అగరం, అశ్మితా రెడ్డి నిర్మించిన ఈ చిత్రానికి రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కల్పనా రావు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. నవంబర్ 7న సినిమా రిలీజ్ అవుతుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్, టైటిల్ పోస్టర్లు సినిమాపై అంచనాలు పెంచేశాయి. టీజర్ వచ్చిన తరువాత సినిమాపై అంచనాలు పెరిగాయి. వెడ్డింగ్ ఫోటో గ్రాఫర్ చుట్టూ ఓ ప్రేమ కథ, ఓ వింత సమస్య, దాన్నుంచి జెనరేట్ అయ్యే కామెడీ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఇక తాజాగా 'ప్రీ వెడ్డింగ్ షో' నుంచి 'వయ్యారి వయ్యారి' అంటూ సాగే ఓ క్యాచీ లవ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. సనారే సాహిత్యం అందరికీ అర్థమయ్యేలా, ఆకట్టుకునేలా ఉంది. ఇక యశ్వంత్ నాగ్, సింధూజ శ్రీనివాసన్ గాత్రం ఈ పాటకు మరింత ప్రత్యేకతను చేకూర్చింది. సురేష్ బొబ్బిలి బాణీ శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. 'వయ్యారి వయ్యారి' అంటూ సాగే ఈ పాటకు సంబంధించిన లిరికల్ వీడియో చూస్తుంటే హీరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ, లవ్ ట్రాక్ సినిమాలో హైలెట్ అయ్యేలా కనిపిస్తోంది. ఈ చిత్రానికి కెమెరామెన్‌గా కె. సోమ శేఖర్, ఎడిటర్‌గా నరేష్ అడుప, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ప్రజ్ఞయ్ కొణిగారి పని చేశారు. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన చిత్రీకరణ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో బిజీగా ఉన్న మేకర్లు.. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

## ధనుష్ 'ఇడ్లీ కొట్టు' కి యూ సెన్సార్ సర్టిఫికేట్

వెర్సటైల్ హీరో ధనుష్ ఎప్పుడూ వినూత్నమైన కథలతో అద్భుతమైన నటనతో అలరిస్తుంటారు. ప్రత్యేకమైన కథల ఎంపికతో డైరెక్టర్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'పా పాండి', 'రాయన్' చిత్రాలతో వరుస విజయాలు సాధించిన ఆయన, 'జాబిలమ్మ నీకు అంత కోపమా' వంటి యూత్‌ఫుల్ ఫీల్‌గుడ్ చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన తర్వాత, ఇప్పుడు తన డైరెక్షన్ లో నాలుగో సినిమాగా ఇడ్లీ కొట్టుతో వస్తున్నారు. 147 నిమిషాల పర్ఫెక్ట్ రన్ టైం తో ఈ చిత్రానికి యూ సర్టిఫికేట్ లభించింది. గత సినిమాలకంటే భిన్నంగా, ఇడ్లీ కొట్టు



గ్రామీణ వాతావరణంలో సాగే, భావోద్వేగాలు కథ. ట్రైలర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఫ్యామిలీ వాల్యూస్, ఎమోషనల్ లేయర్లతో ధనుష్ స్టోరీటెల్లింగ్ అదిరిపోయింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఎస్వీఎం ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రామారావు చింతలపల్లి గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే ట్రైలర్, ప్రమోషన్లు అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.
అలాగే ధనుష్, నిత్యా మీనన్ జంట మరోసారి రీయూనియన్ అవ్వడం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వీరిద్దరి కెమిస్ట్రీ తిరు చిత్రంలో ప్రేక్షకులను అద్భుతంగా ఆకట్టుకుంది. మరోసారి అలరించడానికి సిద్ధం కావడంతో ఫ్యాన్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. అద్భుతమైన ప్రీ రిలీజ్ రిపోర్ట్స్‌తో రేపటి నుండి థియేటర్లలో రిలీజవుతున్న ఈ క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కోసం గెట్ రెడీ. ఈ చిత్రానికి సంగీతాన్ని స్మరణ్ సాయి అందించగా, సినిమాటోగ్రఫీని సురేష్ రగుతు నిర్వహిస్తు న్నారు. ప్రొడక్షన్ డిజైనర్‌గా శ్రీనాగేంద్ర తంగాల,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి వ్యవహరిస్తున్నారు.

## "గత వైభవ" టీజర్ రిలీజ్



ఎస్ఎస్ దుశ్యంత్, అశికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఎపిక్ ఫాంటసీ డ్రామా గత వైభవ. సింపుల్ సుని దర్శకత్వంలో సర్వేగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బ్యానర్స్ పై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మిస్తున్నారు. మేకర్స్ తాజాగా ఈ సినిమా టీజర్ ని రిలీజ్ చేశారు. చరిత్ర, పురాణాల నేపథ్యంలో రూపొందిన టీజర్ అద్భుతంగా వుంది. ఎస్ఎస్ దుశ్యంత్, అశికా రంగనాథ్ పెర్ఫార్మెన్స్‌లు ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ సింపుల్ సుని కథని విజువల్ వండర్‌గా ప్రజెంట్ చేశారు. గ్రాండ్ విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ టీజర్ పై మంచి బజ్ క్రియేట్ చేశాయి. టీజర్ సినిమాపై చాలా క్యురియాసిటీ పెంచింది. నవంబర్ 14న ఈ చిత్రం విడుదల కానుంది.

## గార సత్యం గురించి కాదంబరి కిరణ్ జ్ఞాపకాల తడి



గార సత్యం మొదట నవహాస భ్యుడి గా పరిచయం అయ్యారు. ఆ పరిచయం క్రమంగా కుటుంబ బంధంగా మారింది. నాపై ఆయన చూపిన నమ్మకం, ప్రేమ, వాత్సల్యం అంతా వర్ణించలేనివి. నన్ను దేవుడిచ్చిన పుత్రుడిలా భావించారు. ఎన్నో ఏళ్లుగా మా బంధం అలాగే కొనసాగింది. ఏదో సందర్భం తీసుకుని వారి ఇంటికి వెళ్లి ఒక మొక్క, ఒక చెక్కు ఇచ్చి వచ్చేవాడిని. పిల్లలు లేరనే బాధను తగ్గించేందుకు నేను ఎంతగానో ప్రయత్నించేవాడిని. "నాకేమైనా అయితే 'మనంసైతం' కాదంబరి ఉన్నాడు" అని నమ్మకం పెంచుకున్నారు. కష్టంగా అనిపించినప్పుడల్లా ఫోన్ చేసి "ఈ సినిమాలో నా పాత్ర అయిపోయేలా ఉంది సర్" అని చెప్పేవారు.
కొన్నేళ్ల తర్వాత ఆయన భార్య చనిపోయారు. (ఆమెను సత్యం గారికి గర్ల్‌ఫ్రెండ్ అని నేను సరదాగా ఆటపట్టించేవాడిని). ఆ ఘటన తర్వాత ఆయన ఆరోగ్యపరంగా మరింత బలహీనమయ్యారు. వయస్సు ప్రభావం, స్వభావం కలిసి ఆయనను మరింత మృదువుగా మార్చాయి. ఆర్థిక ఇబ్బందులు కూడా వెంటాడుతున్నాయి. కొన్ని రోజుల తర్వాత Bnimగారి చొరవతో, ఆయన అన్నయ్య, కొంతమంది సన్నిహితులు, రాజీవ్ కనకాల వంటి సహృదయుల సహకారంతో సత్యం గారిని ఓల్డ్ ఏజ్ హోమ్‌కి పంపించాం. అది నిజంగా ఆయన ప్రాణాన్ని కాపాడినట్టే అయింది. "నేను వెళ్లను వేరే గది కావాలి" అని కొంతసేపు ఆ పిల్లాడిలా మారం చేసుకున్నా, చివరికి "నేను కొడుకునికదా" అన్న నా మాటను విని నిశ్శబ్దంగా ఒప్పుకున్నారు. వారం తర్వాత ఆయన ఫోన్ చేసి "జస్ట్ గుడ్ మార్నింగ్ చెప్పుదామని చేశా సర్" అన్న మాట విని నాకు పండగలా అనిపించింది.

## 'మహాకాళి' నుంచి అక్షయ్ ఖన్నా

ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో తొలి చిత్రం హనుమాన్ పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఈ యూనివర్స్ లో నెక్స్ట్ ఇంస్టాల్మెంట్ మహాకాళి. దీనిని ఆర్.కె.డి. స్టూడియోస్ బ్యానర్‌పై రివాజ్ రమేష్ దుగ్గల్ నిర్మించారు. ఆర్.కె. దుగ్గల్ సమర్పిస్తున్నారు. ప్రశాంత్ వర్మ క్రియేటర్, షోరన్నర్‌గా వ్యవహరిస్తుండగా, పూజ అపర్ణ కొల్లూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తు న్నారు. బ్లాక్‌బస్టర్ ఛావాలో ఔరంగజేబు పాత్రను అద్భుతంగా పోషించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా మహాకాళిలో కీలక పాత్ర పోషిస్తు న్నాడు. ఇది ఆయనకి తెలుగులో తొలి చిత్రం. ఛావా విజయం తర్వాత ఆఫర్లు వెల్లువెత్తినప్పటికీ, కథ బలం, అతని పాత్ర డెప్త్ ద్వారా అక్షయ్ తన తెలుగు రిలీజ్ కోసం మహాకాళిని ఎంచుకు న్నారు. అక్షయ్ పాత్రను పరిచయం చేస్తూ, సినిమాలోని అతని ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశారు.



హిందూ పురాణాలలో అసురుల గురువు శుక్రాచా ర్యుడుగా ఒక భారీ పర్వత కోట ముందు నిలబడి ఉన్నట్లు ప్రజెంట్ చేసిన లుక్ అదిరిపోయింది. తపోవ్రత వస్త్రాలు, చీకటినీ చీల్చే కాంతి వంతమైన కళ్ళతో శుక్రాచార్యుడి రూపం అద్భుతంగా దర్శనమిస్తుంది. దేవతలూ దానవులూ ఇద్దరి భవిత వ్యాన్ని మలిచిన మహర్షిగా, ఆయనను చిత్రంలో అద్భుతమైన పాత్ర చూపించబో తున్నారు. శుక్రాచార్యుడు కేవలం ఋషి మాత్రమే కాదు, జ్ఞానం, విరోధం, విశ్వాధి కారానికి ప్రతీకగా సజీవ చిహ్నంగా చూపించారు. సనాతన విద్యకు ఆచార్యుడు, మరణించిన వారిని బతికించగల మృత-సంజీవని మంత్రం రహస్యం తెలిసిన శుక్రాచార్యుడు అసురుల ఆధ్యాత్మిక మార్గదర్శకుడు మాత్రమే కాదు, అపారమైన వ్యూహకర్త.

## జిమ్‌లో జాన్వీ



జాన్వీ కపూర్.. దివంగత నటీమణి శ్రీదేవి, ప్రముఖ బాలీవుడ్ నిర్మాత బోనీక పూర్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఎక్కువగా పలు బ్రాం డ్లకు ప్రమోటర్‌గా మారి కెరీర్ ను మొదలుపెట్టిన ఈమె.. ఆ తర్వాత 2018లో వచ్చిన ధడక్ అనే హిందీ సినిమా ద్వారా కెరియర్ ప్రారంభించింది. ఘోస్ట్ స్టోరీస్, గుంజన్ సక్సేనా ది కార్గిల్ గర్ల్ వంటి చిత్రాలలో నటించి తనకంటూ ఒక ఇమేజ్ సొంతం చేసుకుంది. హిందీలో పలు చిత్రాలలో నటిస్తూ హీరోయిన్ గా పేరు దక్కిం చుకున్న ఈమె.. బాలీవుడ్‌లో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకుంటున్న హీరోయిన్గా పేరు దక్కించుకుంది. బాలీవుడ్‌లోనే కాదు టాలీవుడ్‌లో కూడా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. అలా గత ఏడాది ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శక త్వంలో వచ్చిన ' దేవర' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ సినిమాలో పల్లెటూరి అమ్మాయి పాత్రలో చాలా చక్కగా నటించింది. ఈ సినిమా తర్వాత ఈమెకు మరో తెలుగు సినిమాలో అవకాశం లభించిన విషయం తెలిసిందే. అలా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా.. ఉప్పెన సినిమాతో స్టార్ డైరెక్టర్గా పేరు దక్కించుకున్న బుచ్చిబాబు సనా దర్శకత్వంలో వస్తున్న 'పెద్ది' అనే సినిమాలో హీరో యిన్గా అవకాశం అందుకుంది. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27వ తేదీన రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల కాబోతోంది. ఇదిలా ఉండగా.. మరొకవైపు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ గ్లామర్ ఫోటోలు షేర్ చేసే ఈమె.. మరోవైపు తన సినిమా ప్రమోషన్స్‌లో కూడా వేగంగా పాల్గొంటూ అభిమా నులకు చేరువవుతోంది. అంతేకాదు అటు ఫిట్నెస్ మైం టైన్ చేయడం కోసం జిమ్‌లో తెగ కష్టపడి పోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా ఈమెకు సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044